ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 5
జిల్లా వార్తలు
గురువారం 9, మే 2024

జిల్లాకు 8 మంది ట్రైనీ ఐపీఎస్‌లు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణ కోసం ఎనిమిది మంది శిక్షణ ఐపీఎస్‌లను నియమించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అబ్జర్వర్ హసీబ్ ఉర్‌రెహమాన్ ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులను వారికి వివరించారు. జిల్లాకు వచ్చిన శిక్షణ ఐపీఎస్‌లతో అనన్య అవస్థి, మీరాపీఆర్, ఎస్.అరుణ్‌కుమార్, నిఖిల్ బసవరాజ్ పాటిల్, నివ్రాన్షుహన్స్, కునాల్ జైన్, కునాల్ ఉత్తమ్ శ్రోతే ఉన్నారు.

అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు, పోలీసులు నిబంధనలను పక్కనపెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఒకపక్క ఈసీ చర్యలు తీసుకుంటున్నా లెక్కచేయకుండా వైసీపీ సేవలో మునిగితేలుతున్నారు. ఆపార్టీ అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి మరీ అన్ని వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో పోలీసులు కేసుల నమోదులో వివక్ష చూపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కేసులలో వైసీపీ వారిపట్ల ఉదాసీనంగా వ్యవహరించడం షరామామూలైంది. అధికార పార్టీ వారు దొరికితే వదిలిపెడుతూ, ప్రతిపక్షాల వారు పట్టుబడితే కేసులు నమోదు చేస్తూ పక్షపాతం చూపుతున్నారు. టీడీపీ నేతలను నేరుగా బెదిరించిన ఎస్‌ఐలూ ఉన్నారు. పైస్థాయిలో మార్పు జరిగినా కిందిస్థాయి వారు మాత్రం వైసీపీ అడుగుజాడల్లోనే వెళ్తుండటంతో వారికి ఎంత మొత్తంలో సెటిల్ అయ్యిందోనన్న చర్చ నడుస్తోంది.





వీరభక్తులు తెగబడ్డారు..

అధికార పార్టీ సేవలో తరిస్తున్నారు

- అధికారులు, పోలీసుల తీరుపై విమర్శలు
- రంగంలోకి మాజీలు
- పాత పరిచయాలతో హడావుడి
- స్టేషన్లలో తిష్టవేసి మేనేజ్‌మెంట్
- విచ్చలవిడిగా నగదు పంపిణీ
- సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రధాన పాత్ర

ఒంగోలు(క్రైం), మే 8: వైసీపీ వీరభక్త అధికారులు, పోలీసుల వ్యవహార శైలి చూస్తుంటే శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నిబంధనలు అత్యంత కఠినతరం చేసినా, పోలీసు అధికారులను మార్చినా ఓటరు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం ఉందా.. అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రంలో అనేక మంది పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటు వేస్తోంది. తొలుత గుంటూరు రేంజ్ ఐజీ పాల్‌రాజ్‌తోపాటు ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డిని బదిలీ చేశారు. ఇటీవల డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేసి హరీ్‌షకుమార్‌గుప్తాను నియమించిన విషయం విదితమే. అయినప్పటికీ కొందరు పోలీసు అధికారుల తీరు మారడం లేదు. జిల్లాలో పనిచేస్తున్న ఎస్‌ఐల నుంచి డీఎస్పీల వరకు పనిచేస్తున్న పోలీసు అధికారులు వైసీపీ నేతల కనుసన్నలలో పోస్టింగులు పొంది ఉన్నారు. దీంతో వైసీపీ నాయకులు పాల్పడే అరాచకం, అక్రమాలను అరికట్టకుండా స్వామి భక్తిని చూపుతున్నారు. అదేసమయంలో ఒకవైపు ఉన్నతాధికారులు, మరోవైపు వైసీపీ నేతల ఒత్తిళ్లకు గురవుతున్న నిజాయితీ గల అధికారులూ లేకపోలేదు. ఇలాంటి పరిస్థితిలో జిల్లాకు ఎనిమిది మంది శిక్షణ పొందుతున్న ఐపీఎస్‌లను ఎన్నికల కమిషన్ కేటాయించింది. వారు బుధవారం ఒంగోలు చేరుకున్నారు.



నగదు పంపిణీలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు

వైసీపీ తరఫున నగదు పంపిణీ చేసేందుకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు నేరుగా రంగంలోకి దిగారు. తమకు ఉద్యోగాలు ఇచ్చినందుకు సచివాలయ ఉద్యోగులు బాహాటంగా అధికారపార్టీతో అంటకాగుతూ నగదు పంపిణీలో భాగస్వామ్యం అవుతున్నారు. రెండు రోజులుగా ఒంగోలులో ఈ వ్యవహారం అంతా సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతోంది. వారే ఇంటింటికీ తిరిగి ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. అవే స్లిప్పుల ప్రకారం నగదు పంపిణీ బాహాటంగా చేశారు. ఉన్నతాధికారులు మారినా కిందిస్థాయి అధికారులలో మార్పు రాలేదు. వలంటీర్లు కొంతమంది రాజీనామా చేసి, మరికొంతమంది ఉద్యోగం చేస్తూనే వైసీపీ కార్యకర్తల మాదిరిగా నగదు పంపిణీలో పాలుపంచుకుంటున్నారు.

మాజీ పోలీసుల హల్‌చల్

- అధికార పార్టీ లోక్‌సభ అభ్యర్థి దూతలుగా రంగంలోకి..
- విధుల్లో ఉన్న వారిని మచ్చిక చేసుకునే ప్రయత్నం
- దృష్టిసారించిన ఎన్నికల కమిషన్

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఒంగోలు లోక్‌సభ పరిధిలో రిటైర్డ్ అయిన పోలీసులు, ఒకస్థాయి అధికారులు వైసీపీ తరఫున ముమ్మరంగా పనిచేస్తున్నారు. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి వారిని నియమించుకున్నట్లు తెలిసింది. పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో వారు తిరుగుతూ ఆయా ప్రాంతంలో పోలింగ్ రోజు సహకరించేందుకు అనుగుణంగా ప్రస్తుతం డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులను మచ్చిక చేసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో కొందరు టీడీపీ నేతలు ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. రాయలసీమ ప్రాంతం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాయకుడు పొదిలి కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆయన అన్ని నియోజకవర్గాలకు తన వ్యక్తిగత సిబ్బందిని దూతలుగా పంపారు. అయితే వీరిలో విశ్రాంత పోలీసులు, ఉద్యోగులు అధికంగా ఉన్నారు. అందునా జిల్లాలో ప్రత్యేకించి ఒంగోలు లోక్‌సభ పరిధిలో పనిచేసి రిటైర్ అయిన వారిని కూడా ప్రత్యేకించి వేతనం ఇచ్చి తీసుకున్నట్లు తెలిసింది. వారంతా ఆయా నియోజకవర్గాల్లో వైసీపీకి వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలను గమనించడంతోపాటు వ్యతిరేకులను అనుకూలంగా తీసుకొచ్చేందుకు పోలీస్ తరహా సలహాలు ఇస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయా నియోజకవర్గాల్లో కొందరు పోలీసు అధికారులు, సిబ్బందిని లోబర్చుకుని వారి ద్వారా ఈ వ్యవహారాలను సాగిస్తున్నారు. ఒంగోలుకు బాగా సుపరిచితుడైన డీఎస్పీ కేడర్ పోలీసు అధికారి కొద్దిరోజులుగా నగరంలో మకాం వేశారు. ఆయన రిటైర్ అయిన తర్వాత కూడా మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో సేవలను ప్రభుత్వం వినియోగించుకుంది. దీంతో ఒంగోలులో తిష్ఠవేసిన ఆయన ఒంగోలు, కొండపి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాలపై దృష్టిసారించారు. ఆయా నియోజకవర్గాలలో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాట్లాడుతూ అవసరమైన పనులు చక్కబెడుతున్నారు. ఆయనకు పరిచయం లేని పోలీసు అధికారి లేకపోవడంతో తనదైన శైలిలో వ్యవహారం నడిపిస్తున్నారు. పొదిలి కేంద్రంగా పనిచేస్తున్న ఎంపీ అభ్యర్థికి సహకరించాలని విశ్రాంత డీఎస్పీ అక్కడికి సమీపంలోని మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని ఒక ఎస్సై, దర్శి నియోజకవర్గంలోని ఒక ఎస్సై ద్వారా టీడీపీ శ్రేణులను బెదిరిస్తున్నట్లు సమాచారం. పోలింగ్ సందర్భంగా కొన్నిగ్రామాల్లో అలజడులు సృష్టించి వైసీపీ అభ్యర్థికి పరిస్థితి అనుకూలంగా చేసేలా కుట్ర చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని పసిగట్టిన ఒక సాధారణ వ్యక్తి ఎన్నికల కమిషన్‌కు నేరుగా ఫిర్యాదు చేశారు. తాజాగా ఆయా నియోజకవర్గాల్లోని కూటమి అభ్యర్థుల తరఫున కూడా ఫిర్యాదులు వెళ్లాయి. కాగా సీఈసీ ఇప్పటికే డీజీపీని మార్చింది. డీఎస్పీ, సీఐ, ఎస్సై స్థాయిల వరకు అధికారులను నేరుగా బదిలీ చేస్తోంది. ఒంగోలు వన్‌టౌన్ సీఐ లక్ష్మణ్ పవర్ తగ్గించి వేరే సీఐని అక్కడ నియమించడంలో ఆంతర్యం కూడా అదేనని సమాచారం. ఇంకోవైపు ఈ వ్యవహారంలో పాలుపంచుకుంటున్న రిటైర్డ్ పోలీసు అధికారులు, ఉద్యోగులను కట్టడి చేసే అంశంపైనా ఉన్నతాధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. ప్రభుత్వపరంగా వారికి అందే పెన్షన్, ఇతరత్రా సౌకర్యాల విషయంలో ఎంత వరకు జోక్యం చేసుకోవచ్చన్న అంశంపై పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం.

వాగు పోరంబోకు హాంఫట్

- కనిగిరిలో రూ.2 కోట్ల విలువైన భూమి కబ్జా
- దర్జాగా నిర్మాణాలు చేస్తున్న వైసీపీ ముఖ్యనేత అనుచరుడు
- చోద్యంచూస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు


వాగు, శ్మశాన స్థలాన్ని చదును చేసి చేపట్టిన నిర్మాణాలు

కనిగిరి, మే 8 : కనిగిరిలో వైసీపీ నేతలు భూబకాసురులుగా మారారు. ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్నారు. గత ఐదేళ్లుగా రూ.కోట్ల విలువైన భూములను కాజేశారు. ఇప్పుడు అధికారులు ఎన్నికల పనుల్లో నిమగ్నమవడంతో ఇదేఅదనుగా అధికార పార్టీకి చెందిన ముఖ్యనాయకుడి అనుచరుడు వాగుపోరంబోకులో పాగా చేశాడు. ఆ స్థలాన్ని చదును చేసి నిర్మాణాలు చేస్తున్నాడు. అయినప్పటికీ అధికారులు పట్టీనట్లు వ్యవహరిస్తుండటంపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కనిగిరి పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద ప్రధాన వాగును ఆనుకుని దాదాపు 2ఎకరాలకు పైన ప్రభుత్వ వాగు పోరంబోకు ఉంది. దాని పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఎన్నో ఏళ్లుగా పాతూరు ఎస్సీకాలనీ, మంగలిమాన్యం వాసులు శ్మశానవాటికగా ఉపయోగించుకుంటున్నారు. ఆస్థలంలో సమాధులు కూడా ఉన్నాయి. కనిగిరిలో స్థలాల ధరకు రెక్కలు రావడంతో వైసీపీ ముఖ్యనేత అనుచరుడి కన్ను వాగుపోరంబోకుపై పడింది. ఎన్నో ఏళ్లక్రితం ఆస్థలం రిజిస్టర్ అయి ఉన్నట్లు రికార్డులు పుట్టించాడు. వాటిని అడ్డం పెట్టుకుని వాగు పోరంబోకు కొంత ఆక్రమించేశాడు. ఇప్పుడు మిగిలిన దానితోపాటు శ్మశాన స్థలాన్ని కబ్జా చేశాడు. అక్కడ చెట్లను తొలగించి చదును చేసి పక్కా నిర్మాణాలు ప్రారంభించాడు. పనులకు ఆటంకం లేకుండా ఉండేందుకు ఆక్రమిత భూమి నుంచి వెళ్లే కొండసాలు కాలువను కూడా మూసివేశాడు. ఈ భూమి విలువ దాదాపు రూ.రెండు కోట్లకుపైన ఉంటుంది. ఇంత జరుగుతున్నా మునిసిపల్, రెవెన్యూ అధికారులు ఆవైపు కన్నెత్తి చూడటం లేదు. ఆక్రమణదారుడి నుంచి భారీగా ముడుపులు ముట్టడమే అందుకు కారణమన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సీఐ లక్ష్మణ్‌పై వేటు

- పాత కేసుల విచారణకే ఆయన పరిమితం
- ఒంగోలు వన్‌టౌన్‌కు అలీఖాన్.. ఎన్నికల విధులు అప్పగింత


లక్ష్మణ్

ఒంగోలు (క్రైం), మే 8 : ఒంగోలు వన్‌టౌన్ సీఐ లక్ష్మణ్‌పై వేటు పడింది. ఆయన్ను ఎన్నికల విధుల నుంచి ఉన్నతాధికారులు తప్పించారు. ఆ బాధ్యతలను అలీఖాన్‌కు అప్పగించారు. ఈమేరకు ఆదేశాలు ఇచ్చారు. అవి గురువారం అందే అవకాశం ఉంది. మాజీ మంత్రి బాలినేనికి వీరవిధేయుడుగా ఉన్న లక్ష్మణ్‌పై టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేశారు. అదేసమయంలో ఇటీవల ఒంగోలులో వైసీపీ మూకలు రిమ్స్‌లో వీరంగం సృష్టించి అక్కడ ప్రధాన ద్వారాన్ని ధ్వంసం చేశాయి. ప్రస్తుత టీడీపీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌రావు కార్లను ధ్వంసం చేయడమేకాకుండా టీడీపీ కార్యకర్తలపై దాడిచేశాయి. దీనిపై ఓ కార్యకర్త ఫిర్యాదు చేసినా లక్ష్మణ్ కేసు నమోదు చేయలేదు. దీంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు రిమ్స్‌లో జరిగిన ఘటనపై నమోదైన కేసులో వైసీపీకి చెందిన వారిని అరెస్టు చేస్తారా.. అని మాజీ మంత్రి బాలినేని ఒంగోలు వన్‌టౌన్‌లో రెండు గంటలపాటు తిష్ఠవేసి బెదిరించడంతో కేసు తీవ్రత తగ్గించారన్న ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ అంతా వైసీపీ అడ్డాగా మార్చివేశారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇలా ఎన్నికల వేళ వైసీపీతో అంటకాగుతున్న సీఐపై ఎట్టకేలకు వేటు పడింది. లక్ష్మణ్ ఇకపై కేవలం పాత కేసుల విచారణకు మాత్రమే పరిమితం కానున్నారు. ఎన్నికల విధుల్లో ఆయనకు ఎలాంటి ప్రమేయం ఉండదు.


పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు వచ్చిన ఉద్యోగి గుర్తింపు కార్డును పరిశీలిస్తున్న సిబ్బంది

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు మరో చాన్స్!

- ఒకరోజు పొడిగింపు
- నేటితో ముగియనున్న ప్రక్రియ

ఒంగోలు (కలెక్టరేట్), మే 8 : జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఎన్నికల కమిషన్ మరో చాన్స్ ఇచ్చింది. ఒక రోజు పొడిగించింది. తొలుత ప్రకటించిన ప్రకారం బుధవారంతో ఈ ప్రక్రియ ముగియాల్సి ఉంది. తాజాగా గురువారం కూడా ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. జిల్లాలో 19,050 మంది అధికారులు, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.బుధవారం సాయంత్రానికి 17,003 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరో 2,047 మంది మిగిలి ఉన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో 3,767 మంది దరఖాస్తు చేసుకోగా 3,644 ఓట్లు పోలయ్యాయి. మరో 123 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాల్సి ఉంది. ఈనేపథ్యంలో గడువు పొడిగించాలని ఎన్నికల సంఘానికి వినతులు అందినట్లు సమాచారం. దీంతో అదనంగా ఒకరోజు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో తొలుత ఎనిమిది ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా బ్యాలెట్ ఓటింగ్ వేసే వారి సంఖ్య తగ్గడంతో బుధవారం రెండింటిని మాత్రమే కొనసాగించారు. గురువారం ఒక కేంద్రంలోనే ఓటింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40శాతానికిపైన వైకల్యం ఉన్న దివ్యాంగులు కలిపి 1,663 మంది, అత్యవసర సర్వీసుల్లో ఉండే 1,508 మంది కలిపి మొత్తం 3,171 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం సాయంత్రం వరకూ అందిన సమాచారం మేరకు వీరిలో 2,827 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఇంకా 346 మంది మిగిలి ఉన్నారు.

గాలివాన బీభత్సం


మార్కాపురం వైద్యశాలలో దెబ్బతిన్న సీలింగ్

- పశ్చిమప్రాంతం అతలాకుతలం
- కొన్నిచోట్ల పిడుగులు
- మాల్యవంతునిపాడులో 35 గొర్రెలు మృతి
- మార్కాపురం వైద్యశాలలో కూలిన నిర్మాణాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- గుండ్లకమ్మలోకి స్వల్పంగా నీటి ప్రవాహం

ఒంగోలు, మే 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. మంగళవారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం ప్రజలను భయాందోళనకు గురిచేసింది. కొన్నిచోట్ల పిడుగులు కూడా పడ్డాయి. పశ్చిమప్రాంతంలో తీవ్రత అధికంగా ఉంది. పెనుగాలులు, వర్షానికి మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్మాణాలు కూలిపోయాయి. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు పడిపోయాయి. పలుచోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. దీంతో అనేక ప్రాంతాల్లో గంటలకొద్దీ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

33.20 మి.మీ వర్షపాతం

జిల్లాలో పక్షం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42నుంచి 45 డిగ్రీలు నమోదయ్యాయి. రెండు రోజుల క్రితం కొన్నిచోట్ల జల్లులు పడ్డాయి. తిరిగి మంగళవారం సాయంత్రం వాతావరణం మారింది. రాత్రికి పలు ప్రాంతాల్లో వాన మొదలైంది. అర్ధరాత్రి సమయంలో చాలా చోట్ల పెనుగాలులతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలో ఈనెల సాధారణ వర్షపాతం 52.0మి.మీ కాగా మంగళవారం రాత్రి సుమారు 33.20 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మద్దిపాడు మండలంలో 130.6 మి.మీ కురిసింది. మార్కాపురం మండలంలో 98.4, ఎన్‌జీపాడులో 88.0, పుల్లలచెరువులో 65.2, తర్లుబాడు 59.4, మద్దిపూడిలో 58.4, పొదిలిలో 52.4, హనుమంతునిపాడులో 52.0, పెద్దారవీడులో 48.6, త్రిపురాంతకంలో 42.6, కొనకనమిట్లలో 40.6 మి.మీ వర్షపాతం నమోదైంది. దోర్నాల మండలంలో 38.6 మి.మీ, కనిగిరిలో 37.0, సంతనూతలపాడులో 35.8, ముండ్లమూరులో 35.6, ఇతర మరో 15 మండలాల్లో 10నుంచి 35 మి.మీ వర్షపాతం నమోదైంది. మండుతున్న ఎండలతో తల్లడిల్లుతున్న ప్రజానీకానికి ఉపశమనం లభించింది.

కొన్నిచోట్ల నష్టం

పెద్దఎత్తున వీచిన గాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కొన్నిచోట్ల నష్టం వాటిల్లింది. మార్కాపురంలో మెడికల్ కాలేజీ కోసం ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనంపై తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. అవి నాసిరకంగా చేసినట్లు తెలుస్తుండగా కొద్దిపాటి వర్షాలకే గోడకూలింది. సీలింగ్ మొత్తం పోయి బెడ్లు దెబ్బతిన్నాయి. ఆ పట్టణంతోపాటు పలు ఇతర ప్రాంతాల్లోనూ గాలుల తీవ్రతకు హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు నేలవాలాయి. మార్కాపురం మండలం మాల్యవంతునిపాడులో పిడుగుపడి 8మంది రైతులకు చెందిన 35 గొర్రెలు మృతి చెంది దాదాపు రూ.5 లక్షల మేర నష్టపోయారు. తర్లుపాడులో బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. గాలుల తీవ్రతకు విద్యుత్ స్తంభాలు నేలకొరగడం, తీగలు తెగిపోవడంతో పలు పట్టణాలతోపాటు అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తాజా వర్షానికి పశ్చిమ ప్రాంతంలో గుండ్లకమ్మలోకి కాస్తంత ప్రవాహం రావడంతోపాటు కొన్ని చోట్ల చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం ప్రజలకు ఉపశమనం కలిగిస్తోంది.


మాల్యవంతునిపాడులో పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలు


వేములకోట సబ్‌స్టేషన్ వద్ద నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

లోపలి పేజీల్లో...



మా రేటు ఇంతేనా..!
- సింగరాయకొండలో నాయకులను కేటగిరీలుగా విభజించి ప్యాకేజీలు
- మంత్రి సురేష్ వైఖరితో రగిలిపోతున్న వైసీపీ నేతలు
- కొంతమంది మాకొద్దంటూ తిరస్కరణ



నాటు పూటు..!
- పశ్చిమ ప్రాంతంలో జోరుగా తయారు చేయిస్తున్న వైసీపీ నేతలు
- ఎన్నికల్లో విజయం కోసం అడ్డదారులు
- కన్నెత్తిచూడని ఎస్‌ఈబీ అధికారులు


భాగ్యనగర్ మెయిన్‌రోడ్డులో..


పాత రిమ్స్ రోడ్డులో పేరుకున్న మురుగు


కొప్పోలు రోడ్డులో వాహనదారుల అవస్థలు


లాయర్‌పేటలో..

చినుకు పడితే చెరువులే..!

పారిశుధ్యం పట్టని పాలకులు • కొద్దిపాటి వానకే రహదారులపై మురుగు ప్రవాహం

వైసీపీ హయాంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం


రిమ్స్ వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపునీరు


కొప్పోలురోడ్డుపై నిలిచిన మురుగు

ఒంగోలు (కార్పొరేషన్), మే 8 : ఒంగోలు నగర పరిధులు పెరిగాయి. పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని కార్పొరేషన్ హోదా అయితే వచ్చింది కానీ అందుకు అనుగుణంగా నగరంలో డ్రైనేజి సౌకర్యం మెరుగుపడలేదు. చినుకుపడితే చిత్తడి అవుతున్న రహదారులు, కొద్దిపాటి వర్షానికే కాలువలు పొంగి పొర్లడం చూస్తుంటే నగర అభివృద్ధిపై ప్రజల నుంచి పెదవి విరుపులే సమాధానంగా కనిపిస్తున్నాయి. వర్షం వచ్చినపుడు ఎదురయ్యే సమస్యలపై ఇంజనీరింగ్ అధికారులు మొక్కుబడి చర్యలు, తాత్కాలిక పనులకే పరిమితమైపోయారు. ప్రతి ఏడాది ఓపెన్ డ్రెయిన్‌ల నిర్మాణ కోసం రూ.50-60 లక్షల వరకు ఖర్చు చేస్తున్న అధికారులు శాశ్వత పరిష్కారదిశగా ప్రతిపాదనలు చేపట్టడంలో పాలకులు విఫలమౌతున్నారు. ఫిర్యాదులు వచ్చిన ప్రాంతంలో కాలువ పూడికతీత పనులతో కాలం గడిపేస్తున్న యంత్రాంగం శాశ్వత పరిష్కారానికై అంతర్గత డ్రైనేజి విధానం ఏర్పాటు కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే గతంలో వర్షాలకు శివారుకాలనీలు నీట మునిగి వారం రోజులపాటు బయటకు రాలేని పరిస్థితి ఉండగా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రోడ్ల నిర్మాణం, సైడు కాలువలు ఏర్పాటు చేసి, శివారుకాలనీల్లో మురుగు సమస్యకు పరిష్కారం చూపారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ కాలనీల అభివృద్ధిని గాలికొదిలేయగా, నగరంలోని ప్రధాన రోడ్లను కూడా పట్టించుకోలేదు. కొద్దిపాటి వర్షం కురిసినా నేటికీ కర్నూలురోడ్, బాపూజీకాంప్లెక్స్, రిమ్స్, భాగ్యనగర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మరోవైపు ఓ గంటసేపు కురిసిన వర్షానికే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్ళు పూర్తయింది. పురపాలక పాలకవర్గం ఏర్పడి మూడో ఏడు కూడా వస్తుంది. కానీ నేటికి నగరంలో మురుగునీరు పారుదల వ్యవస్థకు మోక్షం లభించడం లేదు.

అంతటా ఇరుకైన కాలువలే..

నగరంలో దాదాపు 225 కి.మీ పొడవు డ్రైనేజి వ్యవస్థ ఉంది. పురపాలక సంఘంగా ఉన్న సమయంలో జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్మించన కాలువలు 9 అంగుళాల నుంచి దాదాపు 2.5 మీటర్ల వరకు వెడుల్పు ఉండగా అవి పేరుకు మాత్రమే ప్రధాన కాలువలుగా పిలువబడుతున్నాయి. కొద్ది పాటి వర్షం కురిసినా రహదారుల పరిస్థితి అస్తవ్యస్తం. ప్రధాన రోడ్లలో బురదనీరు పేరుకుపోయి అధ్వానంగా మారుతున్నాయి. అయితే సమస్య పదేపదే పునరావృతం అవుతున్న నగరాన్ని మురికికూపం నుంచి విముక్తి కలిగేలా చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమౌతున్నారు.

అవీ..ఇవీ..

గుండ్లకమ్మలో ఇసుక తవ్వకాలపై విచారణ

మద్దిపాడు, మే 8: గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నీటిపారుదల అధికారులు స్పందించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో జోరుగా ఇసుక తవ్వకాలు- వైసీపీ కీలక నేత అండతో దందా వార్త ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన నీటిపారుదలశాఖ అధికారులు బుధవారం విచారణ ప్రారంభించారు. ఇరిగేషన్ శాఖ కార్యాలయ సిబ్బంది బుధవారం గుండ్లకమ్మ నది పరివాహ ప్రాంతాన్ని సదర్శించి తవ్వకాలను గమనించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలతో పారిపోయినట్లు గుర్తించి చుట్టపక్కల వారిని విచారించారు. నీటిపారుదలశాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ సి.నాగమురళిమోహన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఐటీఐలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు(విద్య), మే 8: జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐలలో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అడ్మిషన్ల కన్వీనర్, ఒంగోలు ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలలో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు ఐటీఐ ఏపీ గవర్నమెంట్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థుల నమోదుకు సంబంధించిన పత్రాలను ప్రింట్ తీసుకోవాలి. జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐటీఐలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. వివరాలకు 8143130711 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఏయూఈఈటీ ఫలితాల్లో శ్రీప్రతిభ ప్రభంజనం


విద్యార్థినులను అభినందిస్తున్న చైర్మన్ వెంకటేశ్వర్లు

ఒంగోలు(విద్య), మే 8 : ఆంధ్రా యూనివర్సిటీ బీటెక్ అడ్మిషన్లకు నిర్వహించిన ఏయూఈఈటీ- 2024 ఫలితాల్లో ఒంగోలులోని శ్రీప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు. కళ్ళగుంట పూజిత 15వ ర్యాంకు, ఎ.నిఖిత 18, జి.మోహితసాయి 24, డి.మమత 65, కె.గంగోత్రి 98, కె.వర్షిత 119, కె.ప్రణతి 122, ఎ.పావని 124ర్యాంకులు సాధించారు. 14 మంది 500 లోపు, 25 మంది వెయ్యిలోపు ర్యాంకులు పొందారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ నల్లూరి సీతారామంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ అభినందించారు.

ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు తాత్కాల్ అవకాశం

ఒంగోలు(విద్య), మే 8 : ఈ ఏడాది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలైన అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఇంటర్ బోర్డు తాత్కాల్ అవకాశం కల్పించింది. అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలకు గడువులోపు పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు తాత్కాల్ పథకంకింద పరీక్ష ఫీజు చెల్లించేందుకు బోర్డు చర్యలు తీసుకుంది. తాత్కాల్ కింద ఈనెల 10 వరకు రూ.3వేలు ఫీజు చెల్లించి సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావచ్చని పరీక్షల నియంత్రణాధికారి వీవీ.సుబ్బారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మాచవరం విద్యార్థినికి 248వ ర్యాంక్


సుమశ్రీ

నాగులుప్పలపాడు, మే 8: మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థిని కందుకూరి సుమశ్రీ బుధవారం ప్రకటించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాలలో 248వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బి.శివరామప్రసాద్, గ్రామస్థులు సుమశ్రీని అభినందించారు. కాగా టెన్త్ ఫలితాలలో 587 మార్కులను సుమశ్రీ సాధించారు.

చలివేంద్రం ప్రారంభం

మద్దిపాడు, మే 8: మద్దిపాడు ఫ్లైఓవర్ వద్ద అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాకుమాను రామాజంనేయులు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. అంబేద్కర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో బత్తుల రాంబాబు యోనాతాన్, కాకుమాను శ్రీవర్మ కొచ్చర్ల వెంకట్రావు, పప్పుల చార్లెస్, కాకి కృపానందం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో వైసీపీ నాయకుల చేరిక


పార్టీలో చేరిన యువతకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న జయంత్‌బాబు

మద్దిపాడు, మే 8: మద్దిపాడు మండలం గుండ్లాపల్లిలోని ఘడియపూడి కాలనీకి చెందిన 50మంది వైసీపీని వీడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కావూరి విజయరాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అన్నమనేని సుబ్బారావు, చింతల వెంకటరావు, చుండూరి చలపతి, చింతల సాయికిరణ్, మండవ గోపీచంద్, దేవబత్తిన ప్రసాదరావు, మొనపాటి రామకృష్ణ, రవి, మందపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ కోసం ఎస్సీసెల్ నాయకుల ప్రచారం


కరపత్రాలను అందిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, మే 8 : టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు శనివారం చీర్వానుప్పలపాడు, అగ్రహారం, మద్దిరాలపాడు, హనుమాపురం, కొత్తకోట, తక్కెళ్ళపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బీఎస్.విజయ్‌కుమార్‌ను గెలిపించి ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, బ్యాలెట్ నమూనా కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాట్ల నారాయణ, మండల అధ్యక్షుడు తెలగతోటి జాన్సన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పీకా బైరాగి, మేడికొండ మురళీ, వాసుమల్లి నాగార్జున, శ్రీకాంత్, రాము, కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైలు సర్వీసు

గిద్దలూరు, మే 8 : హుబ్లీ జంక్షన్ నుంచి గిద్దలూరు మీదుగా నహర్ లగుల్ పట్టణానికి సమ్మర్‌స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు నడుపునున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 15, 22, 29, జూన్ 5 తేదీలలో హుబ్లీ నుంచి ఈ రైలు బయలుదేరుతుందని, అలాగే ఈ నెల 11, 18, 25, జూన్ 1, 8 తేదీల్లో నహర్‌లగుల్ స్టేషన్ల నుంచి ఈ ప్రత్యేక రైలు బయలుదేరుతుందన్నారు. 07387 హుబ్లీ -నహర్ లగుల్, 07388 నెహరల్ లగుల్-హుబ్లీ ఈ రైళ్లకు నెంబర్లను కేటాయించారు. సద్వినియోగం చేసుకోవాలని రైల్వేకమిటీ మెంబర్ నరసింహన్ తెలిపారు.

10న చంద్రబాబు ఒంగోలు రాక

• నగరంలో రోడ్‌షో • రాత్రికి ఇక్కడే బస
• పార్టీ కార్యాలయం నుంచి దామచర్లకు సమాచారం



ఒంగోలు (కార్పొరేషన్), మే 8 : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఈనెల 10న ఒంగోలులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఆరోజు రాత్రి 7గంటలకు ఆయన ఒంగోలు చేరుకుంటారు. అనంతరం నగరంలో రోడ్‌షో నిర్వహిస్తారు. రాత్రికి ఇక్కడే బస చేస్తారు. 11వతేదీ ఉదయం బయల్దేరి చిత్తూరు జిల్లా పూతలపట్టుకు వెళ్తారు. ఈమేరకు టీడీపీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కు సమాచారం అందింది. దీంతో ఆయన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తొలుత నిర్ణయించిన ప్రకారం చంద్రబాబు ఈనెల 11వతేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉంది. కానీ ఆయన పర్యటన ఒక రోజు ముందు 10వతేదీకి మారింది.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

• జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), మే 8: జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. అందుకోసం సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమన్నారు. స్థానిక కలెక్టరేట్ నుంచి బుధవారం నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, ఏఆర్వోలు, ఏపీడీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్లు, లైటింగ్, మైక్‌సిస్టమ్, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్ డెస్క్, తాగునీరు, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటున్నందున ముందు రోజే సిబ్బంది చేరుకుంటారని, అక్కడ వారికి వసతి, ఆహార సదుపాయం కల్పించేందుకు దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉన్నామనే భరోసాను స్థానిక బీఎల్‌వోలు కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకలు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎలాంటి సామగ్రి లేకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 10,11 తేదీల్లో పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేసేందుకు స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని బీఎల్‌వోలు ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని, పోలింగ్ కేంద్రం, పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా సీసీకెమెరాలు పని చేసేలా చూడాలని వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం సందర్శన

ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ఇతర జిల్లాల అధికారులు, ఉద్యోగులకు జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను బుధవారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు అక్కడ జరుగుతున్న పోస్టల్‌బ్యాలెట్ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

పెద్దారవీడు, మే 8: రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మృతిచెందిన ఘటన మండలంలో గొబ్బూరు వద్ద అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. మార్కాపురం పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన వరుగూరి రామకృష్ణ స్నేహితుడు దూదేకుల సిద్ధయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల మీద సోమవారం గుంటూరు వెళ్లారు. పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా బుధవారం ఉదయం 4.30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో వారిరువురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై వెంకట సైదులు ఘటనా స్థలానికి చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

కొమరోలు, మే 8: కొమరోలులోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బుధవారం పరిమితికి మించి మద్యం సీసాలను తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మధుసుదన్‌రావు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల పరిసరాలపైనా, రెస్టారెంట్లపైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈక్రమంలోనే కొమరోలు ప్రధాన వీధిలోని ఆంజనేస్వామి గుడి కూడలిలో తొమ్మిది మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నామని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

పీసీపల్లి, మే 8: విద్యుత్‌షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని తురకపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు పశుపోషకుడు మాలకొండయ్య తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కు ఎర్త్, ఫీజు కనెక్షన్ సరిగా ఏర్పాటుచేయలేదు. బుధవారం గేదె అటువైపుగా వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న స్తంభం వైరు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే గేదె మృతిచెందిందని, నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

సంక్షేమపాలనకు ఆద్యుడు చంద్రబాబే..

తెలుగుదేశం కూటమి ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎస్ • పార్టీలో చేరికల జోరు • అందరికీ అండగా ఉంటానని హామీ


సరళాదేవినగర్‌వాసుల సమస్యలు వింటున్న బీఎన్


పార్టీలో చేరిన చీమలమర్రి నాయకులతో విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మే 8: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పేర్నమిట్టలోని క్రిస్టియన్‌పాలెం, సరళాదేవినగర్‌లో బుధవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సరళాదేవిగనర్‌లోని కాలనీవాసులు వైసీపీ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరించాలని కోరిన పట్టించుకోలేదని, గత టీడీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని బీఎస్ వద్ద ఏకరువు పెట్టారు. దీంతో ఆయన స్పందిస్తూ మరికొద్ది రోజుల్లో మనందరికి సంక్షేమపాలన అందించే చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, అనంతరం అర్హులైన వారదంరికి సంక్షేమ ఫలాలు అందేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ చాప్టర్ ముగిసిన అధ్యాయమని, అధైర్యపడొద్దని సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, తేనేటి కృష్ణప్రసాద్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు వివరం గోవిందు, వి.వెంకటేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసరావు, టి.వెంకట్రావు, ఎస్.వెంకట్రావు, పి.శ్రీనివాసరావు, బి.శ్రీను, ఎం.వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

చీమకుర్తి: చీమలమర్రి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు బుధవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో జడ సుగుణరావు, మాగులూరి జయరాజు, జడ యాహోన్, జడ చిన్న యాకోబు, అత్యాల రామయ్య, మాగులూరి వెలుగొండయ్య, జడ ఏలియా, ఫిలిఫ్‌కుమార్, నితిన్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, అత్యాల ఏసోబు, విజయ్‌బాబు, వీరయ్య, కొండయ్య, అగస్టీన్, దేవసహాయం, ప్రసాద్, లింగయ్య పాల్గొన్నారు.

తెల్లబాడు అంబేడ్కర్‌కాలనీ నుంచి..


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఎన్

మద్దిపాడు: తెల్లబాడు అంబేడ్కర్ కాలనీకి చెందిన 15 కుటుంబాలు బుధవారం టీడీపీ కూటమి అభ్యర్థి బీఎస్.విజయ్‌కుమార్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. ఆయన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అడక స్వాములు, కుంచాల రామాంజనేయులు, దాసరి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తీర ప్రాంత గ్రామాలను అభివృద్ధి చేస్తాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దామచర్ల, మాగుంట హామీ • ఎన్నికల ప్రచారంలో జననీరాజనం


ఈతముక్కలలో దామచర్ల, మాగుంటలకు ఘన స్వాగతం పలుకుతున్న మత్స్యకారులు


పల్లెపాలెంలో దామచర్ల ప్రచారానికి హాజరైన జనం

కొత్తపట్నం(ఒంగోలునగరం), మే8 : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తీర ప్రాంత గ్రామాలను అభివృద్ధి చేశామని, అయితే తరువాత వచ్చిన వైసీపీ తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని తెలుగుదేశం కూటమి ఒంగోలు ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు దామచర్ల జనార్దన్, మాగుంట శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, గ్రామాలను పూర్తి అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. బుధవారం కొత్తపట్నం మండలంలో దామచర్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు అడుగడుగున జననిరాజనం పలికారు. ఆయన ఉదయం నుంచి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయగా పలు చోట్ల ఆ యన ప్రచారం నిర్వహిస్తున్న వాహనానికి అడ్డుపడి ప్రచారానికి తమ ప్రాంతానికి రావాలంటూ పట్టుపట్టారు. మడనూరు, ఈతముక్కల పట్టపుపాలెం, పల్లెపాలెం మత్స్యకారులు అయితే దామచర్లకు బ్రహ్మరథం పట్టారు. మడనూరు గ్రామంలో కూడా మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రచారంలో పాల్గొని హారతులతో స్వాగతం పలికారు. గగమళ్ళపాలెం, రాజుపాలెం, వజ్జిరెడ్డిపాలెం, కొత్తపట్నం, కె.పల్లెపాలెం గ్రామాల్లో కూడా ఆయన ఎన్నికల ప్రచారం కొనసాగింది. మత్స్యకార గ్రామాల్లో వందలాది మంది ప్రజలు ఆయన వాహనం వెంట నడిచి మద్దతు పలికారు. జై జనార్దన్ అంటూ మత్స్యకార గ్రామాల్లో ఊర్లకు ఊర్లు ఆయన వెంటే నడిచాయి. ఈతముక్కల-కొత్తపట్నం రోడ్డులో ఉన్న ఎస్టీకాలనీ వాసులు కూడా సంఘీబావం ప్రకటించారు. గెలుపు మీదేనంటూ ఆశీర్వదించారు. మధ్యాహ్నం నుంచి తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల, మాగుంట మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల్లో రైతులు, మత్స్యకారులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ సొమ్మును పెంచి ఇంటికే పంపిణీ చేస్తామని చెప్పారు. మత్స్యకార మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గేనం సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.


రాజుపాలెంలో గజమాల వేస్తున్న అభిమానులు

కొరిశపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం

• టీడీపీ కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి


కరపత్రాన్ని అందజేస్తున్న రవికుమార్

మేదరమెట్ల, మే 8 : సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ పూర్తి నిర్లక్ష్యం వహించిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించి పనులు పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రాచపూడి, కొరిశపాడులో రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు కొండెక్కి కూర్చున్నాయన్నారు. దీంతో పేదలు నిరుపేదలుగా మారారన్నారు. పేదలను ధనికులను చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. తిమ్మనపాలెంకు చెందిన దాసరి అంజయ్య, ఆదెయ్య, తాటిపర్తి అశోక్, పాలపర్తి మోషే, ఏసోబు, అన్నంగి జాలయ్య, ఆరె ప్రసాద్, సాధినేని కృష్ణ, ఆరె ప్రసాద్, పవన్‌బాబు, విజయ, ఉప్పుటూరి జగదీష్, చెరుకూరి నరేంద్ర, తురకపల్లి రాజేష్, సుబ్బారావు తదితరులు బుధవారం ముప్పవరం వద్ద టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.


ఎన్నికల గుర్తుపై ప్రచారంలో టీడీపీ నాయకులు

ఎన్నికల గుర్తుపై ప్రచారం

టంగుటూరు, మే 8 : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన ఎన్నికల గుర్తు తెలియజేస్తూ పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం విస్తృత ప్రచారం నిర్వహించారు. పురం సెంటర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి వైష్ణవ బజారు, ఆర్యవైశ్యుల వీధి, రజకకాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల గుర్తు తెలియజేశారు. ఓట్లు ఏ విధంగా వేయాలన్న విషయమై వారు బ్యాలెట్, ఈవీఎం నమూనాల ఆధారంగా ఓటర్లకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేరు బ్యాలెట్ పేపరులో రెండవ లైనులో ఉంటుందని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి పేరు బ్యాలెట్‌లో నాల్గవ లైనులో ఉంటుందని, ఈపేర్లకు ముందు భాగాన ఈవీఎంపై సైకిల్ గుర్తు ఉంటుందని వివరించారు. సైకిల్ గుర్తుపై బటన్ నొక్కాలని ఓటర్లకు సూచించారు. అలాగే తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఓట్లేయాలి అన్న విషయం కూడా వీరు ఓటర్లకు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టాల్సి ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం భవిష్యత్ బాగుంటుందని ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా అధికార ప్రతినిధి తోకల భారతి, పార్టీ ముఖ్యనాయకులు జక్కుల శ్రీను, భానుచందర్, పెద్దోడు, యజమాని, మాజీ ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, కుందేటి వెంకట్రావు, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల సత్య

టీడీపీతోనే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య

ఆరామక్షేత్రం, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి హామీ

సింగరాయకొండ, మే 8 : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీనేనని ఆపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని ఈద్గమిట్ట షాదీఖానాలో బుధవారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో విశ్వబ్రాహ్మణుల నివాస ప్రాంతాలలో సీసీ రోడ్లు, మౌలిక వసతులు కల్పించామని గుర్తుచేశారు. ఒక్క చాన్స్ పేరుతో జగన్‌రెడ్డి గద్దెనెక్కి రాష్ట్రాన్ని అథోగతి పాల్జేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగెత్తిపోయారని తెలిపారు. దీంతో ఫ్యాన్ స్పీడ్ తగ్గిందని సైకిల్ జోరు పెరిగిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వబ్రాహ్మణలకు ఆరామక్షేత్రం, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ అభ్యర్థి మాగుంటను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ చంద్రబాబుకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సన్నెబోయిన శ్రీనివాసులు, గుదే వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ నాయకులు బాలసుబ్రమణ్యం, పీఎస్ బాబు, మంచా బాబుచారి, నూతక్కి వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు ఎడ్లకు ప్రథమ బహుమతి

టంగుటూరు, మే 8 : జిల్లాలోని కొమరోలు మండలం పిటికాయగుళ్లలో మంగళవారం సాయంత్రం ఎడ్ల బండలాగుడు పోటీలు ముగిశాయి. పోటీలలో మండల కేంద్రం టంగుటూరు నుంచి పాల్గొన్న మక్కెన కోటేశ్వరరావు ఎడ్లు ప్రథమ బహుమతిని గెలుచుకున్నాయి. ఎడ్ల విజేత రూ.50 వేలు నగదు బహుమతిగా అందుకున్నారు. బహుమతి ప్రధాన సమయాన మక్కెన కోటేశ్వరరావు అందుబాటులో లేకపోవడంతో ఎడ్ల కాపరి కృష్ణ నగదు బహుమతి అందుకున్నారు.

సింగరాయకొండలో వైసీపీకి భారీ షాక్.!

ఆపార్టీకి గుడ్‌బై చెప్పిన వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పామర్తి

ఆయనతోపాటు 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

సోమరాజుపల్లికి చెందిన మరో 30 కుటుంబాలు..

కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే స్వామి


ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరిన వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పామర్తి, వారి అనుచరులు

సింగరాయకొండ, మే 8 : సార్వత్రిక ఎన్నికలకు రోజులు దగ్గర పడుతున్న కొద్దీ సింగరాయకొండ మండలంలో వైసీపీకి షాక్‌లు మీద షాక్‌లు తగులుతున్నాయి. అధికార పార్టీలో ఇమడలేక ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంలోకి క్యూ కడుతున్నారు. దీంతో వైసీపీ పరిస్థితి రోజురోజుకి దిగజారిపోతోంది. పార్టీ మారుతున్నారనే సమాచారంతో నేరుగా వారి వద్దకు మంత్రి ఆదిమూలపు సురేష్ వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేసినా ఏమాత్రం కూడా వైసీపీ నాయకులు మెత్తబడటం లేదు. డబ్బులు ఎర వేసిన వైసీపీలో ఇక కొనసాగలేమని ఆయన మోహం మీదే ఖరాఖండిగా చెబుతున్నారు. బుధవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సమక్షంలో పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్, సింగరాయకొండ మాజీ సర్పంచ్ పామర్తి మాధవరావు, వారి అనుచరులు 20 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి స్వామి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో పామర్తి విజయ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కిరణ్‌కుమార్, చీదళ్ల రమేష్, చిలకపాటి జనార్దన్, మునగాల వెంకటేశ్వర్లు, అనిల్, సన్నెబోయిన సాయి, మణి, సుబ్బారావు, బెల్లం రాజు, మదాల పరమేశ్వరరావు, మద్దసాని బ్రహ్మయ్య పలు కుటుంబాల వారు ఉన్నారు. అనంతరం వీరు మర్యాదపూర్వంగా ఎంపీ మాగుంట, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, సీనియర్ నాయకుడు పూర్ణచంద్రరావును కలిశారు. కాగా సోమరాజుపల్లిలో వైసీపీకి చెందిన 30 కుటుంబాలు ఆపార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అర్రిబోయిన వెంకటేశ్వర్లు, కృష్ణారావు, కిరణ్‌కుమార్, నాగేశ్వరరావు, వలంటీర్ ఆదినారాయణ, వెంకట్రావు, వేల్పుల నాగేశ్వరరావు, సూర్యం, చిమట హరి, నాదెండ్ల శ్రీను, కరేటి సురేష్ పలు కుటుంబాల వారు ఉన్నారు. అనంతరం వారు ఎంపీ మాగుంటను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చీమకుర్తి కృష్ణ, యన్నాబత్తిన మురళి, శీలం చంటి తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో కొండపి పట్టణ టీడీపీ నాయకులు

ఐదు కుటుంబాలు టీడీపీలో చేరిక

కొండపి, మే 8: కొండపి గ్రామ పంచాయతీలోని ముక్కోడిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఐదు కుటుంబాలవారు బుధవారం ఉదయం టీడీపీలో చేరారు. ముక్కోడిపాలెం గ్రామ కమిటీ నాయకుడు ముక్కు ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కొండపి పట్టణ అధ్యక్షుడు బూదవాటి సోమయ్య పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. జక్కుల కుమార్, డి. వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, కట్టా వీరనారాయణ, నీలిశెట్టి నరసింహం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాయత్రి మస్తాన్, దేపూరి మస్తాన్, దేపూరి సుబ్బారావు, మునగాల జాన్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో కొనసాగుతున్న పొగాకు వేలం

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ. 300

టంగుటూరు, మే 8 : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో బుధవారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ. 300ను తాకింది. టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం రైతుల 1,091 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వేలంలో 1,031 బేళ్లు కొనుగోలు కాగా, మిగిలిన 60 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.300 కాగా కనిష్ఠ ధర రూ.205 సరాసరి ధర కిలోకు రూ. 258.68 రైతులకు లభించింది. పొగాకు కొనుగోళ్లలో 17 కంపెనీల బయ్యర్లు పాల్గొన్నారు.

అకాలవర్షం సృష్టించిన బీభత్సం

- **20 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం**

మద్దిపాడు, మే 8 : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం బీభత్సాన్ని సృష్టించింది. బలంగా వీచిన గాలులకు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి నేలకూలాయి. దీంతో 20గంటల పాటు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. బీసీ కాలనీలో రేకులు గాలికి లేచిపోవడంతో పలుకోళ్ళు మృత్యువాత పడ్డాయి. నడిగడ్డలో కొబ్బరిచెట్టు విరిగిపడిపోవడంతో విద్యుత్ స్తంభం కూలిపోయింది. ఆసమయంలో ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. విద్యుత్ ఏఈ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అహర్నిశలు కృషి చేసి కాకర్ల, జువ్విగుంట, మద్దిపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ పునరుద్ధరించారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

సింగరాయకొండ, మే 8 : మండలంలోని పాకలకు చెందిన నర్రా సుజాత (53) బుధవారం గ్రామంలో ఉపాధి పనిచేస్తుండగా అనారోగ్యానికి గురైంది. వెంటనే అక్కడ నుంచి హుటాహుటినా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా గుండెపోటు రావడంతో మార్గమధ్యంలో మృతిచెందింది. మృతదేహాన్ని ఏపీవో సుధాకర్ సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెన్‌ఫిట్స్‌ను త్వరలో అందేలా చూస్తామని ఎంపీడీవో నగేష్‌కుమారి తెలిపారు.


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీవో సుధాకర్

వనరులు మేశారు - భూములపై కన్నేశారు

ప్రచారంలో వైసీపీపై స్వామి విమర్శ

కొండపి,మే8: వైసీపీ నాయకులు రాష్ట్రంలోని ఇసుక, గనులతోపాటు ఉన్న సంపదనంతా మేసేశారని, ఇప్పుడు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటూ రైతుల భూములపై కన్నేశారని కొండపి ఎమ్మెల్యే, ఎన్‌డీఏ కూటమి బలపరుస్తున్న టీడీపీ కొండపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. బుధవారంరాత్రి మండలంలోని తాటాకులపాలెం, చినకండ్లగుంట, పోలిరెడ్డిపాలెం, పెదకండ్లగుంట, జాళ్లపాలెం, కోయవారిపాలెం, పెట్లూరు, చవటపాలెం గ్రామాల్లో స్వామి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ ఒకసారి జగన్‌కు అధికారం ఇచ్చినందున రాష్ట్రాభివృద్ధి కుంటుపడిపోయిందని, మరోసారి ఆదమరిచి ఓటేస్తే రైతుల భూములు లాగేసుకుంటాడని, జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతుల భూములు లాగేసే ఈ చట్టాన్ని చంద్రబాబు రద్దు చేస్తాడని స్వామి అన్నారు. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సాయంతో కొనసాగిస్తామన్నారు. కొండపి ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డికి టీడీపీ సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని స్వామి కోరారు.


తాటాకులపాలెంలో ర్యాలీలో ఎమ్మెల్యే స్వామి


చినకండ్లగుంటలో ప్రచారంలో పాల్గొన్న మహిళలు

మహిళల నీరాజనం...

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లోకి యువకులు, మహిళలు భారీగా స్వాగతం పలికారు. మోటార్‌సైకిళ్ల ర్యాలీతో యువకులు స్వాగతం పలకగా, మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. బాణ సంచా కాల్చారు. అయితే పూలు చల్లవద్దని, బాణసంచా కాల్చవద్దని పదేపదే ఆయా గ్రామాల్లో విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్యచౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు బొద్దులూరి లక్ష్మీప్రసన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్రపాటి వసంతరాయుడు, ఆయా గ్రామాల నాయకులు చాగంరెడ్డి నరసారెడ్డి, సిరిగిరి కోటేశ్వరరావు, కొత్తా మంగమ్మ, తుల్లూరి బాల చెన్నయ్య, పెదకండ్లగుంట గ్రామ మాజీ సర్పంచ్ తానికొండ వెంకటేశ్వర్లు, పెట్లూరు గ్రామ సర్పంచ్ అరితోటి ఝాన్సీలక్ష్మి, ఉపసర్పంచ్ మూలె రామారావు, బొల్లినేని నరిసింహ, మూలె కోటేశ్వరరావు, కందిమళ్ల లక్ష్మీనారాయణ, కొల్లూరి రవి. వేముల మల్లికార్జున, తానికొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

మాదిగల సంక్షేమం టీడీపీకే సాధ్యం

మద్దిపూడిలో ఎమ్మెల్యే స్వామి

మద్దిపూడి, మే 8 :మాదిగల సంక్షేమం టీడీపీకే సాధ్యమని కూటమి అభ్యర్థి కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం స్థానిక ఎస్సీకాలనీలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ,బి,సి,డి వర్గీకరణ అమలు చేయడం వలన 22వేల మంది మాదిగలకు ఉద్యోగ అవకాశాలు దక్కినట్లు గుర్తుచేశారు. మాదిగల కోసం పలుసంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణ చేపడతానని మాదిగలకు స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగా ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. మద్దిపూడిలో స్థానిక ఎస్సీ కాలనీ ప్రక్కనే మండల కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి వ్యవసాయ భూమిలో టీడీపీ అధికారంలోకి రాగానే మూడుసెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. డప్పు కళాకారులకు, చర్మకారులకు పింఛన్‌లు అందజేసిన ఘనత టీడీపీదేనన్నారు. దళితులపై వైసీపీ పాలనలో దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తనతోపాటు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మద్దిపూడిలో చేరికలహోరు - టీడీపీ జోరు

మద్దిపూడిలో బుధవారం టీడీపీలో చేరికలజోరు పెరిగింది. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిచింది. ఎస్సీకాలనీకి చెందిన వైసీపీ నాయకులు సీనియర్ పాత్రికేయులు గురజాల బాబురావ్ ఆధ్వర్యంలో 30కుటుంబాల వారు స్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గురజాల దానయ్య, ఫ్రాంచెస్, యోబు, రమేష్, కోండ్రు యోణ, ఐజక్, యోహాన్, కోండ్రు చిన్నమ్మి, గండి నోవాహు, గురజాల సంపూర్ణ, వనుకూరి పెదనరసయ్య, నరసింహారావ్, కోండ్రు చిన్నాలతోపాటు 30కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికి స్వామి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇదే సభలో అంకేపల్లికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు వాకమల్ల రమణారెడ్డి మరో నాలుగు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మద్దిపూడికి చెందిన ఆర్యవైశ్య నాయకులు అలవల హరిప్రసాద్, చెరెడ్డి బయ్యపురెడ్డి, తమ్మిశెట్టి ఆదినారాయణలు కూడా టీడీపీలో చేరారు. అంతకు ముందు మద్దిపూడి బస్టాండ్ నుంచి ఎస్టీ కాలనీ వరకు డప్పు వాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ పూలవర్షం కురిపిస్తూ స్వామికి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. మాదిగల గెలుపు ఎన్డీఏ గెలుపు అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో స్వామితోపాటు వైసీపీ సీనియర్ నాయకులు గార్లపేట మాజీ సర్పంచ్ పువ్వాడ వెంకటేశ్వర్లు, రావెళ్ళవారిపాలెం మాజీ సర్పంచ్ పాలెపు రమణయ్యలు పాల్గొనడం కొసమెరుపు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి, తెలుగురైతు అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మాజీ సభ్యులు తుళ్ళూరి నర్సింహారావ్, మండలపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, టీడీపీ నాయకులు యోగిరెడ్డి, మోహన్‌రావ్, ఓబులరెడ్డి, పోలయ్య, సురేష్, కాటయ్య, హనోక్‌పాల్గొన్నారు.

రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద ఆపిన వాహనాలు

మార్టూరు, మే 8 : విజయవాడలోలో జరిగిన ప్రధాన మంత్రి మోదీ సభ దృష్ట్యా విజయవాడ, గుంటూరులో ట్రాఫిక్‌కు అవరోధం ఏర్పడుతున్నదంటూ బుధవారం సాయంత్రం జాతీయ రహదారిపై గుంటూరు వైపు వెళ్లే రోడ్‌లో భారీ వాహనాలను మార్టూరు సమీపంలో పోలీసులు నిలిపి వేశారు. సాయంత్రం 6 గంటల నుంచి గుంటూరు వైపు వెళ్లకుండా వాహనాలను ఆపివేసి రాజుపాలెం రెస్ట్ ఏరియాకు తరలించారు. దాదాపుగా రాత్రి 9 గంటల వరకు పోలీసులు వాహనాలను నిలిపి వేసినట్లు తెలిసింది. ఏఎస్ఐ లు బాషా, సైదాలు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను నిలిపి వేశారు.

గ్రామాలలో మార్చ్‌ఫాస్ట్

ఈనెల 13వ తేదీన ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం రాత్రి మండలంలోని డేగరమూడి, రాజుపాలెం, గ్రామాలలో భద్రతా దళాలతో పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఉన్నట్లు చెప్పారు. రాత్రి మార్టూరు సెంటర్లో భద్రతా దళాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

నోడల్ అధికారిని తప్పించాలి

ఎస్ఈసీ, డీఈసీకి ఎమ్మెల్యే ఫిర్యాదు

కొండపి, మే8: కోడ్‌ఆఫ్ కాండక్టును ఉల్లంఘించిన పొన్నలూరు తహసీల్దార్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సుధాకరరావును ఎన్నికల విధుల నుంచి తప్పించాలని కొండపి ఎమ్మెల్యే కొండపి నియోజకవర్గ కూటమి బలపరుస్తున్న టీడీపీ అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బుధవారం రాష్ట్ర ఎన్నికల అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. 'మంత్రి సేవలో ఆర్వో' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న పొన్నలూరు తహసీల్దార్ వైఖరిపై వార్త ప్రచురితమైన విషయం విదితమే. కాగా ఇదేవిషయాన్ని ఎమ్మెల్యే పత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగ్‌లను జత చేసి ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికల విధుల నుంచి సుధాకర్‌రావును తప్పించాలని, లేకుంటే పోలింగ్ నిష్పక్షపాతంగా జరిగే పరిస్థితి లేదని స్వామి ఫిర్యాదులో పేర్కొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Dr.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, S/o. Dola Kotaiah, H.No.1-143, Siddanthi gari House, Turpu Naidupalem Village, Tangutur Mandal, Prakasam Dist - 523272.**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION TO THE LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH - 2024**

Name of Constituency : **110 KONDAPI (SC)**

I, Dr.DOLA SREE BALA VEERANJANEYA SWAMY a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases :

Sl. No.	Name of Court	Case No./ FIR and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Not Applicable	Crime No.220/2023 Dt:19-09-2023	Case is under investigation for apprehension of the accused	Under section 143, 188, 341 r/w 149 of IPC
2.	Not Applicable	Crime No.124/2023 Dt: 16.09.2023	Case is under investigation further information not available	Under section 143, 188, 341 r/w 34 of IPC
3.	Not Applicable	Crime No.651/2023 Dt: 12.09.2023	Case is UI to serve 41 (A) Cr.P.C notices all accused is being charged	Under section 341, 353 r/w 149 of IPC
4.	Not Applicable	Crime No.153/2023 Dt: 05.06.2023	Charged on 06.01.2024 CC Number is awaited	Under section 143, 341 r/w 149 of IPC
5.	Not Applicable	Crime No.152/2023 Dt: 05.06.2023	Charged on 06.01.2024 CC Number is awaited	Under section 353 r/w 149 of IPC
6.	Not Applicable	Crime No.135/2022 Dt: 01.05.2022	Charge sheet yet to be filed	Under section 151 Cr.P.C
7.	Not Applicable	Crime No.188/2021 Dt: 22.11.2021	Case was charged on 21.03.2022 and returned the same to the Hon'ble Court case is resubbmitted	Under section 143, 341, 188, 269, 285, 290 r/w 149 of IPC
8.	Not Applicable	Crime No.241/2021 dt :20.10.2021	Information not available	Under section 151 Cr.P.C
9.	Not Applicable	Crime No.924/2021 Dt: 17.09.2021	Under Investigation further information not available	Under section 143, 341, 188, 269, 270 r/w 149 of IPC
10.	Not Applicable	Crime No.90/2019 Dt: 08.07.2019	Case was referred as a false vide C.No. 71/G-DCRB/2020 dated 30.08.2020	Under section 143, 341, 506 r/w 149 of IPC
11.	Not Applicable	Crime No.128/2010 Dt: 21.12.2010	Information Not available	Under section 151 Cr.P.C


(B) Details about cases of conviction for criminal offences : Not Applicable

Sl.N	Name of Court & date(s) of order(s)	Description of offences & Punishment Imposed	Maximum Punishment imposed
Nil	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- **Dr. DOLA SREE BALA VEERANJANEYA SWAMY**
MLA Contesting Candidate, 110 KONDAPI (SC)

మా రేటు ఇంతేనా..!

- కేటగిరీలుగా విభజించి నాయకులకు తాయిలాలు
- మంత్రి సురేష్ ప్యాకేజీలపై రగిలిపోతున్న వైసీపీ నేతలు
- కొంతమంది మాకొద్దంటూ తిరస్కరణ
- ఊరించి ఉసూరుమనిపించారని మండిపాటు



సింగరాయకొండ, మే 8 : పార్టీకోసం కష్టపడి పనిచేస్తుంటే మమ్మల్ని చిన్నచూపు చూస్తారా.. మిగతా నాయకులతో పోల్చుకుంటే మేము ఎందులో తక్కువ.. మాకంటే వారు ఏమీ ఇరగదీస్తున్నారు. మాకు తక్కువ ఇచ్చి వారికి ఎక్కువ ఇవ్వడం ఎంటీ.. మా రేటు ఇంతేనా అంటూ వైసీపీ నాయకులు మంత్రి సురేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వేళ్తే.. మండలంలోని వైసీపీ నాయకులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా సురేష్ విభజించారు. ఎన్నికల తాయిలాలలో భాగంగా ఏ కేటగిరీ నాయకులకు రూ. లక్ష, ఆ తరువాత వరసుగా రూ. 50వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు ప్యాకేజీ కింద నగదును పంపిణీ చేస్తున్నారు. నాయకులను విభజించి ఒక్కొక్కరికి ఒక్కో విధంగా నగదు ఇవ్వడంపై వైసీపీ నాయకులు రగలిపోతున్నారు. అన్ని పనులు మానుకొని మంత్రి చుట్టూ తిరుగుతూ ఆయన గెలుపుకోసం కృషిచేస్తుంటే మాలో మమ్మల్ని విభజించి చిన్న చూపు చూస్తున్నారని మండిపడుతున్నారు. తొలుత అందరికి న్యాయం చేస్తానని చెప్పి ఆశ చూపి ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది నాయకులు ఆయన ఇచ్చే నగదును మాకొద్దంటూ ఆయన ఎదుటే తిరస్కరిస్తున్నారు. దీంతో వైసీపీలో గందరగోళ వాతావరణం నెలకొంది. వారి డిమాండ్లను నెరవేర్చలేక దిక్కుతోచని పరిస్థితిలో సురేష్ పడ్డారని తెలుస్తోంది. అసలే నియోజకవర్గం సానుకూలంగా లేదు. ఎలా గారో బాబో అని మదనపడుతుంటే నాయకులు నస ఎక్కువైందని చిరాకు పడుతున్నట్లు చర్చ నడుస్తోంది. నాయకులకు ప్యాకేజీలు ఇచ్చి పార్టీ ప్రచారం కోసం అహర్నిశలు తిరుగుతున్న కార్యకర్తలను గాలికి వదిలివేశారని వారు మంత్రిపై మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా తమ ఓట్లను అడ్డుపెట్టుకొని నాయకులు డబ్బులు తెచ్చుకోవడం ఏంటోనని వైసీపీ అనుకూల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



విద్యారంగ ప్రదాత మాగుంట

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటులో కీలకపాత్ర

పాఠశాలల్లో షెడ్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలకు స్వంత నిధులు కేటాయింపు



ఒంగోలు(కలెక్టరేట్), మే 8 : వెనుకబడిన ప్రకాశం జిల్లాలో విద్యా రంగానికి ఒంగోలు ఎంపీ, ప్రస్తుత టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి చేసిన కృషి జిల్లా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలను ఏర్పాటు చేయించడంతోపాటు ఆసంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మాగుంట ముందంజలో ఉన్నారు.

- ఒంగోలుతోపాటు దర్శి మండలం రాజంపేటలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయించడంలో కీలకపాత్ర పోషించారు.
- గిద్దలూరులో జవహర్ నవోదయ స్కూలు, ఎన్‌సీసీ యూనిట్, సైనిక్ స్కూలు, డెంటల్ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపించడంలో మాగుంట కృషి ఎంతో ఉంది.
- మార్కాపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించేందుకు కృషి చేయడంతో పాటు మార్కాపురం పట్టణంలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.
- వైపాలెంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ట్రైబల్ వెల్ఫేర్ సెంటర్, పారా మెడికల్ కోర్సుల సంస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి మాగుంట ప్రతిపాదనలు పంపారు.
- కనిగిరి పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.
- ఒంగోలులో యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయానికి శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించేందుకు రూ.79 లక్షల నుంచి కేంద్రప్రభుత్వం నుంచి నిధులు సాధించి పనులు చేపట్టారు.
- ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో అసెంబ్లీ షెడ్డు నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు చేయించడమే కాకుండా నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.
- ఒంగోలులో ప్రభుత్వ ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడమే కాకుండా అందుకు అవసరమైన చర్యలు కోసం కేంద్రంలోని పెద్దలను కలిసి మంజూరుకు ప్రయత్నాలు ప్రారంభించారు.
- ఒంగోలులో రూ.31 లక్షలతో ట్రిపుల్ ఐటి కాలేజీకి బస్సును అందజేయడంతోపాటు రూ.9 లక్షలతో ఒంగోలులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయానికి రూ.11 లక్షలతో కంప్యూటర్లు అందజేశారంటే విద్యారంగం పట్ల మాగుంటకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.
- ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ స్కూలులో మూడు లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రాజంపల్లిలోని కేంద్రీయ విద్యాలయానికి రూ.15 లక్షలతో పైపులైన్ నిర్మాణం చేశారు.

జిల్లాలో విద్యారంగానికి సంబంధించి ఏ సమస్య ఉన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి వాటిని పరిష్కరించడమే కాకుండా అవసరమైతే స్వంత నిధులను వెచ్చించారు. మూడు దశాబ్దాల పాటు వెనుకబడిన ప్రకాశం జిల్లాకు వచ్చిన మాగుంట కుటుంబం ఆ నాటి నుంచి నేటి వరకు ఆ కుటుంబం చేస్తున్న ప్రజాసేవ చిరస్థాయిగా నిలిచిపోయింది.

జన కేతనం

వైసీపీకి వీరవిధేయులుగా ప్రభుత్వ ఉద్యోగులు

తాటిపర్తి ప్రచారంలో పాల్గొన్న ముగ్గురు సిబ్బంది



తాటిపర్తి ప్రచారంలో మర్రివేముల వెలుగు వీవోఏ బ్రహ్మం



వైసీపీ ప్రచారంలో పెద్దారవీడు విద్యుత్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటరు వెంకటేశ్వర్లు



వైసీపీ ప్రచారంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య

పుల్లలచెరువు, మే 8 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వైసీపీకి వీరవిధేయులుగా ఉన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులం అన్న సంగతి మరిచి బరితెగించి వైసీపీకి ప్రచారం చేస్తున్నారు. బుధవారం పుల్లలచెరువు మండలం మర్రివేములలో వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఆయన ప్రచార సేవలో మునిగిపోయారు. మర్రివేముల ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్ చెన్నయ్య, పెద్దారవీడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటరు వీ వెంకటేశ్వర్లు, వెలుగు వీవోఏ ఇల్లా బ్రహ్మంలు యథేచ్ఛగా వైసీపీ ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వైసీపీ ప్రచారంలో పాల్గొన్న ముగ్గురు ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

వైసీపీ పాలనలో ఎస్‌ఎన్‌పాడుపై తీవ్ర నిర్లక్ష్యం

- గుండ్లకమ్మ, రామతీర్థం నిర్వహణ గాలికి
- జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- చంద్రబాబు సమర్థతపై పూర్తి నమ్మకం
- గెలుపుపై కాదు మెజార్టీ కోసం కూటమి శ్రేణులు కృషి
- ఆంధ్రజ్యోతితో టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్



మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఒంగోలు, మే 8, (ఆంధ్రజ్యోతి) : "అభివృద్ధి, సంక్షేమం నాకు రెండు కళ్లు.. వాటికే నా ప్రాధాన్యత.. సంతనూతలపాడు నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. వ్యవసాయం, పాడిపరిశ్రమ ఇక్కడి ప్రజలకు జీవనాధారం. విస్తరించిన గ్రానైట్ రంగం వల్ల ఉపాధి అవకాశాలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే మెరుగ్గా ఉన్నా వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ రంగం కుదేలైంది. సాగునీటి వ్యవస్థను వైసీపీ నేతలు గాలికి వదిలేశారు, డెయిరీని పాడుబెట్టారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలకు ఏమి చెప్పుకోలేక అభ్యర్థిని కూడా మార్చి తెచ్చుకున్నారు. ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా ఇక్కడి ప్రజలను నమ్మి, వారి కోసం కష్టపడి పనిచేస్తున్నా ఆ విషయాన్ని ప్రజలు కూడా గుర్తించారు" అని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ చెప్పారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. "జగన్ పాలనపై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. చంద్రబాబు సమర్థతపై నమ్మకం మరింత పెరిగింది. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు బాగున్నాయి. నాపై వ్యక్తిగతంగా కూడా అత్యధికులు అభిమానం చూపుతున్నారు. ఇవన్నీ నా గెలుపును ఎప్పుడో నిర్ణయించాయి. అందుకే మెజార్టీ పెంపు కోసం మా కూటమి కార్యకర్తలు శ్రమిస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా, గతంలో అలా చేశానన్న భావన ప్రజల్లో ఉంది' అని చెప్పారు.

గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులకు దుర్గతి

జిల్లాలో అత్యంత కీలకమైన గుండ్లకమ్మ ప్రాజెక్టు దాదాపు 80 వేల ఎకరాలకు సాగునీరు, ఒంగోలు నగరంతోపాటు 70కి పైగా గ్రామాలకు తాగునీరు అందిస్తుంది.. అలాంటి ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోకపోవడంతో దాని 3 గేట్లు కొట్టుకుపోయాయని విజయ్‌కుమార్ చెప్పారు. అధికార వైసీపీ నేతల నిర్లక్ష్యం వల్ల గత రెండేళ్ల రిజర్వాయర్ ఎండిపోయిందని, ఈ కారణంగా కోట్లాది రూపాయల మేర పంటలను రైతులు నష్టపోయారని తెలిపారు. రామతీర్థం జలాశయం నిర్వహణది అదే దుస్థితి అని చెప్పారు.

బిల్లులు ఇవ్వక పనులు ఆపేసి వెళ్లిన కాంట్రాక్టర్

కీలకమైన చీమకుర్తికి తాగునీటి కోసం రూ.65 కోట్లతో పథకం సాధిస్తే బిల్లులు ఇవ్వక కాంట్రాక్టర్ పనులు ఆపేసి వెళ్లిపోయారని విజయ్‌కుమార్ చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ ఇతర మౌలిక సౌకర్యాల కల్పనపై తీవ్ర నిర్లక్ష్యం చూపారు. గ్రానైట్ క్వారీ యజమానుల నుంచి కోట్లు దండుకోవడం, క్వారీలను అక్రమంగా ఆక్రమించుకోవడం తప్ప ఆ రంగం అభివృద్ధికి వైసీపీ నేతలు చేసిన కృషి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరువల్ల ఫ్యాక్టరీలు నడపలేక మూతవేయడంతో వేలాది మంది ఉపాధి కోల్పోయారని చెప్పారు.

పాడిపరిశ్రమపైనా దెబ్బ

ఈ ప్రాంత ప్రజలకు జీవనాధారమైన పాడిపరిశ్రమకు అనుసంధానమైన ఒంగోలు డెయిరీని జగన్ ప్రభుత్వం కక్షగట్టి పాడుబెట్టిందన్నారు. దీంతో పాడిపరిశ్రమ దెబ్బతినిపోయిందని చెప్పారు. జగన్ ప్రభుత్వంతోపాటు వైసీపీ నేతలపై అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, ఇతర ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజల్లో ఆదరణ కనిపిస్తోందని చెప్పారు. పింఛన్లు రూ.4 వేలకు పెంపు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, మూడు సిలిండర్లు, ఉచిత సరఫరా, మహిళలకు ఆర్థిక భరోసా ఇలా అన్నింటిపై ప్రజల నుంచి స్పందన వస్తోందన్నారు. ఇక్కడ మూడు విడతలుగా ప్రత్యర్థి పార్టీ ఒక్కొక్క ఎన్నికల్లో ఒక్కొక్కరు పోటీ చేస్తున్నారు. ఇక్కడి సంపదను కొల్లగొట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదని చెప్పారు. ఇప్పుడు కూడా వేమూరులో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి మంత్రిగా ఫెయిల్ అయిన నాగార్జునను వైసీపీ అభ్యర్థిగా పెట్టిందన్నారు. అక్కడ పనికి రాని వ్యక్తి ఇక్కడ ఎలా పనికివస్తాడన్న చర్చ ప్రజల్లో సాగుతోంది. నియోజకవర్గంలో సాగు, తాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్ ఇతర మౌలిక రంగాల అభివృద్ధికి గట్టి కృషిచేస్తానని ఆయన చెప్పారు.



ఒంగోలులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు

మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం

ఒంగోలు(కలెక్టరేట్), మే 8 : ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల టీడీపీ కూటమి అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, దామచర్ల జనార్దన్‌కు మద్దతుగా మాగుంట కుటుంబ సభ్యులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని నాల్గో డివిజన్ పరిధిలో బుధవారం ఇంటింటి ప్రచారం చేయడంతోపాటు టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి మరదలు సహనారెడ్డి, సురేఖరెడ్డి, చెల్లెళ్లు హితారెడ్డి, మేనకోడలు ప్రణతి, మనవరాళ్లు జాహ్నవి, క్షత్రియతోపాటు దామచర్ల జనార్దన్ అక్క మాధవి, కుమార్తె అనీషాలక్ష్మి, మరదలు డాక్టర్ హిమబిందు, కోడలు హారికలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇల్లూ తిరుగుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి మాగుంట, దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందంటూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఆత్మకూరి బ్రహ్మయ్య, సాయిరాం పాల్గొన్నారు.

వైసీపీ ర్యాలీలో పాల్గొన్న వలంటీర్ తొలగింపు

తాళ్లూరు, మే 8 : వైసీపీ ప్రచారర్యాలీలో పాల్గొన్న మండలంలోని శివరాంపురం వలంటీర్‌ను విధుల నుంచి తొలగించారు. రెండురోజుల క్రితం వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శివరాంపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వలంటీర్ బద్దుల సురేష్ పాల్గొన్నారు. ఎన్నికల నియమావళికి భిన్నంగా విధుల నిర్వహణకు సంబంధించి మంగళవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఆ మేరకు ఫొటోలు, వీడియోలను పరిశీలించిన ఎంపీడీవో కె.యుగకీర్తి బుధవారం అతన్ని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై స్పందించిన అధికార యంత్రాంగం విచారణ చేయించి నిజమని తేలడంతో వలంటీర్‌ను తొలగిస్తూ ఎంపీడీవో ఉత్తర్వులు జారీచేశారు.

దరఖాస్తు చేసినా దక్కని పోస్టల్ బ్యాలెట్ ఓటు

- జంగారెడ్డిగూడెం నుంచి వచ్చిన ఉద్యోగులు
- మీరు పనిచేస్తున్న చోటుకు బ్యాలెట్ ఫాంలు పంపామని చెప్పిన సిబ్బంది
- ఉసూరుమంటూ వెనుదిరిగి వైనం

పర్చూరు, మే 8 : ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నా ఓటు హక్కు దక్కని పరిస్థితి. దీంతో సుదూర ప్రాంతాల నుంచి సొంత నియోజకవర్గానికి ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు నిరాశే మిగిలింది. ఓటు కోసం గంటల తరబడి కార్యాలయం వద్ద నిరీక్షించినా ఫలితం లేకపోవడంతో వెనుదిరిగి పోవల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన పర్చూరు రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ కేంద్రంలో చోటుచేసుకుంది. మొన్నటివరకు ఇక్కడ పనిచేస్తూ ఎన్నికల విధుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లిన వారు తపాలా ఓటు కోసం ఫాం-12 ద్వారా ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కొంత మంది రెవెన్యూ ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా వీరికి ఓటు దక్కలేదు. బుధవారం పోస్టల్ ఓటు కోసం వచ్చిన పలువురు ఉద్యోగులకు ఓటు లభించకపోవడంతో గంటల తరబడి కార్యాలయం వద్ద నిరీక్షించి వెనుదిరిగారు. అందులో భాగంగా ఏలూరు జిల్లా, జంగారెడ్డి గూడేనికి చెందిన ఎన్నికల విధుల్లో ఉన్న ఓ ఉద్యోగి బ్యాలెట్ ఓటు కోసం సొంత నియోజకవర్గం పర్చూరు రావడంతో మీరు పనిచేస్తున్న నియోజకవర్గానికి బ్యాలెట్ ఓటు పంపాం మీకు ఇక్కడ ఓటు కల్పించలేమని చెప్పడం ఇందుకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ అధికారులు ఆహ్వాన పత్రికలు పంపుతూ ప్రచారం చేస్తున్నా, అర్హత ఉన్న ఉద్యోగులకు సక్రమంగా ఓటు హక్కు కల్పించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఎన్నికల విధుల్లో ఉండి ఫారం 12 దరకాస్తు చేసుకున్న ఉద్యోగులకు పూర్తి స్థాయిలో ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నాటుసారాపై వైసీపీ దృష్టి

గిరిజన తాండాల్లో గుట్టుగా తయారీ

మార్కాపురం, మే 8 : రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించేందుకు అధికార వైసీపీ తొక్కని అడ్డదారులు లేవు. ఎన్నికలలో ఓటర్లకు మద్యం పంపిణీ చేసి ఓట్లు రాబట్టుకోవడానికి ఒక వైపు ప్రణాళికలు అమలు చేస్తూనే మరోవైపు నాటుసారా పంపిణీపై దృష్టి సారించింది. ముఖ్యంగా గిరిజన గూడేలు ఉన్న ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలోని అటవీ గ్రామాలలో నాటుసారా తయారీ, పంపిణీపై దృష్టి సారించింది. అయినప్పటికీ, ఎస్ఈబీ అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెట్టుకుంటున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీంతో వైసీపీ నాయకులు అక్రమంగా నాటుసారా తయారీని కొనసాగిస్తూనే ఉన్నారు. నాటుసారాతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి చేసుకునేందుకు అక్కడి వ్యాపారులతో ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. అవసరమైన వస్తువులన్నీ వారే తీసుకువచ్చి తయారీదారులకు కూలీలు చెల్లిస్తున్నారు. మరికొందరు తయారీదారులతో క్యాన్ల చొప్పున ఒప్పందాలు చేసుకొని కొనుగోలు చేస్తున్నారు.




నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం ఊట

కన్నెత్తిచూడని ఎస్ఈబీ అధికారులు

అక్రమ మద్యం, నాటుసారా తయారీలను అడ్డుకోవాల్సిన ఎస్ఈబీ అధికారులు ఆవైపు కన్నెత్తికూడా చూడడం లేదు. ప్రతిపక్ష నాయకులు ఎవరైనా జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తే వారి ఆదేశాల మేరకే దాడులు చేస్తున్నారు. అప్పుడు కూడా నామమాత్రపు కేసులు నమోదు చేస్తున్నారు. అధికారపార్టీ నాయకులు కావడం, మామూళ్ల మత్తులో ఎస్ఈబీ అధికారులు ఉండడంతో వైసీపీ నాయకుల నాటుసారా తయారీ, పంపిణీలు ఎటువంటి ఆటకాలు లేకుండా యథేచ్ఛగా సాగుతున్నాయి.

నాటుసారా తయారీ చేస్తున్నారిలా...

తెల్లతుమ్మచెక్క, నల్లబెల్లం మిశ్రమాన్ని డమ్ములో కలిపి ఊటను తయారు చేస్తారు. దానిని 10 రోజులు అలానే పులియబెడతారు. ఆ తర్వాత మిశ్రమాన్ని కుండలో పోసి కింద మంటబెడతారు. కుండకు పైన ఒక రంధ్రాన్ని ఏర్పాటు చేసి ఆ రంధ్రం నుంచి ఒక పైపును బయటకు పెడతారు. బెల్లం ఊట మరిగి వచ్చిన ఆవిరి చుక్కలు పైపు ద్వారా బయటకు వచ్చేలా ఏర్పాటు చేస్తారు. అలా వచ్చిన ఆవిరి చుక్కలే నాటుసారా. ఇలా ఒక లీటరు నాటుసారా తయారు చేయడానికి సుమారు రూ.500 వరకూ ఖర్చవుతుంది. కొంతమంది వైసీపీ నాయకులు తయారీకి



గిరిజన తాండాలే ఉత్పత్తి కేంద్రాలు

మార్కాపురం డివిజన్‌లో నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన తాండాలను నాటుసారా తయారీకి కేంద్రాలుగా ఎంపిక చేసుకున్నారు. ఎక్కువగా పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, దోర్నాల, అర్ధవీడు మండలాల్లోని తాండాలలో నాటుసారా ఉత్పత్తి ఎక్కువగా తయారు చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో మద్యంతోపాటు నాటుసారాను కూడా మందుబాబులకు ఎరవేస్తున్నారు.

మాగుంట సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు

సింగరాయకొండ, ముండ్లమూరు మండలాల్లో వైసీపీకి షాక్



మాగుంట సమక్షంలో టీడీపీలో చేరిన సింగరాయకొండ, ముండ్లమూరు మండలాలకు చెందిన వైసీపీ నేతలు

ఒంగోలు(కలెక్టరేట్), మే 8 : ఒంగోలు ఎంపీ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి సమక్షంలో భారీగా వైసీపీ నుంచి భారీ చేరికలు జరిగాయి. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో బుధవారం సింగరాయకొండ మండలం సోమరాజుపల్లికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 50 కుటుంబాల వారిని టీడీపీలోకి మాగుంట ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాసిర్ పాల్గొన్నారు. అలాగే సింగరాయకొండకు చెందిన పామర్తి మాధవరావు, విజయ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కిరణ్‌కుమార్, చిలకపాటి జనార్దన్, మునగాల వెంకటేశ్వర్లు తదితరులతో పాటు 15 కుటుంబాలు టీడీపీలో చేరారు. మాజీఎంపీపీ యన్నాబత్తిన మురళీ ఆధ్వర్యంలో మరో 40 కుటుంబాలైన ఆరైబోయిన, వేల్పుల ఇంటి పేర్ల వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు.

టీడీపీలో చేరిన పోలవరం వైసీపీ నేతలు

ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి సమక్షంలో ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు కొర్రపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారందరూ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరి లక్ష్మీనారాయణ, కురిచేడు వెంకటేశ్వర్లు, నంబూరి బ్రహ్మయ్య, నంబూరి ఏలేష్, నంబూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల అభ్యున్నతి

- మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి
- డ్వాక్రా మహిళలతో ఆత్మీయ సమావేశం
- హాజరైన నారాయణరెడ్డి


మాట్లాడుతున్న మాగుంట రాఘవరెడ్డి, పక్కన నారాయణరెడ్డి

మార్కాపురం, మే 8: టీడీపీతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని ఎన్‌డీఏ కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి అన్నారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో బుధవారం నియోజకవర్గస్థాయి తెలుగు మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాఘవరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 బ్యాంకు అకౌంట్‌లలో జమచేస్తామన్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను స్థాపించింది చంద్రబాబు నాయుడే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి తెలుగు మహిళ తెగువచూపి అఖండ మెజార్టీతో టీడీపీని గెలించాలని కోరారు. కార్యక్రమంలో నారామణరెడ్డి భార్య వసంతలక్ష్మి, రాఘవరెడ్డి భార్య చందన, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, మద్దెల లక్ష్మి, టీడీపీ నాయకులు తడికమళ్ల బాలసుబ్బారావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు మర్రి ఝాన్సీరాణి, నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగు మహిళలు పాల్గొన్నారు.

మార్కాపురం : పేదల కష్టాలు తీరాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి అన్నారు. ఇంటింటికి మన కందుల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 24, 25 వార్డుల్లో టీడీపీ మహిళా విభాగం కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్‌లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ వక్కలగడ్డ రాధిక, 24వ వార్డు కౌన్సిలర్ రమ్యస్వాతి, టీడీపీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు మర్రి ఝాన్సీరాణి, మహిళలు పాల్గొన్నారు.


హాజరైన మహిళలు

50 కుటుంబాలు టీడీపీలో చేరిక

మార్కాపురం : నియోజకవర్గంలోని పట్టణం, పలు మండలాలకు చెందిన 50 వైసీపీ కుటుంబాలు బుధవారం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పట్టణంలోని తూర్పువీధికి చెందిన బత్తుల వెంకట్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, తర్లుపాడు మండలంలోని జంగంరెడ్డిపల్లికి చెందిన 20 కుటుంబాలు, పొదిలి మండలంలోని మూగచింతలకు చెందిన వైసీపీ కీలక నాయకులు బండారు వెంకటరామయ్య, బోయపాటి రమణయ్యల ఆధ్వర్యంలో 10 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

పశ్చిమ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం

మార్కాపురం రూరల్ : పశ్చిమ ప్రాంత ప్రజలకు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బొందలపాడు, భూపతిపల్లి పంచాయతీలలో బుధవారం రాత్రి నాయకుల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా కందుల మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి వైసీపీ నాయకులు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రైతులను నట్టేట ముంచారని అన్నారు. ఈ ఎన్నికల్లో ఒక అవకాశం ఇస్తే మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. తన జీవిత ఆశయమని అన్నారు. వచ్చే ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా చేసి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మార్కాపురం మండల నాయకులు, ఆయా గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కందుల సమక్షంలో టీడీపీలో చేరుతున్న నాయకులు తర్లుపాడులో ర్యాలీ చేస్తున్న కేడర్

అవీ..ఇవీ..

ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయాలి


వినతిప్రతం అందజేస్తున్న టీడీపీ నాయకులు

పెద్ద దోర్నాల, మే 8: రైతులకు ఇబ్బందులు కలిగించే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును వెంటనే రద్దు చేయాలని కోరుతూ టీడీపీ మండల శాఖ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టును నిరసిస్తూ మండల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తహసీల్దారు కార్యాలయానికి చేరకుని ఈ నల్లచట్టంతో భూయజమానులు పలు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని, తమ పెద్దలు కష్టపడి సంపాందించిన ఆస్తులు తాము కూడబెట్టిన ఆస్థిపై తమ పిల్లలకు యాజమాన్య హక్కులు సులువుగా అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉన్నందున ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెచ్చా హరగోపాల్, బట్టు సుధాకర్ రెడ్డి, కే.సుబ్బారెడ్డి, ఆర్.సుబ్బరత్నం, విషువర్ధన్‌రెడ్డి, బత్తినేని చిన్న వెంకటేశ్వర్లు, నీలూరి గోవిందు, చాట్ల ఏసులు తదితరులు పాల్గొన్నారు.

93.34 శాతం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

మార్కాపురం, మే 8: మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు రోజులుగా జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 93.34 శాతం పూర్తయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. మొత్తం 2685 ఓట్లకు 2509 ఓట్లు పోలైనట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని, పోస్టల్‌బ్యాలెట్‌కు బుధవారం చివరి రోజని తెలిపారు.

గిద్దలూరు నియోజకవర్గంలో

గిద్దలూరు : హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లకు సంబంధించి 93.34 శాతం ఓట్లు పోలయ్యాయి. బుధవారం ఒక్క హోం ఓటింగ్ మాత్రమే పోల్‌కాగా 180 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇప్పటివరకు 295 హోం ఓటింగ్‌కు 290 ఓట్లు పోల్ కాగా 98.31 శాతం హోం ఓటింగ్ పోలైనట్లు రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లకు 3295 ఓట్లకు 92.90 శాతం 3061 ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఈ రెండు విభాగాల్లో 3590 ఓట్లకు 3351 ఓట్లు పోలయ్యాయని, 93.34 శాతం ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ప్రత్యేక రైలు సర్వీసు

గిద్దలూరు, మే 8 : హుబ్లీ జంక్షన్ నుండి గిద్దలూరు మీదుగా నహర్ లగుల్ పట్టణానికి సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు నడుపునున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 15, 22, 29, జూన్ 5 తేదిలలో హుబ్లీ నుండి ఈ రైలు బయలుదేరుతుందని, అలాగే ఈ నెల 11, 18, 25, జూన్ 1, 8 తేదిలలో నహర్ లగుల్ స్టేషన్ల నుంచి ఈ ప్రత్యేక రైలు బయలుదేరుతుందని పేర్కొన్నారు. 07387 హుబ్లీ - నహర్ లగుల్, 07388 నెహరల్ లగుల్-హుబ్లీ ఈ రైళ్లకు నెంబర్లను కేటాయించినట్లు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వేకమిటీ మెంబర్ నరసింహన్ తెలిపారు.

తూము నుంచి నీరు లీకేజ్


తూము నుండి లీకవుతున్న నీరు

గిద్దలూరు, మే 8 : అకాలవర్షం గుండ్లమోటు ప్రాజెక్టుకు నీటిని అందించగా తూము నుంచి నీరు లీకేజ్ అవుతుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి గుండ్లమోటు ప్రాజెక్టులోకి కొంతమేర నీరు చేరింది. అయితే తూము ద్వారా వచ్చిన నీరు వచ్చినట్లు లీకై బయటకు వెళుతోంది. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. తూము ద్వారా నీరు లీకేజ్ వెంటనే అరికట్టాలని రైతులు ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గుండ్లమోటు ప్రాజెక్టులో నీరు లీకేజ్ కాకుండా వచ్చిన వర్షం నీరంతా నిలువ ఉంచగలిగితే సమీపంలో గిద్దలూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు అవకాశం ఉంది. అదే విధంగా డీప్‌బోర్లకు భూగర్భజలాలు సక్రమంగా అందే అవకాశం ఉంటుంది. తద్వారా గ్రామాలలో వ్యవసాయ బోర్లకు నీరు అందే అవకాశం ఉందని, తాగు, సాగునీరు అవసరాలు తీర్చే గుండ్లమోటు ప్రాజెక్టు లీకేజ్‌లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

కొమరోలు, మే 8: స్థానిక ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బుధవారం పరిమితికి మించి మద్యం సీసాలను తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మదుసుదన్‌రావు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో బుధవారం అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల పరిసరాలపైనా, రెస్టారెంట్లపైన నిఘా ఏర్పాటుచేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కేసులు నమోదుచేస్తున్నారు. ఈక్రమంలోనే కొమరోలు ప్రధాన వీధిలోని ఆంజనేస్వామి గుడి కూడలిలో తొమ్మిది మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నామని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాన్నను గెలిపించండి

- అభివృద్ధి చేసి చూపుతాం : ముత్తుముల ధివ్యేష్‌రెడ్డి


ప్రచారం చేస్తున్న ధివ్యేష్‌రెడ్డి

కొమరోలు, మే 8: 'మా నాన్నను గెలిపించండి- మన గిద్దలూరును అభివృద్ధి చేసుకుందాం' అని టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండంలోని తాటిచర్ల గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధివ్యేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గిద్దలూరు నియోజకవర్గాన్ని గత టీడీపీ హయాంలో అభివృద్ధి చేసిన ఘనత అశోక్‌రెడ్డిదేనన్నారు. తమ కుటుంబం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. తన తండ్రి 2019లో ఓటమిపాలైనా ప్రజలతో మమేకమై కష్టాల్లోనూ, సుఖాల్లోనూ పాలుపంచుకున్నామన్నారు. తాము ప్రాణం ఉన్నంతవరకు గిద్దలూరు ప్రజలకోసమే పనిచేస్తామన్నారు. అదే మార్కాపూరం ప్రజలు తిరస్కరించిన వారు మన గిద్దలూరుకు వచ్చి పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు స్థానికుడైన తన తండ్రిని ఆదరించి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం


కందులాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కంభం, మే 8 : కంభం, అర్ధవీడు మండలాల్లో టీడీపీ నాయకులు, మహిళలు ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. అర్ధవీడు మండలంలో బొల్లుపల్లి, అచ్చంపేట, దొనకొండ, అర్ధవీడు, పాపినేనిపల్లి గ్రామాల్లో పర్యటించిన జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ చేగిరెడ్డి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాక్షస పాలన పోయి రామరాజ్యం రావాలంటే టీడీపీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్‌డిఏ కూటమి బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రామక్రిష్ణారెడ్డి వెంట మైనారిటీ నాయకులు జంకానం ఇస్మాయిల్, ఎన్ఆర్ఐ రఫీ తదితరులు పాల్గొన్నారు. కందులాపురంలో గాంధీబజార్, ఎల్‌బిఎస్‌నగర్, పకీర్‌బజార్, శీలం వీధుల్లో ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే ఎన్‌డిఏ కూటమి ప్రవేశపెట్టిన మానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల వలన ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ వైసీపీకి భారీ షాక్

- 55 కుటుంబాలు టీడీపీలో చేరిక


టీడీపీలో చేరిన సుంకేశుల ఎస్సీ కాలనీవాసులు

ఎర్రగొండపాలెం, మే 8 : నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 55 కుటుంబాల వారు వైసీపీని వీడి బుధవారం టీడీపీలో చేరారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో పేదప్రజల అభివృద్ధికి దోహదపడేదిగా ఉందని అందుకు టీడీపీ చేరుతున్నామన్నారు. పాతగోళ్లవీడు నుంచి పది కుటుంబాలు, పెద్దారవీడు మండలం సుంకేశుల గ్రామం ఎస్సీ కాలనీ నుంచి 20 కుటుంబాలు మార్కాపురంలో ఎరిక్షన్‌బాబు నివాసానికి వెళ్లి టీడీపీలో చేరారు. వీరందరి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. త్రిపురాంతకం మండలం ముడివేముల గ్రామ పంచాయతిలో బావనపల్లి గ్రామం నుంచి 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన జడ్పీమాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని విశ్వసించి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

పెద్దారవీడు, మే 8: రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మృతిచెందిన ఘటన మండలంలో గొబ్బూరు వద్ద అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. మార్కాపురం పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన వరుగూరి రామకృష్ణ స్నేహితుడు దూదేకుల సిద్ధయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల మీద సోమవారం గుంటూరు వెళ్లారు. పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా బుధవారం ఉదయం 4.30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో వారిరువురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై వెంకటసైదులు ఘటనా స్థలానికి చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎరిక్షన్‌బాబు గెలుపుతోనే మీ బిడ్డల భవితకు వెలుగు

జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మన్నె రవీంద్ర

ఎర్రగొండపాలెం, మే 8 : రాష్ట్రం అభివృద్ధి చెంది, పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని టీడీపీ సీనియర్ నాయకుడు జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నె రవీంద్ర అన్నారు. ఎర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెలిగొండపాలెం ప్రాజెక్టు పూర్తై మన పశ్చిమ ప్రకాశం ప్రజలకు సాగునీరు, తాగునీరు అందాలంటే టీడీపీకి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గూడూరి ఎరిక్షన్‌బాబును, ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చాడన్నారు. అనంతరం పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి జగన్ సిద్ధమై మాయమాటలు చెబుతున్నాడన్నారు. వైసీపీని సాగనంపేందుకు ప్రతిఓటరు సిద్ధపడాలన్నారు. . టీడీపీ అధికారంలోకి రావాలంటే మహిళలు అందరూ చైతన్యవంతులై టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్ బాబు కుమార్తె చెల్సియా టీడీపీని గెలిపించి నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ప్రతి ఒక్కరు మే 13వ తేదీ జరిగే ఎన్నికల రోజున సైకిల్‌గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


ప్రచారం నిర్వహిస్తున్న మన్నె రవీంద్ర, చెల్సియా


కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ రవీంద్ర

వైసీపీని వీడి టీడీపీలోకి వలసలు

త్రిపురాంతకం : మండలంలోని ముడివేముల పంచాయితీలోని పాపన్నపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు దేవినేని చలమయ్య ఆధ్వర్యంలో వైసీపీని వీడిన 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. కొత్తగా పార్టీలో చేరిన వారికి మాజీ జడ్పీ ఉపాధ్యక్షులు డాక్టర్ మన్నే రవీంద్ర టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబుపై నమ్మకంతో అందరూ టీడీపీకి ఆకర్షితులవుతున్నారని అన్నారు. లేళ్లపల్లికి చెందిన జిల్లెల్ల గణేష్‌రెడ్డి, దుద్దేల నాగిరెడ్డి వై.పాలెంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తాం

- టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యుడు రఫీ
- ముత్తుములకు ఎన్ఆర్ఐల మద్దతు

గిద్దలూరు టౌన్, మే 8 : టీడీపీ అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు విదేశాల్లో ఉద్యోగాలు దొరుకుతాయని ఆ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యులు రఫీ అన్నారు. కొన్ని రోజులుగా రఫీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐలు గిద్దలూరు నియోజక వర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం పోస్టర్లను అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డిని గెలిపించాలని, అలాగే పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని కూడా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని యువతకు విదేశాలలో రానున్న ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల అవకాశం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం సభ్యులు జగన్‌రెడ్డి, సయ్యద్ రఫీ, దాసరి రమేష్‌బాబు, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, నాయకులు పసుపులేటి పాపారావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి


టీడీపీలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

టీడీపీలో చేరిన పాపినేనిపల్లె గ్రామస్థులు

గిద్దలూరు టౌన్ : అర్ధవీడు మండలం పాపినేనిపల్లె గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరగా వారికి టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాపినేనిపల్లె గ్రామానికి చెందిన మీనిగ శేషయ్య, భూపని రామయ్య, మండ్ల మల్లికార్జున తదితరులు టీడీపీలో చేరారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాపినేనిపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి, పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి విజయానికి తాము కృషి చేస్తామన్నారు.

గాలివాన బీభత్సం

మార్కాపురం, మే 8: మార్కాపురం ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. మంగళవారం సాయంత్రం ప్రారంభమైన వర్షం సోమవారం ఉదయం వరకూ కురుస్తూనే ఉంది. ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. మార్కాపురం పట్టణంతోపాటు డివిజన్‌లో పలు మండలాలలో మంగళవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్దారవీడు మండలం నిర్వాసిత గ్రామమైన సుంకేసులకు వెళ్లే రహదారి వర్షపు నీళ్ల దాటికి కోతకు గురైంది. దీంతో లోయ గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జగనన్న కాలనీలోకి వర్షపునీరు

మార్కాపురం పట్టణంలో నాగులవరం రోడ్డులోని జగనన్న కాలనీ నిర్మాణంలో ఉంది. ఇక్కడ 481 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఈ జగనన్న కాలనీలోకి వర్షపునీరు చేరింది. మౌలిక వసతులు కల్పించకపోవడంతో కాలనీలో నుంచి నీళ్లు బయటకు వెళ్లే పరిస్థితి లేదు. రోడ్డు కూడా అస్తవ్యస్తంగా ఉండటంతో లబ్ధిదారులు వర్షపునీటిలో వారి ఇళ్లకు కూడా వెళ్లే పరిస్థితి లేదు.

పొదిలి : రెండురోజులుగా కురిసిన అకాల వర్షం బీభత్సాన్ని సృష్టించింది. బలంగా వీచిన గాలులకు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి. మంగళవారం రాత్రి 7గంటల నుండి బుధవారం ఉదయం 11గంటల వరకు విద్యుత్ నిలిపేశారు. దీంతో రాత్రిపూట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మాదిరెడ్డిపాలెం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న ధ్వజస్తంభం నేలకొరిగింది. విద్యుత్ అధికారులు, సిబ్బంది ఉప్పలపాడు, కంభాలపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్‌ను పునరుద్ధరించారు.

నేలకొరిగిన తమలపాకు తోటలు

నగరపంచాయతీ పరిధిలని హరిక్రిష్ణా సినిమాహాల్ వెనుకవైపు 30ఎకరాల్లో సాగు చేస్తున్న తమల పాకు తోటలు మంగళవారం వీచిన ఈదురుగాలులకు పూర్తిగా నేలకొరిగాయి. తమలపాకులు మంచి పాకంలో ఉన్నాయని నోటిదగ్గరకు వచ్చిన తోటలు నేలకొరగడంతో లక్షల రూపాయలు నష్టపోయినట్లు అన్నదాతలు వాపోయారు. రైతులు మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల సుబ్బారావు, వీరగంధం నరసింహారవుతోపాటు పలువురు రైతులు తెలిపారు. మొత్తం 30ఎకరాల్లో 12మంది రైతులు సాగు చేశారన్నారు.. సుమారుగా కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు పేర్కొన్నారు.

మార్కాపురం : మార్కాపురం డివిజన్‌లో మంగళవారం నుంచి కురిసిన అకాలవర్షంతో గుండ్లకమ్మ నదిలో వర్షపునీరు ప్రవహిస్తోంది. కొండలలో ఉన్న చిన్న కాలువల గుండా వర్షపునీరు వచ్చి చేరడంతో చెరువులలో జలకళ సంతరించుకుంది. మండల కేంద్రమైన పెద్దారవీడు చెరువుకు 60 శాతం పైగా వర్షం నీటితో నిండిపోయింది. ఆ చెరువుకు ఈ స్థాయిలో నీళ్లచేరడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మార్కాపురం శివారులో ఉన్న గుండ్లకమ్మ నదిలో కూడా వర్షపునీరు ప్రవహిస్తుంది.

మార్కాపురం రూరల్ : మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 75 గొర్రెలు, మేకలు మృతి చెందాయి. మాల్యవంతునిపాడు గ్రామానికి చెందిన గంగుల శేఖర్, ఎద్ద పుల్లయ్య, గాలెయ్య, పెద్ద అంజయ్య, సుబ్బయ్యలకు చెందిన 65 గొర్రెలు, 15 మేకలు మృతి చెందినట్లు పశు వైద్యులు లీనా గ్రేస్ తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

కూలిన విద్యుత్ స్తంభాలు

మార్కాపురం రూరల్ : మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి మండలంలో 10 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మండలంలోని సుమారు 20 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని కొండేపల్లి గ్రామంలో 4, బిరుదుల నరవ గ్రామంలో 2, గొట్టిపడే గ్రామంలో 2, వేములకోటలో 2 విద్యుత్ స్తంభాలు బారీ వర్షానికి పడిపోయాయి. మరమ్మతులు చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు.



నేలకొరిగిన పోలీస్ ట్రాఫిక్ ఐలాండ్ స్టాండ్


దోర్నాలలో మోస్తరు వర్షం

పెద్ద దోర్నాల : దోర్నాలలో మంగళవారం రాత్రి గాలితో కూడిన మోస్తరు వర్షం కురిసింది. వాతవరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. డిసెంబరు మాసం నుంచి నేటి వరకు ఆరు నెలలుగా మండలంలో వర్షం కురవలేదు. పైగా 45డిగ్రీలకు మించిన ఉష్ణోగ్రతలతో ఎండలు మండిపోతున్నాయి. ప్రస్తుత వర్షానికి ఉక్కపోతల నుంచి విముక్తి లభించింది.

పెనుగాలుల బీభత్సం

తర్లుపాడు, మే 8: మండలంలో మంగళవారం రాత్రి ఆకస్మికంగా పెనుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పొలాల్లో ఉన్న గొర్రెలు మెరుపుల దాటికి మృత్యువాత పడ్డాయి. కాపు దశలో ఉన్న బొప్పాయి తోటలు నేలకొరిగాయి. మండలంలోని గానుగపెంటలో జెట్టిబోయిన చిన్నలక్ష్మయ్యకు చెందిన 3 ఎకరాల కాపులో ఉన్న బొప్పాయి తీట పూర్తిగా నేలకొరగటంతో రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు. వాబాయపల్లెలో కూడా బొప్పాయి తోటలు నేలకొరిగాయి. తర్లుపాడులోని పొగాకు బ్యార్ని, చెన్నారెడ్డిపల్లెలో మెరుపులు, ఉరుములతో కూడిన భారీ వర్షానికి 45 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. చిత్తం బాలగురవయ్య, యరదేశి తిరుపతయ్య, గోగుల వెంకట సుబ్బయ్య, చింత్తం పుల్లయ్యకు చెందిన గొర్రెలు మృత్యువాత పడటంతో బాధితులు తీవ్రంగా నష్టపోయామని వాపోయారు.





తెగిన సుంకేసులకు వెళ్లే రోడ్డు, నాగులవరం రోడ్డులో జగనన్న కాలనీలో చేరిన నీరు, విలపిస్తున్న గొర్రెల కాపరి బాలగురవయ్య, గుండ్లకమ్మలో ప్రవహిస్తున్న వర్షపునీరు



వృద్ధురాలికి డమ్మీ ఈవీఎంతో ఓటువేసే విధానాన్ని వివరిస్తున్న కొండారెడ్డి, తదితరులు

వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని పీసీపల్లి

పీసీపల్లి, మే 8: వైసీపీ పాలనలో పీసీపల్లి మండలం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ముంబై తెలుగు కళాసమితి ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి కొండారెడ్డి అన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మద్దతుగా ఆయన బుధవారం రాత్రి బుడ్డారెడ్డిపల్లి, విజయనగర్ కాలనీ, ఆదర్శ్ కాలనీ, పీసీపల్లిలో ప్రచారం నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగిన ఆయన ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వైసీపీ అధికారంలో ఉన్న ఈ ఐదు సంవత్సరాలలో గ్రామాల్లో అంతర్గత రోడ్లలో కనీసం తట్టమట్టి కూడా పోయలేదన్నారు. సైడుకాలువల్లో పూడికను తీయకపోవడంతో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందన్నారు. గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే సాధ్యమన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డమ్మీ ఈవీఎంతో సైకిల్ గుర్తుపై ఓటువేసే విధానాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరపనేని పెద్దన్న, సత్యంరెడ్డి, లింగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారావు, బ్రహ్మయ్య సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

పీసీపల్లి, మే 8: విద్యుత్‌షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని తురకపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు పశుపోషకుడు మాలకొండయ్య తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కు ఎర్త్, ఫీజు కనెక్షన్ సరిగా ఏర్పాటుచేయలేదు. బుధవారం గేదె అటువైపుగా వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న స్తంభం వైరు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే గేదె మృతిచెందిందని, నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

దర్శి, ఏప్రిల్ 8: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు పర్యవేక్షణలో రాజకీయ ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ జరిగింది. మొత్తం 1821 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 1661 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో 112 మంది వృద్ధులు గృహాలవద్ద హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పీసీపల్లి, మే 8: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ అత్తాల జపన్య అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో వెంకటసుబ్బారావు తెలిపారు. సమావేశంలో తాగునీటి సమస్యపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

పిడుగుపడి కోడెదూడ మృతి

ముండ్లమూరు, మే 8: మండలంలోని పూరిమెట్ల గ్రామానికి చెందిన చొప్పరపు గోపికి చెందిన కోడెదూడ మంగళవారం రాత్రి పిడుగు పాటుకు గురై మృతి చెందింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడటంతో గోపి ఇంటి ముందు వేప చెట్టుకు కట్టి వేసి ఉన్న కోడె దూడ మీద పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ముమ్మర ప్రచారం

తాళ్లూరు, మే 8: మండలంలోని లింగాలపాడు, తూర్పుగంగవరం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి తరుపున మాగుంట చందనారెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరుపున గొట్టిపాటి పద్మావతి బుధవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్‌తో ఒనగూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే టీడీపీకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రామలక్ష్మయ్య, వి.సుబ్బయ్య, చందన, యత్తపు కాశిరెడ్డి, చాట్లడానీ, బద్దుల శ్రీను, జాష్టి శ్రీను, జనసేన నాయకులు చిరంజీవి, గాజుల కోటేశ్వరరావు, ఎం.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడానికి కావల్సిన గుర్తింపు కార్డులివే!

పామూరు, మే 8: పోలింగ్ రోజున ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి విధిగా వ్యక్తిగత గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకెళ్ళాలి. ఓటరు ఎలాంటి గుర్తింపు కార్డును తీసుకెళ్లాలో ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. 13 రకాల కార్డులను మాత్రమే అధికారులు పరిగణలోకి తీసుకుంటారు. ఓటరు ఫొటో గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, సర్వీసు గుర్తింపు కార్డు, (కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, తమ ఉద్యోగులకు జారీ చేసినవి) పాస్‌బుక్ ఫొటోతో పాటు (బ్యాంకు, పోస్టాఫీసుల్లో జారీ చేసినవి) పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, స్మార్ట్‌కార్డు, (కార్మికశాఖ, మంత్రిత్వశాఖ పథకం కింద జారీచేసినవి.) ఉపాధి హామీ పథకం జాబుకార్డు, ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, ఫొటో పింఛన్ పత్రం, అధికారిక గుర్తింపుకార్డు, (ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీచేసినవి)ఎన్‌పీఆర్ కింద, ఆర్బీఐ జారిచేసిన స్మార్ట్‌కార్డు తీసుకెళ్లాలి. వీటిని మాత్రమే అధికారులు గుర్తించి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు.

సహజ వనరులను దోచుకున్న వైసీపీ

- అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి
- కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన హెచ్‌ఎంపాడు మండలం దాసరిపల్లి వాసులు



ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన పామూరు మండలం లక్ష్మీనరసాపురం గ్రామస్థులు

కనిగిరి, మే 8: వైసీపీ పాలకు సహజ వనరులను దోచుకున్నారని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని హెచ్‌ఎం పాడు మండలం దాసరిపల్లికి చెందిన ఏడు కుటుంబాలు, పామూరు మండలం లక్ష్మీనరసాపురంకు చెందిన 16 కుటుంబాలు, వెలిగండ్ల మండలం గుడిపాడుకు చెందిన మూడు కుటుంబాలు వైసీపీని వీడి బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ నానా ఇబ్బందులు పడ్డారన్నారు. జగన్ నియంత వైఖరి విధానాలతో ప్రజలందరూ తీవ్రంగా నష్టపోయారన్నారు. పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుతిన్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనతో కనిగిరి అభివృద్ధి పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యను ప్రధానంగా పరిష్కరిస్తామన్నారు. వెలుగొండ జలాలను కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలలకు రప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



కాపుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, సంఘ నేతలు

కాపులకు అన్నివిధాలుగా అండగా ఉంటా..

కనిగిరి ప్రాంతంలోని కాపు, బలిజ కుటుంబాలందరికి అండగా ఉంటానని డాక్టర్ ఉగ్ర అన్నారు. కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ రామయ్యనాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. వారి సంక్షేమానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లులేని కాపు కుటుంబాలకు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాన్ని నిర్మించి ఇచ్చే ఏర్పాట్లుచేస్తామన్నారు. టీడీపీ, జనసేన పొత్తుతో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నట్లు చెప్పారు. డాక్టర్ రామయ్యనాయుడు మాట్లాడుతూ కాపు, బలిజలందరూ ఐక్యంగా డాక్టర్ ఉగ్ర గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన, టీడీపీ పొత్తుతో వైసీపీలో ఓటమి భయం పట్టుకుందన్నారు.

సమావేశంలో జనసేన ఇన్‌చార్జ్ వరికూటి నాగరాజు, కాపు నాయకులు వాకా సత్యనారాయణ, రిటైర్డ్ జేసీ పిడుగు బాబురావు, ముండ్లమూరి మాలకొండయ్య, పుల్లయ్య, కొండలు, అజయ్, ప్రసాద్, ఎల్‌వీఆర్, గండికోట రమేష్, రవీంద్ర, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

- ఆడబిడ్డగా వచ్చా.. ఆదరించండి
- టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



ఎన్నికల ప్రచారంలో ప్రజల నుద్దేశించి మాట్లాడుతున్న టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మే 8: టీడీపీ అధినేత చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని మారెడ్డిపల్లి, చందలూరు, బట్టువరిపల్లి, పులిమివారిపల్లి, లింగనపాలెం, తుమ్మెదలపాడు, బసిరెడ్డిపల్లి, ఎర్రోబనపల్లి, బండివెనిగండ్ల, లంకోజనపల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులిచ్చి పూలవర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా మీవద్దకు వచ్చా.. ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దర్శి నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదన్నారు. నిస్వార్థ సేవలందించి మీరుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి హారతులిచ్చి నీరాజనాలు పలుకుతున్న మహిళలు

వైసీపీని వీడిన ఎస్సీ కుటుంబాలు

తాళ్లూరు, మే 8: మండలంలోని శివరాంపురం ఎస్సీ కాలనీకి చెందిన 10వ వార్డు సభ్యురాలితోపాటు పలుకుటుంబాలు వైసీపీని వీడి బుధవారం డాక్టర్ లలిత్‌సాగర్ సమక్షంలో దర్శిలోని వారి నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ నాయకులు జి.లక్ష్మీనారాయణ, నాగయ్య, తిరుపతిస్వామిల ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 10వవార్డు సభ్యురాలు అనపర్తి సీతమ్మ, అనపర్తి బ్రహ్మయ్య అనపర్తి ప్రసంగి, అనపర్తి రమేష్, అనపర్తి బుజ్జిలతో పాటు పలు కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి డాక్టర్ లలిత్ సాగర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వస్తే ప్రజలందరి రాత మారుతుందన్న నమ్మకంతో ప్రజలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, గుమ్మడి సాయి, జనసేన నాయకులు మారిశెట్టి హనుమంతరావు, హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

దొనకొండ, మే 8: టీడీపీ మండల నాయకుడు వీరపనేని వెంకటన్నచౌదరి ఆధ్వర్యంలో వైసీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు అలా మూర్తియాదవ్ బుధవారం టీడీపీలో చేరారు. ఆయనతోపాటు తెల్లబాడు పంచాయతీకి చెందిన గోపియాదవ్, అలా కృష్ణయాదవ్, బింద కొండల్‌యాదవ్, బింద శ్రీనుయాదవ్, అలా పెద్ద గురుస్వామియాదవ్, అలా చిన్నగురుస్వామి యాదవ్, అలా పెద్ద వెంకటేశ్వర్లుయాదవ్, రామయ్యయాదవ్, సొంగ కాశియాదవ్, పిరికాబ గాలయ్య, పారి మరియమ్మ, పారి కోటయ్య, వైసీపీ సానుభూతిపరులైన మరో 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. డాక్టర్ లలిత్ సాగర్ వారికి పార్టీ కండవాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రామాపురం మాజీ సర్పంచ్ కామేపల్లి నారాయణమ్మ, టీడీపీ నాయకులు వల్లపునేని ఆదినారాయణ, సింగమనేని హనుమంతు, విప్పర్ల శేష, పనిదపు వీరాంజనేయులు, మూడమంచు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మారెళ్ళలో ఐదు కుటుంబాలు టీడీపీలో చేరిక



తాళ్లూరు: డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో టీడీపీలో చేరిన శివరాంపురం కాలనీవాసులు

ముండ్లమూరు, మే 8: మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఇస్రాల రామయ్య, లక్ష్మి, అజయ్, నరసింహా, రామాంజనేయులు, కొండలు తదితరులు డాక్టర్ లలిత్‌సాగర్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సుంకర రాఘవరెడ్డి, వాకా బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడిందంటే.. రోడ్లన్నీ మురుగుమయం

- కనిగిరిలో పొంగిపొర్లిన డ్రైనేజీలు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు



నగరికంటి బసవయ్యసెంటర్ వద్ద రోడ్డుపైకి చేరిన మురుగునీరు

కనిగిరి, మే 8: కనిగిరిలో వర్షం పడిందంటే ప్రధాన రోడ్లన్నీ మురుగు గుంటలుగా మారుతున్నాయి. మంగళవారం రాత్రి కనిగిరిలో ఉరుములతో, దుమారంతో కూడిన వర్షానికి ప్రధాన డ్రైనేజీలన్నీ పొంగిపొర్లాయి. షాపుల నిర్వాహకులు ప్రతిరోజు పడవేసే చెత్త డ్రైనేజీ కాలువల్లో పడవేస్తున్నారు. దీంతో వర్షాలు కురిసిన సమయంలో నీరు పారకుండా ఎక్కడికక్కడ డ్రైనేజీ కాలువల్లో నుంచి మురుగునీరంగా రోడ్లపైకి చేరుతుంది. ప్రధాన డ్రైనేజీల్లో చెత్తాచెదారం తొలగించడంలేదు. దీంతో వర్షం కురిసినపుడు పలు వ్యాపార కూడళ్ళు మురుగుమయంగా మారుతున్నాయి. ప్రధాన రోడ్ల వెంబడి ప్రవహించే భారీ డ్రైనేజీలూ పూడుకుపోయాయి. దీంతో మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తుంది. వర్షం పడిన సమయంలో నగరికంటి బసవయ్యసెంటర్, తీగలగొంది, మహాలక్ష్మమ్మ వీధి, ఎమ్మెస్సార్ రోడ్డు, చెప్పులబజారు, రామాలయం వీధి, పామూరు బస్టాండు సెంటర్‌లలో మురుగునీరు రోడ్లపైకి చేరుకుని చిన్నపాటి మురుగుకుంటలను తలపిస్తున్నాయి. పారిశుద్ధ్య పనులు కూడా సక్రమంగా చేపట్టలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారని ప్రజలు, వ్యాపారస్తులు విమర్శిస్తున్నారు. పర్యవేక్షణలేక మున్సిపల్ సిబ్బంది కూడా చిన్నపాటి సైడు కాల్వల్లోని మురుగు మాత్రమే తొలగించి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాల్టీ పాలకవర్గం, అధికారులు సమష్టిగా పారిశుద్ధ్యం వైపు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

పామూరు, మే 8: అధైర్య పడొద్దు.. అండగా ఉంటామని మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ పేర్కొన్నారు. మండలంలోని రావిగుంటపల్లి ఎస్సీ కాలనీలో టీడీపీ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తు బుధవారం ప్రచారం నిర్వ హించారు. కాలనీలో పర్యటిస్తున్న సమయంలో బోధకాలు సమస్యతో ఇబ్బంది పడుతున్న మహిళ. పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న మరో మహిళల కష్టా లు విని తిరుపతమ్మ చలించిపోయినది. టీడీపీ సానుభూతిపరులమనే కారణంతో తమకు వచ్చె పింఛన్లను వైసీపీ నాయకులు తొలగించారని బాధితులు విలపించారు. కార్యక్రమంలో వీరభద్రాపురం సర్పంచ్ పువ్వాడి, జయమ్మ, వెంకటలక్ష్మమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కంచర్ల శ్రీని వాసులు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, పామూరు పట్టణంలోని అబ్దుల్‌కలాం సెంటర్‌లో ముమ్మర ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు యారవ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, షేక్ షంషూర్, వై.రహీముల్లా, ముబీనా మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా భవనాలు

- బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు
- అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాలు
- సిబ్బంది అగచాట్లు
- అట్టహాసంగా గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేసినా వసతుల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం



పామూరులో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాలు

పామూరు, మే 8: స్వగ్రామంలోనే అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి వీలుగా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్, పాలవెల్లువ కేంద్రాలు, నిర్మిస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. స్థానికంగానే ప్రజలు నేరుగా సేవలు పొందవచ్చనని పాలకులు పేర్కొన్నారు. అంతవరకు బాగనే ఉన్నా.. గత మూడేళ్ల నుంచి నిర్మాణాలు చేపట్టిన చాలచోట్ల ఇంకా భవనాలు అసంపూర్తిగానే కన్పిస్తున్నా యి. హడావుడిగా భూమిపూజ కార్యక్రమాలు, శిలాఫల కాలు వేసి ఫొటోలతో ప్రచారం చేసుకొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్ళు పూర్తి కావస్తున్న భవనాలు పూర్తికాగా స్థానిక ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పామూరు మండలంలో 19 గ్రామసచివాలయాలను ఏర్పాటుచేశారు. అదేసంఖ్యలో ఆర్బీకేలు, 18 విలేజ్ క్లినిక్‌ల భవనాలను మంజూరు చేశారు. భవనాల నిర్మాణ పనులను దక్కించుకొన్న కాంట్రాక్టర్లు నాయకుల మాటలు విని అట్టహాసంగా పనులు ప్రారంభించిన సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులను మధ్యలోనే వదిలివేయడం తోఅసంపూర్తిగా కన్పిస్తున్నాయి. 19 సచివాలయాల్లో కేవలం ఐదు చోట్లమాత్రమే పూర్తయి ప్రారంభించారు. మిగిలినచోట్ల అసంపూర్తిగానే భవనాలు కన్పిస్తున్నాయి. భవనాలు అసంపూర్తిగా ఉన్నచోట్ల అధికారులు పాత పంచాయతీ కార్యాలయాలు, అద్దె భవనాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వాటిల్లో తగిన సౌకర్యాలు లేక సిబ్బంది తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాల్లో విద్యుత్, ఫ్లోరింగ్, టైల్స్ తలుపులు రంగులు తదితర పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వం మాటలు విని ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు ఉరకలు వేసిన కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు రాక నిర్మాణాల కోసం అప్పుగా తెచ్చిన పెట్టుబడులకు వడ్డీలు తోడుకావడంతో రోడ్డునపడ్డారు.



ప్రారంభానికి నోచుకోని విలేజ్ క్లినిక్

మండలంలో ఒక్కో సచివాలయానికి రూ.40 లక్షలు వంతున 19 సచివాలయాలు ఒక్కో రైతుభరోసా కేంద్రానికి రూ.21.80 లక్షలు చొప్పున 19 కేంద్రాలు, రూ.17.5 లక్షల వంతున 18 హెల్త్ సబ్ సెంటర్లు, రూ.17.67 లక్షల చొప్పున 14 పాల కేంద్రాలు నిర్మాణాలు చేపట్టారు. గ్రామ సచివాలయాలకు డిజైన్‌లు మార్చడంతో రూ.40 లక్షలతోపాటు అదనంగా మరో రూ.7 లక్షల వరకు ఖర్చు పెరిగింది. ఉపాధిహామి పథకం నిధులు రూ.40 లక్షలు, అదనంగా ఖర్చు చేయవలసిన రూ.7లక్షలు ఆయా గ్రామపంచాయతీ నిధులు ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారిచేసింది. అసలే ఆర్థికలేమితో ఇబ్బందులు పడుతున్న గ్రామ పంచాయతీలు రూ.7 లక్షలు ఇవ్వడానికి తలకుమించిన భారంగా పరిణింది. మండలంలో కొన్నిచోట్ల సచివాలయాలు పూర్తయినా, మాకు రావల సిన రూ.7 లక్షలకు ఎవరు బాధ్యత వహిస్తారో చెబితే గాని కార్యాలయ తాళాలు ఇవ్వమని కాంట్రాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. మరికొన్నిచోట్ల అసంపూర్తి నిర్మాణ పనులు జరిగినచోట ఉపాధి బిల్లులు రాలేదు. ఈ ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోవడంతో ఎక్కడ పనులను అక్కడే కాంట్రాక్టర్లు నిలిపివేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాటతప్పడు మడమతిప్పడు అనే నమ్మకంతో ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు కాంట్రాక్టర్లు, వైసీపీ నాయకులు పోటీలుపడి అనుమతులు పొంది ఆభాసుపాలయ్యామని వాపోతున్నారు.

19 సచివాలయాల్లో ఈ నాలుగు సంవత్సరాల 9 నెలల కాలంలో కేవలం పామూరులో ఒకటి, వగ్గంపల్లి, నుచ్చుపొద, కంభాలదిన్నె, బొట్లగూడూరు సచివాలయాలు మాత్రమే ప్రారంభించారు. మిగిలిన భవనాలన్నీ వివిధ నిర్మాణ దశల్లో ఆగిపోయి ఉన్నాయి. పామూరులోని 2,3,4, గ్రామ సచివాలయాలు పాత ప్రభుత్వ వైద్యశాల భవనాల్లో కాలం వెళ్లదీస్తున్నాయి, పాత హాస్పటల్ భవనాలు స్లాబ్‌లు పెచ్చులు ఊడిపడుతుండటంతో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడానికి జంకుతున్నారు.

పామూరు పట్టణానికి పీహెచ్‌సీ హాస్పిటల్ మంజూరై తొమ్మిది నెలలు గడుస్తున్నది. అయితే, పాత హాస్పటల్‌కు చెందిన భవనాల్లో గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేసి ఉండటంతో వైద్యులు పది గ్రామ సచివాలయాలకు సంబంధించి వైద్య సేవలను పర్య వేక్షించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ భవనాలు ఎప్పుడు పూర్తయి వినియోగంలోని వస్తాయోనని స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



అసంపూర్తిగా ఉన్న ఆర్బీకేలు

ఊసేలేని చేయూత



చేయూత పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం 4 విడతల్లో రూ.75వేలు ఇస్తానని హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2లక్షల 70 వేల మంది లబ్ధిదారులు న్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూత కింద రూ.425 కోట్లు అందాల్సి వుంది. మార్చి 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వరకూ చాలా మందికి చేయూత దక్కలేదు. దాదాపు మూడో వంతు మందికి నగదు అందలేదని తెలుస్తోంది.

గొట్టిపాటికి.. జై

- సంతమాగులూరులో పెరుగుతోన్న మద్దతు
- వైసీపీని వీడి సైకిలు ఎక్కుతున్న మండల కీలక నేతలు

అద్దంకి, మే 8: అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన గొట్టిపాటి రవికుమార్‌కు జై కొడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఏకపక్ష విజయం వచ్చిన మండలంలో ప్రస్తుతం సీన్ పూర్తిగా రివర్స్ అయింది. వైసీపీ తరఫున విజయం సాధించిన ప్రజాప్రతినిధులు పార్టీని వీడి టీడీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీలో కీలక పదవుల్లో ఉన్న నేతలు కూడా రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అత్యధిక గ్రామాల్లో వైసీపీ వర్గీయులు ఏకపక్షంగా టీడీపీకి మద్దతు పలుకుతున్నారా అన్న విధంగా పరిస్థితి మారిందన్న అభిప్రాయం సర్వత్రా నెలకొంది. వైసీపీకి పట్టున్న ఏల్చూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు గ్రామాల్లో టీడీపీకి బలం పెరిగింది. కొమ్మాలపాడులో గొట్టిపాటి హయాంలో చేసిన అభివృద్ధి, గ్రామంలో ముస్లిం కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి గొట్టిపాటికి కలిసి వచ్చే అంశంగా మారింది. సంతమాగులూరులో వైసీపీకి మద్దతు పలికే ప్రధాన సామాజికవర్గ నేతలు టీడీపీలో చేరడం తో టీడీపీ బలం పెరిగేందుకు దోహదపడింది. ఏల్చూరు లో రెండు వర్గాలుగా ఉండే ఓ ప్రధాన సామాజిక వర్గం ఈ విడత ఏకమై టీడీపీకి మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఏల్చూరులో జరిగిన గొట్టిపాటి ప్రచారం లో కూడా పలు సామాజిక వర్గాల నుంచి అనూహ్య మద్దతు లభించింది. ఈ విడత పలు గ్రామాలో వైసీపీ నేతలు కూడా సైకిలెక్కడంతో ఆయా గ్రామాల్లో మెజార్టీ పెరిగేందుకు దోహదపడుతుందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ప్రత్యేక కేడర్ ఉన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. వైసీపీ మండల కన్వీనర్లుగా పనిచేసిన అట్లా పెద వెంకటరెడ్డి, చింతా రామారావు, ఎంపీపీ యలమంద, సంతమాగులూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రసన్నరాజ్‌కుమార్ టీడీపీలో చేరారు. వెల్లలచెరువు సొసైటీ ప్రెసిడెంట్ చింతా శ్రీధర్ బాబు, ఆలూరి శ్రీనివాసరావు, ఏల్చూరు నేతలు చినగాలెయ్య, అంకిరెడ్డి, అంజిరెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు, పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురు యాదవ్, తేలప్రోలు వెంకటరావు, పాత మాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు, సంతమాగులూరు సర్పంచ్ పి.నాగేశ్వరరావు, వెల్లలచెరువు సర్పంచ్ శ్రీను, అడవిపాలెం సర్పంచ్ హనుమంతరావు, చవిటిపాలెం సర్పంచ్ ఏడుకొండలు, మిన్నెకల్లు సర్పంచ్ ముప్పాళ్ల శ్రీనివాసరావు, తంగేడుమల్లి సర్పంచ్ రంగనాథబాబు, మక్కెనవారిపాలెం సర్పంచ్ దారా సుజాత, కొమ్మాలపాడు సొసైటీ అధ్యక్షుడు ఉక్కు, ఎంపీటీసీ లు ఆదాం షఫీ, విజయ్, పల్లెపోగు వీరయ్యతో పాటు పలువురు గ్రామస్థాయి నేతలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో గతంలో ఎన్నడూ రాని విధంగా మండలంలో టీడీపీకి మెజార్టీ వచ్చే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు.



ఏల్చూరులో ప్రచారంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి



రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న ఏల్చూరు నేతలు

గొట్టిపాటి కుటుంబంతో అనుబంధం

మార్టూరు ఎమ్మెల్యేలుగా గొట్టిపాటి హనుమంతరావు, గొట్టిపాటి నరసింహారావు, గొట్టిపాటి రవికుమార్ ఉన్న సమయంలో సంతమాగులూరు మండల నేతలకు వారితో అనుబంధం ఉంది. మండలంలో మూడు తరాల ఓటర్లు గొట్టిపాటి కుటుంబానికి ఓట్లు వేశారు. మార్టూరు నియోజకవర్గం 2009లో రద్దు కావడంతో సంతమాగులూరు మండలం అద్దంకి పరిధిలోకి వచ్చింది. రవికుమార్ కూడా మూడు ఎన్నికల నుంచి ఇక్కడే వరుస విజయాలు సాధించారు. నాలుగోసారి కూడా అద్దంకి నుంచి పోటీ చేస్తుండడంతో సంతమాగులూరు మండలంతో మరింత అనుబంధం పెరిగింది. మండలంలో ఓటర్లకు రవికుమార్ అంటే ప్రత్యేక అభిమానం. ఈ క్రమంలోనే ఇప్పటికీ ఆయన్ను వృద్ధుల నుంచి యువకుల వరకు ముద్దుగా బుజ్జి అని పిలవడం విశేషం. దీనికి తోడు వైసీపీ అభ్యర్థి స్థానికేతరుడు కావడం, నేతలను, ఓటర్లను కలుపుకోవడంలో వెనుకబడటం కూడా రవికుమార్‌కు బాగా కలిసి వచ్చే అంశంగా మారింది. ఇలా అన్ని విషయాలు గొట్టిపాటికి కలిసి వచ్చి ఈ విడత టీడీపీకి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు దోహదపడుతుందని టీడీపీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి.

అధికారం.. వర్సెస్ అభిమానం
- అద్దంకిలో వైసీపీ అధికార రాజకీయం
- గొట్టిపాటికి ప్రజాభిమానం

లోపలి పేజీల్లో..



సైకిలెక్కిన సంతమాగులూరు నేతలు

సంక్షేమంపై.. దొంగాట



- నొక్కింది.. ఉత్తుత్తి బటన్లేనా

- నాలుగు నెలల క్రితం బటన్లు నొక్కిన సీఎం జగన్
- సరిగ్గా ఎన్నికలు జరిగే రోజుల్లో నగదు బదిలీకి ఎత్తులు
- కోడ్ కొరడా ఝుళిపించడంతో నేడు దొంగ ఏడ్పులు
- ప్రతిపక్షాలు అడ్డుకున్నాయంటూ మొసలి కన్నీరు
- నెపం ప్రతిపక్షాలపై మోపి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కుట్ర
- పింఛన్ల పంపిణీలోనూ అవే కుట్రలు, తప్పుడు ఆరోపణలు
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురు చూపులు

తానొకటి తలిస్తే.. దైవం ఒకటి తలచిందన్నట్లుగా తయారయింది అధికార వైసీపీ పరిస్థితి. ఎన్నికల కోడ్‌కు ముందు సంక్షేమ పథకాల బటన్లు నొక్కి, సరిగ్గా ఎన్నికలు జరిగే సమయంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీచేసి ఓటర్లకు గాలం వేద్దామనుకుంటే.. ఎన్నికల కమిషన్ ఆ కుట్రలను భగ్నం చేసింది. సీఎం జగన్‌రెడ్డి పదే పదే చెబుతున్న దేవుడి స్క్రిప్టు అదేనేమో! ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేలా సంక్షేమ పథకాల పేరుతో నిధులు కుమ్మరించి ఓటర్లను గంపగుత్తగా కొనేయాలన్న అధికార వైసీపీ కుట్రలకు ఆ పైవాడు అలా కళ్లెం వేసినట్లున్నాడు. దీంతో సీఎం జగన్‌రెడ్డి, ఆయన అనుచర వైసీపీ నాయకగణం 'అనుకున్నది ఒక్కటి.. అయినది ఒక్కటి' అనుకుంటూ లబోదిబో మంటున్నారు.

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వైసీపీకి చెందిన కాంట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించారు. ఇప్పుడు చెప్పండి ఎవరిది తప్పు..? ఇదీ సోషల్ మీడియాలో ఓ వ్యక్తి ఆవేదన.

లబ్ధిదారులను వంచిస్తూ.. తప్పుడు ప్రచారాలు

నాలుగు నెలలుగా పథకాలకు నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి బటన్లతో లబ్ధిదారులను వంచించిన వైసీపీ, ఇప్పుడు ప్రతిపక్షాలపై నెపం మోపుతూ విష ప్రచారానికి తెరతీసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహారం వుండడంతో ఎన్నికల సంఘం కొరడా ఝుళిపిస్తే, దానికి కారణం ప్రతిపక్షాలేనని నానా యాగీ చేస్తోంది. పింఛన్లకు నిధులు కేటాయించ కుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దుష్ప్రచారం చేసిన వైసీపీ, ఇప్పుడు ఆసరా, చేయూత, విద్యాదీవెన పథకాల విషయంలోనూ అదే పద్ధతిని అవలంబిస్తోంది. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన పథకానికి కూడా ఇప్పటి వరకూ నిధులు కేటాయించని ప్రభుత్వం, ఆ పథకాలను అడ్డుకుంటోంది ప్రతి పక్షాలే అని చెప్పడం వంచనే అవుతుంది. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను వంచించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోంది. తస్మాత్ జాగ్రత్త!



గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): నాడు నొక్కింది ఉత్తుత్తి బటన్లేనా?... సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార వైసీపీ పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు హడావుడి మొదలుపెట్టింది. ఎన్నికలు దగ్గర పడే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయా పథకాలను ప్రారంభించారు. జనవరి 23వ తేదీన ఆసరా పథకాన్ని ప్రారంభించిన సీఎం, మార్చి రెండోవారం నుంచి సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉండడంతో హడావుడిగా మార్చి 1న విద్యాదీవెన, మార్చి 7న చేయూత పథకాలను ప్రారంభించారు. లబ్ధిదారుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నట్లు బటన్లు నొక్కారు. కానీ ఇప్పటివరకూ ఆయా పథకాలకు సంబంధించిన నగదు మాత్రం లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ కాలేదు. దానిని బట్టి ఆరోజున ముఖ్యమంత్రి నొక్కింది ఉత్తుత్తి బటన్లేనని తెలుస్తోంది. కాగా ఆయా పథకాలకు సంబంధించిన నగదును సరిగ్గా ఎన్నికలకు నాలుగైదు రోజులకు ముందు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దలు భావించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం జోక్యంతో దానికి కళ్లెం పడింది.

అడ్రస్ లేని ఆసరా

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొందిన మహిళలు 7 లక్షల మంది వున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపాయలు, బాపట్ల జిల్లాలో 30,604 గ్రూపులకు మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణమాఫీ జరగాల్సి వుంది. నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న సీఎం ఆసరా పథకం బటన్ నొక్కారు. ఆ రోజున లబ్ధిదారులకు అక్షరాలా 700 కోట్ల రూపాయల రుణమాఫీ జరగాలి. కానీ ఈరోజు వరకూ అందరికీ రుణమాఫీ డబ్బు వారి ఖాతాల్లోకి బదిలీ కాలేదు.

జగనన్న విద్యాదీవెన జాడేది?

మార్చి నెల 1వ తేదీన సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్ల ఫీజు రీ యింబర్స్‌మెంటు కింద విడుదల కావాల్సి ఉంది. సీఎం ఈ పథకానికి సంబంధించి బటన్‌నొక్కి 70 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది. గడిచిన రెండునెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.20,450 కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించింది. కానీ నాలుగు నెలల క్రితం బటన్ నొక్కిన ఆసరా, రెండు నెలల క్రితం బటన్లు నొక్కిన విద్యాదీవెన, చేయూత ఈ పథకాల లబ్ధిదారులకు మాత్రం నిధులు కేటాయించలేదు. సరిగ్గా ఇంకో నాలుగైదు రోజుల్లో ఎన్నికలు జరుగుతాయనగా ఆయా పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ నాలుగైదురోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసి ఓట్లను గంపగుత్తగా కాజేయాలని చూసింది. దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. అయాచిత లబ్ధి పొందేందుకు అధికార పార్టీ చేస్తున్న కుట్రగా భావించి అనుమతులు నిరాకరించింది. కథ అడ్డం తిరగడంతో వైసీపీ ప్రతిపక్షాలపై దుష్ప్రచారం మొదలు పెట్టింది.



రూపురేఖలు కోల్పోయిన గోవిందాపురం మేజర్ కాలువ

మరమ్మతులు.. మరిచారు

- సాగర్ కాలువల బాగుకు జగన్ మొండిచేయి
- మరమ్మతులకు నోచుకొని సాగర్ కాలువలు
- ఐదేళ్లుగా నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- అధ్వాన స్థితిలో కాలువలు
- నీటి తీరువాను మళ్లించుకున్న ప్రభుత్వం
- జగన్‌కు పట్టని అన్నదాతల ఆందోళన

నాగార్జున సాగర్ కుడికాలువల మరమ్మతులకు ప్రభుత్వం స్పందించలేదు. నిధుల కేటాయింపును విస్మరించిన జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా కాలువలను పాడుబెట్టింది. ఏటా కాలువల రిపేర్లకు జలవనరుల శాఖ పంపే ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. చివరకు నీటితీరువా నిధులను కూడా దారి మళ్లించుకొని మరమ్మతులకు మొండిచేయి చూపింది. అధ్వాన్నంగా ఉన్న కాలువలను బాగు చేయాలన్న రైతుల మొరను పెడ చెవినపెట్టింది. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో కాలువల రూపురేఖలు కోల్పోయి నీరు పారుదలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే జగన్ కాలువల మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంపై ఏ సమాధానం చెబుతారు...?

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

మేజర్లు, మైనర్‌లు, సబ్‌మైనర్ కాలువలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. కాలువల్లో కంప చెట్లు పెద్దఎత్తున పెరిగాయి. జమ్ము, తూటికాడ, రబ్బరు మొక్కలు కాలువల నిండా అల్లుకుపోయాయి. ఇవి నీటి సరఫరాకు అవరోధంగా మారాయి. డ్రాపులు పగిలిపోయాయి. షట్టర్లు కూడా దెబ్బతిన్నాయి, చాలా మైనర్లకు నీటిని సరఫరా చేసే తూములకు కనీసం షట్టర్లు లేకపోవడంతో నీటి సరఫరాలో నియంత్రణ లేదు. నీటి పారుదల సమయంలో ఎక్కువగా నాచు పెరుగుతోంది. ఇది నీటి సరఫరాకు అవరోధంగా మారుతోంది. ఈ సమస్య మేజర్‌లు, మైనర్ కాలువల్లో అధికంగా ఉంటోంది. నాచు పెరిగిన వెంటనే తొలగించక పోవడంతో దిగువకు నీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. మరమ్మతులు తప్పనిసరి అయినా ప్రభుత్వం నిధులు విడుదలపై స్పందించలేదు. పూర్తిగా అధ్వాన్న స్థితిలో కాలువలు ఉన్నా వీటికి మరమ్మతులు చేయించేందుకు పాలకులు కృషిచేస్తున్న దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పనులు గుర్తించినా.. నిధులు ఇవ్వకపాయే..

కుడికాలువ పరిధిలో ఈ ఏడాది కాలువలకు మరమ్మతులు నిర్వహించేందుకు జలవనరుల శాఖ ఏటా పనులను గుర్తిస్తోంది. ఇందుకు సంబంధించిన వ్యయం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతోంది. లింగంగుంట్ల, ఒంగోలు సాగర్ కాలువల జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి వ్యయం అంచనాతో ప్రభుత్వానికి గత రెండేళ్ల వరుసగా ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. కట్టలు పటిష్టపరచడం, షట్టర్ల ఏర్పాటు, పూడికతీత పనులకు ప్రాధాన్యం కల్పించాల్సి ఉండగా ఈ పనులు అత్యవసరమైనా ప్రభుత్వం స్పందించక పోవడం రైతుల ప్రయోజనాలకు తూట్లు పొడిచింది.



తుర్లపాడు మేజర్‌లో పూడిపోయిన నీటిని సరఫరా చేసే తూము

నీటి తీరువా నిధులు దారి మళ్లింపు

సాగర్ కాలువల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తీరువా చెల్లిస్తారు. నీటి శిస్తు ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీలకు ఐదుశాతం 80 శాతం నిధులను మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. గతంలో సాగునీటి సంఘాలు ఉండేవి. వీటికి ఎన్నికలు జరగకపోవడంతో సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించారు. ప్రాజెక్టు కమిటీ బాధ్యతలను ఎస్సీకి, డిస్ట్రిబ్యూటరీ కమిటీల బాధ్యతలను ఈఈలకు, నీటి సంఘాల బాధ్యతలను డీఈ, జేఈలకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయా కమిటీల కాలువల నిర్వహణ పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా నీటి తీరువాకు సంబంధించిన నిధులను కాడా కమిటీల వారీగా కేటాయించాల్సి ఉంది. వసూలైన నీటి తీరువాలో 80శాతం నిధులను నీటి సంఘాలకు కేటాయించాలి. ఈ నిధుల్లో సగం మేజర్, సగం మైనర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. 10శాతం పరిపాలనకు వినియోగిస్తారు. 15శాతం నిధులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 14 శాతం నిధులను ప్రాజెక్టు కమిటీకి కేటాయించాలి. ఇలా కేటాయింపులు ఐదేళ్లుగా జరుగుతున్న దాఖలాలు లేవు. ఇలా వచ్చిన నిధులు కాడాకు చేరుతాయి. అక్కడి నుంచి నీటి సంఘాలకు దామాషా ప్రకారం కాడా నిధులు కేటాయించాలి. నిధులు చేరకపోవడంతో మరమ్మతుల నిర్వహణ విషయంలో కూడా చేతులెత్తేసింది. ఏటా సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి తీరువా ఏటా రూ.20 కోట్ల నుంచి 21 కోట్లు వస్తుందని అంచనా. రైతులు చెల్లించే నీటి తీరువాపై ఈ నిధులు ఆధారపడి ఉంటాయి. ఈ నిధులు కాడాకు చేరకుండా నేరుగా ప్రభుత్వం ఖజానాకు జమ అవుతున్నాయి. నీటి తీరువా నిధులు దారిమళ్లించడంతో కాలువల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడింది. ఏటా నీటి తీరువా నిధులు మరమ్మతులకు విడుదల చేసి ఉంటే కాలువలు ఇంత అధ్వానంగా ఉండేవి కాదని రైతులు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా నీటి తీరువా నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెల్లించిన నీటి తీరువా శిస్తు నిధులను కాలువల నిర్వహణకు ఖర్చు చేయకపోవడంపై రైతులు మండి పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధుల మాట ఎలా ఉన్నా తాము చెల్లించే నీటి తీరువా నిధులైనా కేటాయించి అత్యవసర మరమ్మతులైనా చేపట్టాలని ఏటా రైతులు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు.



కాలువ కనిపించనంతగా గుర్రపుడెక్క పెరిగిన మైనర్ కాలువ

ఎస్‌ఐ నాగశివారెడ్డి సస్పెన్షన్

- టీడీపీ సానుభూతిపరులే లక్ష్యంగా కేసులపై ఫిర్యాదు
- రెండు వారాల అనంతరం అకస్మాత్తుగా అధికారుల నిర్ణయం

బాపట్ల, మే 8 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సానుభూతిపరులే లక్ష్యంగా కేసులతో వేధిస్తున్న ఎస్‌ఐ నాగశివారెడ్డిని సస్పెన్షన్ చేశారు. ఇటీవల పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్‌ఐ నాగశివారెడ్డి టీడీపీ నేతను బూతులు తిట్టారని ఏప్రిల్ 23న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఘటనపై ఎస్పీ ఆదేశాలతో బాపట్ల డీఎస్పీని విచారణ చేపట్టి ఇచ్చిన నివేదికతో ఎస్‌ఐ నాగశివారెడ్డిపై ఎట్టకేలకు సస్పెన్షన్ వేటు పడింది. గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఎస్‌ఐని సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. బాపట్ల రూరల్ ఎస్‌ఐ రవిశంకర్‌రెడ్డిని బల్లికురవ ఎస్‌ఐగా అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.



ఆర్వో కార్యాలయం వద్ద ఎస్‌ఐ నాగశివారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏలూరి (పాత చిత్రం)

అనేక ఆరోపణలు

నాగశివారెడ్డి బల్లికురవ ఎస్‌ఐగా ఉన్నప్పుడు అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఏకంగా పోలీస్‌స్టేషన్ లోనే వైసీపీ నేత చేత సన్మానం పొందడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అదేవిధంగా టీడీపీ సానుభూతిపరుడు అనే ఒకే ఒక్క కారణంతో ఓ వృద్ధుడిపై చేయి చేసుకోవడంతో పాటు మద్యం అమ్ముతున్నారనే తప్పుడు కేసు నమోదులో కూడా ఎస్‌ఐ విమర్శలకు గురయ్యారు. ఇరువర్గాల మధ్య ఘర్షణలో టీడీపీ నేతలపై మాత్రమే హత్యాయత్నం కేసు నమోదు చేశారు. బల్లికురవ ఎస్‌ఐగా పాలకపార్టీపై స్వామి భక్తి ప్రదర్శించారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన్ను పర్చూరు మండలంలోని అన్నంబొట్లవారిపాలెం వద్ద చెక్‌పోస్టు విధులకు అటాచ్ చేశారు. అయినా ఎస్‌ఐ తీరు మారలేదు. సిబ్బంది కొరతపేరుతో వివాదాస్పదమైన ఎస్‌ఐ నాగశివారెడ్డిని నామినేషన్ల సందర్భంగా పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద బందోబస్తు డ్యూటీ వేశారు. ఇక్కడ నాగశివారెడ్డి టీడీపీ నేత లక్ష్యంగా దూషణలకు దిగిన ఘటనపై బాపట్ల డీఎస్పీ నివేదికను రెండు వారాల క్రితం ఇచ్చారు. అయితే ఎస్‌ఐపై చర్యలు తీసుకోలేదు. పైగా సదరు ఎస్‌ఐ అప్పటి నుంచి మెడికల్ లీవ్‌లో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అకస్మాత్తుగా ఆయనపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకోవడం వెనక ఎన్నికల కమిషన్ కఠిన నిర్ణయాలే కారణమని తెలుస్తోంది. ఈసీ వరుస పెట్టి పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటుండటంతో ఇక్కడి పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై హఠాత్తుగా ఎస్‌ఐ నాగశివారెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation & Ors Vs. Union of India &Anr.)

Name and address of candidate : **GOTTIPATI RAVI KUMAR, D.No :- 14-62-1, pothurajugandi, Addanki townm, Bapatla(Dt), AP-523201**

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent " here)

Name of Election : **2014 - General Election.**

*Name of Constituency : **105 - Addanki Assembly Constituency.**

I GOTTIPATI RAVI KUMAR (name of candidate). a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases:

Sl. No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	**Adl Junior Civil Judge Court, Addanki**	Crime No: 279/2023 U/s. 188, 143, 341, 290 r/w 149 IPC Dated on 16-09-2023	Under investigation	U/s 188,143,341,290 r/w 149 IPC. This is a case of unlawful assembly obstructing the public place and commits a public nuisance that was occurred on 16-09-2023 at 18.45 hrs at RTC bus stand Addanki town and Mandal and it is reported in the police station on the same day at 19.30 hrs by the complainant K.Vivek Kumar HC 10. 73 of Addanki PS and reported that in view of TDP party sympathizers give slogans gainst the government and conducting rally about the TDP party state president Sri. Nara Chandra Babu Naidu arrested at Nadhyala in skill development case and sent him to Judicial remand in Rajahmundry central jail on 16-09-2023. Due to that TDP party sympathizers were gathering came across that place. They have obstructed the road and disruption of public transport at that place Gottipati Ravi Kumar, MLA, Addanki (A 1) and 24 others were gathering across the place. Without any permission they are trying to conduct a rally then the complainant lodged a report for taking necessary action.
2.	**III[rd] ADDL Junior Civil Judge Court, Ongole**	Cr.No: 651/2023 Ongole Taluka, PS dated : 12-09-2023	Under Investigation	u/s 341 ,353 r/w 149 IPC occurred on 12-09-2023 at20.00 hrs at Brindavan Function Hall, Ongole and reported in the PS on 12-09-2023 at 23.30 hrs by complainant K. Ankamma SI of Ongole Taluka PS and his staff doing duty at that time Gottipati Ravi Kumar, MLA, Addanki (A 1)and 44 others belongs to TDP organized a meeting of activists and held an unauthorized rally, obstructing the traffic and use criminal force to the complainant from discharge of his duty with common object.
3.	**Adl junior Civil Judge Court, Addanki**	Cr.No : 274/2023, CC.no: 814/2003 28-12-2023	Summons stage	U/s 341 ,143, 290, r/W 149 IPC. Occurred on 11-09-2023 at 10.00 hrs at bungalow road, Addanki town. The TDP leader Ex-CM Sri Nara Chandrababu Naidu garu arrested by CID Police in Skill Development Case. The TDP announced state wide Dharna program. The accused (A1) Gottipati Ravi kum.ar and eight other members to prevent and toward incidents while they were conducting dharna at bungalow road. The Addanki police registered a case in crime no: 27 4/2023 dated: 11-09- 2023.
4.	**Addl Junior Civil Judge Gannavaram**	Crime No : 469/2023 dated: 09-09-2023	Under Investigation Ion Pending	u/s 151 cr.P.C occurred on 09.09.2023 at 16.00 hrs at Savarigudem Junction Kesarapalli Village Gannavaram Mandal and reported on 09.09.2023 at 16.30 hrs by the Complainant Sri E. Sathyanarayana SI of Police Gannavaram PS he was conducted patrolling along with his staff at Savarigudem Junction as per the instructions of the superior officers in view to prevent the commission to Cognizable offences the MLAs of TDP followed by the arrest of their leader and former chief Minister of AP Sri. N. Chandra Babu Naidu at Nadhyala District. There is a possibility of blocking the roads and create any cognizable offence while they agitate against the arrest of their leaders Gottipati Ravi Kumar, MLA, Addanki shown as A3 and others who were the MLAs of TDP Party who were paling to protest the arrest of their leader. Then as preventive measure he has taken them in to custody and arrested them u/s 151 CR.P.C and the Case is under investigation.
5.	**III[rd] Adl Junior Civil Court, Ongole**	Crime No : 863/2021 dated : 11-11-2021	Under Investigation	u/s 143,341,269,270,188 r/w 149 IPC section 3 of APEDCRA 2020, sectionion 32of AP Police Act. Occurred on 11.11 .2021 at 20.15 hrs at Maddiralapadu village NG Padu Mandal and reported in the PS on 11 .11 .2021 at 21.00 hrs by the complainants Sri. S V Ravindra Reddy SI of police Ongole Taluka PS wherein he attending bundobust on the event of Nyayastanam to Devastanam Mahapadayatra, Amaravathi JAC and noted the accused Gottipati Ravi Kumar, MLA, Addanki shown as A6 and others violated the conditions imposed by the Hon'ble High Court of AP, DGP of AP and organized rally and gathered around two thousand people as against permeation strength of 157 members caused abstraction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID - 19 disease and further violated AP Police act rules and on that the complainant drafted police proceedings to the occurrence. Case is under investigation.
6.	**III[rd] Addl Junior Civil Judge Court, Ongole**	Crime No: 864/2021 Talika PS, Ongole Dated :11-11-2021	Under investigation	U/S 143,341 ,269,270,188 r/w 149 IPC section 3 of APEDCRA 2020, section 32of AP Police Act occurred on 11 .11 .2021 at 21.15 hrs at NTR Statue Center, Throvagunta Village, Ongole Mandal and reported in the PS on 11 .11.2021 at 22.00 hrs by the complainant Sri S V Ravindra Reddy SI of Police Ongole Ta luka PS wherein he attending bundobust on the event of Nyayastanam to Devastanam Maha Padayatra Amaravathi JAC and noted the accused Gottipati Ravi Kumar, MLA, Addanki shown as accused (A6) and others violated the conditions imposed by the Hon'ble High Court of AP, DGP of AP and organized rally and gathered around two thousand people as against permeation strength of 157 members caused abstraction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID - 19 disease and further violated AP Police act rules and on that the complainant drafted police proceedings to the occurrence. Case is under Investigation.
7.	**Spl Excaise magistrat Court, Ongole**	224/2021 NG Padu PS Dated 10-11-2021	This case was Charged on 13-01-2024 and awaited CC no.	u/s 341,269,270,290 R/W149 IPC 32 PA-1861 This is a case of violation of model code of conduct MPTC local body elections that occurred on 10-11-2021 2021 at 15.30 hrs near Ommevaram cross road and reported on the same cross road and reported on the same day at 23.30 hrs by the complainant M.Anajali, returning officer, MPDO of NG Padu Mandal. Gottipati Ravi Kumar, MLA, Addanki shown as accused A 1 and 5 others who are participating in Padayatra Nyayasthanam to Devastanam and wrongfully restrained, model code of conduct area in Ommevaram cross road, whoever negligently to spread infection of disease dangerous to human life and stopped the traffic and create public nuisance with an unlawful assembly and conducting a meeting along with their party flags and slogans, did not take any COVID precautions at Rani Gangaiah cold storage and disobeying orders and violating the conditions of any license granted by the concerned authorities. Later the complainant came to PS and gave report necessary action. After proper investigation on 21-12- 2023, 41 (A), CRPC notice served to the accused and case was charged on 13-01-2024 and awaited CC no.
8.	**Addl Junior Civil Judge Court Mangalagiri**	Crime No. 924/2021 dated. 17-09-2021	Under Investigation	U/s 143,341,188,269,270 r/w 149 IPC of Tadepalli PS. occurred on 17.09.2021 at 18.00 hrs at DGPOffice Tadepalli and reported on the same day at 19.30 hrs by the complainant Sri. Bussa Madhusudhana Rao ASI Tadepalli in which he is working in Police head quarters, when he is on duty TDPparty people Devineni Uma and others Gottipati Ravi Kumar shown as accused A8 and others came to the main gate and tried to enter in to DGP Office without any permission sat in front of the gate and givenslogans against DGP sir and against government and violated the promulgated orders of government and violated COVID rules.
9.	**Special Court Judge Per Trail Of Cases relating to MPs and MLAs at Vijayawada**	Cr.No: 88/2015 CC No.8/2016 AMM Court Addanki Dated 02-01-2016 same was later transferred Special Court Judge Per Trail Of Cases relating to MPs and MLAs at Vijayawada and renumbered as CC no: 69/2018	The CC is Posted Arguments call on 28-03-2024	U/s 143,341, 188 r/w 149 IPC, Dated: 12-10-2015 at 11:30 am hrs YSRCP, Addanki MLA Gottipati Ravi kumar MLA, Kakani Govardhan and MLA P.Anil Kumar Yadav were done rasta Rocco at NH16 at Tammavaram Junction and caused inconvenience to public and public transport vehicles.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election of Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency

Sd/- **GOTTIPATI RAVI KUMAR,**

MLA Contesting candidate, 105- Addanki Assembly Constituency (AP)

కొరిశపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

మేదరమెట్ల, మే 8 : సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ పూర్తి నిర్లక్ష్యం వహించిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించి పనులు పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రాచపూడి, కొరిశపాడులో రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు కొండెక్కి కూర్చున్నాయన్నారు. దీంతో పేదలు నిరుపేదలుగా మారారన్నారు. పేదలను ధనికులను చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని అన్నారు.

తిమ్మనపాలెంకు చెందిన దాసరి అంజయ్య, ఆదెయ్య, తాటిపర్తి అశోక్, పాలపర్తి మోషే, ఏసోబు, అన్నంగి జాలయ్య, ఆరె ప్రసాద్, సాధినేని కృష్ణ, ఆరె ప్రసాద్, పవన్‌బాబు, విజయ, ఉప్పుటూరి జగదీష్, చెరుకూరి నరేంద్ర, తురకపల్లి రాజేష్, సుబ్బారావు తదితరులు బుధవారం ముప్పవరం వద్ద టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.



కొరిశపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

నిరుద్యోగులకు అన్యాయం

మామిళ్లపల్లిలో హర్షవర్ధన్ ప్రచారం

సంతమాగులూరు, మే 8 : కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా వైసీపీ నిరుద్యోగులను తీరని అన్యాయం చేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ హర్షవర్ధన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. అన్నివర్గాల పేదల బతుకుల్లో వెలుగు నింపాలన్న లక్ష్యంతో చంద్రబాబు పథకాలను రూపొందించారన్నారు. పథకాలను చూసి ఓర్వలేని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి మాయ మాటలు నమ్మవద్దని కోరారు. గత ఎన్నికల్లో మాటిచ్చి మడమ తిప్పిన జగన్‌రెడ్డిని ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. నవరత్నాల పేరుతో నయవంచనకు గురిచేశారన్నారు. ప్రతి పథకం మాటున ప్రజల నుంచే భారీ ఎత్తున డబ్బులు గుంజేశారన్నారు. నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు, గ్యాస్, ఇళ్లు, స్థలాలపై పన్నులు, చివరకు చెత్త పన్నులతో పేదల నడ్డివిరిచారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకం, రౌడీయిజం, అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి అనే మాటే లేదన్నారు. ప్రజలు సంతోషాన్ని కోల్పోయారన్నారు. ఎక్కడ చూసినా ఏదో ఒక గొడవలు, దాడులతో ప్రజలను భయోందోళనకు గురిచేయడమే వైసీపీ నేతలు పనిగాపెట్టుకున్నారన్నారు. ఉద్యోగాలు రాక 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి వెల్లడించారని ఇది వైసీపీ చేతగాని పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రం కోసం, మీ పిల్లల భవిష్యత్ కోసం కూటమిని అధికారంలోకి తీసుకురావాలని హర్షవర్ధన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాలతో మేలు

ఇంటింటి ప్రచారంలో గొట్టిపాటి ఝాన్సీ

పంగులూరు, మే 8 : మహిళా శక్తి పథకాలతో పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సతీ మణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్య ర్థిగా గొట్టిపాటిని, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని జాగర్లమూడి వారిపాలెం గ్రామంలో ఝాన్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు కునే ఆడబిడ్డలకు రూ.15వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 సాయం అందజేస్తార న్నారు. ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం, నిరుద్యోగులకు రూ.3వేల భృతి, రూ.4వేల పింఛన్, రైతులకు రూ.20వేల పెట్టుబడి సాయం ఇలా అనేక పథకాలవల్ల అన్నివర్గాల పేదలు ఆర్థికంగా బలపడతారని ఝాన్సీ తెలిపారు. కూటమి అభ్య ర్థులను ఆశీర్వదిం చి చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని ఝాన్సీ కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జన సేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మామిళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్.. జాగర్లమూడిపాలెంలో ఝాన్సీ ప్రచారం

జగన్‌రెడ్డి నాటకాలను ప్రజలు నమ్మరు

టీడీపీ కూటమి

ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 8 : జగన్‌రెడ్డి కపట నాటకాలను ప్రజలు ఇక నమ్మరని, వైసీపీలో అరాచకాలను అందరూ ఈసడించుకుంటున్నారని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. టీడీపీ కూటమిని గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి-సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్లలాంటివన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానని కొండయ్య హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి కొండయ్య, తన మేనల్లుడు సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ, టీడీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబుతో కలసి రోడ్డుషో నిర్వహించారు. ముందుగా కారంచేడు గేటు సెంటర్లోని డాక్టర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కొండయ్య మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు ఉద్దేశమన్నారు. జగన్‌రెడ్డి ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో పదింతలు లాక్కున్నారని పలు అంశాలను కొండయ్య ఉదహరించారు. నిత్యావసరాల ధరలతో మూడుపూటలా తినలేని పరిస్థితి నెలకొందన్నారు. అన్ని సమస్యలకూ ఒక్కటే పరిష్కారం..అంది చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమని అన్నారు. 13వ తేదీ సోమవారం సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను (కొండయ్య), ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కొండయ్య విజ్ఞప్తి చేశారు. సినీ హీరో నిఖిల్ మాట్లాడుతూ మామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంచి, చెడులను ఆలోచించి చైతన్యవంతంగా ముందగుడు వేస్తే భవిష్యత్ తరాలకు మంచి నాయకత్వాన్ని అందించినవారవుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్టువారిపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కొండయ్య కుమార్తె శివనారాయణదేవి కూటమి శ్రేణులతో కలసి ఇంటి, ఇంటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌పై కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి కొండయ్యను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్‌షోలో పాల్గొన్న కొండయ్య, హీరో నిఖిల్

పోలింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం

- ప్రతి ఓటూ కీలకమే
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 8 : ఎన్నికల పోరులో చివరిదశకు వచ్చాం. కౌంట్ డౌన్ మొదలైంది. గెలుపు మనదే. అయినా అశ్రద్ధ వద్దు. మెజార్టీ తగ్గకుండా ఉండేందుకు ప్రతి ఓటు కీలకమే. కూటమి నాయకులు, శ్రేణులు ఓటర్లు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసేవరకు అవసరమైన కార్యాచరణపై ప్రత్యేక దృష్టి సారించాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఈపురుపాలెంలో ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి బాయ్స్ హైస్కూల్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వంపై వ్యతిరేకత అనూహ్యంగా ఉందన్నారు. వైసీపీని సాగనంపేందుకు ప్రతి ఒక్కరు ఎన్నిక రోజు కోసం ఎదురు చూస్తుండటం అందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కొండయ్య కోరారు. అందుకు రోడ్డులో సానుకూలస్పందన వచ్చింది. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌తో ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈపురుపాలెంలో రోడ్డుషోలో మాట్లాడుతున్న కొండయ్య

ఆంజనేయ స్వామికి అరటి పండ్ల పూజ



అద్దంకి, మే 8 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమవాస్య సందర్భంగా బుధవారం అరటిపండ్లతో వైభవంగా పూజను నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం, అభిషేకం నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు 11 ఆవృత్తములుగా స్వామి వారికి అరటిపండ్ల పూజ నిర్వహించారు. ఉభయ దాతలుగా గుంటూరుకు చెందిన న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ నిర్వహకులు పొనకాల శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

చీరాలటౌన్, మే 8 : అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు టూటౌన్ సీఐ సోమశేఖర్ అన్నారు. బుధవారం కొత్తపేట, ప్రసాద్‌నగర్, మూడు రోడ్ల జంక్షన్, శ్రీనివాస్ నగర్, పేరాల ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. స్టేషన్ సిబ్బంది, బీఎస్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

టీడీపీతోనే దళితుల అభివృద్ధి

దళిత మహాసభ నేత పలతోటి



మాట్లాడుతున్న దళిత నాయకులు

పర్చూరు, మే 8 : దళితుల అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఏపీ దళిత మహాసభ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పలతోటి ఆంజనేయ ప్రసాద్ అన్నారు. దళిత మహాసభ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు జూపూడి మార్క్ ఆధ్వర్యంలో నాగులపాలెం చర్చిలో పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో దళిత క్రిస్టియన్‌లు అభివృద్ధి చెందాలంటే టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావును, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించుకోవాలన్నారు. కూటమి వస్తే చర్చిలు కూలుస్తారని, ముస్లింల రిజర్వేషన్‌ను ఎత్తేస్తారని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. ముస్లిం, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు ఐక్యతతో కూటమికి పట్టంగట్టాలని ఆంజనేయప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దళిత మహాసభ కారంచేడు మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ బుజ్జి, చిన్నగంజాం మండల అధ్యక్షుడు మొలతోటి జయప్రకాష్, పాస్టర్లు పాల్గొన్నారు.

పేదలకు అండగా సూపర్‌సిక్స్ పథకాలు

చినగంజాం, మే 8 : టీడీపీ కూటమి మేనిఫెస్టో పథకాలు ప్రజలకు అండగా ఉంటాయని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య అన్నారు. మండలంలోని గొనసపూడి, కొత్తపాలెం, మున్నంవారిపాలెం గ్రామాల్లో కూటమి నాయకులు బుధవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీ చేసి, పథకాలపై అవగాహన కల్పించారు. 13న జరిగే పోలింగ్‌లో టీడీపీ కూటమి ఎమ్మెల్యేగా ఏలూరిని, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. గొనసపూడిలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లులో కూటమి నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం జగడాలపేటలో ఏలూరి సాంబశివరావుని గెలిపించాలని మహిళలు,యువత ప్రచారం చేసారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, డాక్టర్ శ్యాంసుందర్, పాలేరు రామకృష్ణ, వీరగంధం ఆంజనేయులు, అంకమ్మచౌదరి, అనంతలక్ష్మి, బిందు మాధవీ, మాధవీలత పాల్గొన్నారు.

ఏలూరి వెంట నడిచిన మహిళలు

నూతలపాడు (పర్చూరు) : పర్చూరు మండలం నూతలపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మహిళలు భారీగా తరలివచ్చి మద్దతుగా నిలిచారు. బుధవారం పర్చూరు మండలం నూతలపాడులో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలు, యు వకులు, వృద్ధులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఏలూరి వెంట నడిచారు. దీంతో వీధులు జనసంద్రంగా మారారు. అనంతరం ఏలూరి చర్చిలు, మసీదులు, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విజేయ్‌కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఏలూరి ర్యాలీలో పాల్గొన్న మహిళలు

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

Name and address of Candidate : **ATLA CHINA VENKATA REDDY S/o. ATLA RAMI REDDY, R/o. Door No. 3-32-715, Flat No.203, Lakshmi Abode, Mahalakshmi Nagar, 13th lane, Pedda Cheruvu, Narasaraopet, Palnadu (Dt), 522601, Andhra Pradesh State**

Name of political party : **INDEPENDENT**

(Independent candidates should write "Independent " here)

Name of Election : **2024 GENERAL ELECTION TO ANDHRA PRADESH LEGESLATIVE ASSEMBLY**

Name of Constituency : **105 - ADDANKI ASSEMBLY CONSTITUENCY**

I, ALLA CHINA VENKATA REDDY (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedens:

Sl. No.	Pending Criminal Cases			Details about cases on convicting for criminal offences	
	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & Date(s) of order(S)	Description of offence(s) & punishment imposed
1.	VII ADDL. District & Sessions Judge Ongole.	SC No. 379/2016 on the file of VII ADDL. Judge District & Sessions Judge Ongole and for Arguments	U/S 147, 148, 448, 302, r/w 149 of IPC The allegations as per the charged sheet on 10-04-2015 about 19:30 hrs. when the deceased sat infront of his house on cot the candidate along with other accused armed with deadly weapons formed into a unlawful assembly with a common intention to kill the deceased entered into his house and hacked the deceased and in that incident he died	Not Applicable	Not Applicable

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election of Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency

Sd/- **ATLA CHINA VENKATAREDDY**

MLA Contesting candidate, 105- Addanki Assembly Constituency (AP)



మాట్లాడుతున్న వీరాంజనేయులు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

● కొండయ్యకు మద్దతు తెలిపిన పంచాయతీ పరిషత్ నేతలు

చీరాల, మే 8 : రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే.. అమరావతి రాజధాని కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును సీఎంగా చేయాలని అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు అన్నారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం పరిషత్ ముఖ్యబాధ్యులు టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్యను కలిసి తమ మద్దతు తెలిపారు. కొండయ్య గెలుపునకు పరిషత్ పరంగా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం అందిస్తున్న నిధులను రాష్ట్రంలో ఎలా ఇతర అవసరాలకు మళ్లిస్తూ సీఎం జగన్ చేస్తున్న అరాచకాన్ని వివరించారు. రాష్ట్రం అధోగతి పాలైందని ధ్వజమెత్తారు. కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలన్నారు. అందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ పరిషత్ రాష్ట్ర విభాగ ముఖ్యులు పాల్గొన్నారు.

161 సీట్లతో కూటమి గెలుస్తోంది

● ఎమ్మెల్సీ అనూరాధ

చీరాల, మే 8 : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 161 సీట్లుతో కూటమి గెలుస్తోందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ సొంత చెల్లెలు షర్మిల వైసీపీకి ఓట్లు వేయవద్దని చెప్తున్నారన్నారు. గొడ్డలి దాడిపై కనిపించని చర్యలను షర్మిలరెడ్డి ఎండగడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని వారు దేశం వదలి పారిపోయేందుకు సిద్ధపడుతున్నారని, వారి పాస్‌పోర్టులను సీజ్ చేయాలని షర్మిల కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంట్లో వాళ్లకే న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తారని అనూరాధ ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో ప్రజల సొమ్ము భక్షించేందుకు సమాయత్తమయ్యారని దుయ్యబట్టారు. ఎన్నికలో కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.



ద్రోణాదులలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు

కూటమి అభ్యర్థులకు మద్దతుగా

నాయీబ్రాహ్మణుల ప్రచారం

చినగంజాం, మే 8 : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు చినగంజాం మండల నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కూటమి అభ్యర్థుల తరుపున బుధవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వరపర్ల, జొన్నతాళి, ద్రోణాదుల గ్రామాల్లోని నాయీబ్రాహ్మణ కుటుంబాల ఇంటింటికీ, హెయిర్ కటింగ్ షాపుల వద్దకు వెళ్లి బ్యాలెట్ నమూనా చూపిస్తూ నాయకులు ఓట్లను అభ్యర్థించారు. ద్రోణాదుల అంకమ్మతల్లి దేవస్థానంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మాచవరపు రామాంజనేయులు, మాచవరపు లక్ష్మయ్య, మార్దూరి రామాంజనేయులు, ఎం.ఆంజనేయులు, కృష్ణ, ఉప్పుగుండూరు రామారావు పాల్గొన్నారు.

నోడల్ అధికారిని తప్పించాలి

ఎస్ఈసీ, డీఈసీకి ఎమ్మెల్యే ఫిర్యాదు

కొండపి, మే8: కోడ్‌ఆఫ్ కాండక్టును ఉల్లంఘించిన పొన్నలూరు తహసీల్దార్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సుధాకరరావును ఎన్నికల విధుల నుంచి తప్పించాలని కొండపి ఎమ్మెల్యే, కొండపి నియోజకవర్గ కూటమి బలపరుస్తున్న టీడీపీ అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బుధవారం రాష్ట్ర ఎన్నికల అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. 'మంత్రి సేవలో ఆర్వో' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న పొన్నలూరు తహసీల్దార్ వైఖరిపై వార్త ప్రచురితమైన విషయం విదితమే. కాగా ఇదేవిషయాన్ని ఎమ్మెల్యే పత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగ్‌లను జత చేసి ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికల విధుల నుంచి సుధాకర్‌రావును తప్పించాలని, లేకుంటే పోలింగ్ నిష్పక్షపాతంగా జరిగే పరిస్థితి లేదని స్వామి ఫిర్యాదులో పేర్కొన్నారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ. 300

టంగుటూరు, మే 8 : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో బుధవారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ. 300ను తాకింది. టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం రైతుల 1,091 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వేలంలో 1,031 బేళ్ల కొనుగోలు కాగా, మిగిలిన 60 బేళ్ల వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.300 కాగా కనిష్ఠ ధర రూ.205 సరాసరి ధర కిలోకు రూ. 258.68 రైతులకు లభించింది. పొగాకు కొనుగోళ్లలో 17 కంపెనీల బయ్యర్లు పాల్గొన్నారు.

రేపు చీరాలలో 2కే రన్

చీరాల, మే 8 : టీడీపీ కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం చీరాల పోలేరమ్మ గుడి వద్ద నుంచి స్థానిక గడియార స్తంభం సెంటర్ వరకు ఉదయం 10 గంటలకు 2కె రన్ కార్యక్రమం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ (టీపీడబ్ల్యు) నిర్వహిస్తున్నారని, అందులో తాను పాల్గొంటున్నట్లు సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ బుధవారం తెలిపారు. ఈ నెల 13వ తేదీ జరిగే పోలింగ్‌లో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గు ర్తుపై ఓట్లు వేయాలని, అందుకు అందరిని జాగృతం చేసేందుకు 2కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనతో పాటు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద ఆపిన వాహనాలు

మార్టూరు, మే 8 : విజయవాడలో జరిగిన ప్రధాన మంత్రి మోదీ సభ దృష్ట్యా విజయవాడ, గుంటూరులో ట్రాఫిక్‌కు అవరోధం ఏర్పడుతున్న దంటూ బుధవారం సాయంత్రం జాతీయ రహదారిపై గుంటూరు వైపు వెళ్లే రోడ్‌లో భారీ వాహనాలను మార్టూరు సమీపంలో పోలీసులు నిలిపి వేశారు. సాయంత్రం 6 గంటల నుంచి గుంటూరు వైపు వెళ్లకుండా వాహనాలను ఆపివేసి రాజుపాలెం రెస్ట్ ఏరియాకు తరలించారు. దాదాపుగా రాత్రి 9 గంటల వరకు పోలీసులు వాహనాలను నిలిపి వేసినట్లు తెలిసింది. ఏఎస్‌ఐ లు బాషా, సైదాలు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను నిలిపి వేశారు.

గ్రామాలలో మార్చ్‌ఫాస్ట్

ఈనెల 13వ తేదీన ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్‌వీ రాజశేఖర్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం రాత్రి మండలంలోని డేగరమూడి, రాజుపాలెం, గ్రామాలలో భద్రతా దళాలతో పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఉన్నట్లు చెప్పారు. రాత్రి మార్టూరు సెంటర్లో భద్రతా దళాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

అధికారం వర్సెస్ అభిమానం

నాడు వ్యాపార సంస్థలపై దాడి..
నేడు ఓటుకు నోటు
అద్దంకిలో అధికార రాజకీయం
గొట్టిపాటికి ప్రజాభిమానం

అద్దంకిలో అధికారం, డబ్బే పెట్టుబడిగా అధికార వైసీపీ విజయం కోసం నానా తంటాలు పడుతోంది. మరోవైపు రాజకీయ నిబద్ధత ప్రజాభిమానమే పెట్టుబడిగా టీడీపీ కూటమి అభ్యర్థి ముందుకు సాగుతున్నారు. దీంతో అద్దంకి అసెంబ్లీ రాజకీయం రసవత్తరంగా మారింది. నాలుగున్నర సంవత్సరాలు జరిగిన పరిణామాలు అందుకు దర్పణం పడుతున్నాయి. బలమైన అభ్యర్థిని గెలవడం ద్వారా అద్దంకిని చేజిక్కించుకోవాలనే వైసీపీ ప్రయత్నాలు వికటిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. తాజా పరిణామాలను పరిశీలిస్తే అధికార పార్టీ అరాచక రాజకీయాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధమైన వాతావరణం స్పష్టంగా కనిపిస్తుంది.



గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన తిమ్మనపాలెం వైసీపీ వాసులు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి బలమైన నియోజకవర్గంలో ఒకటిగా అద్దంకి నిలిచింది. 1983-85, 1994-99 ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధించింది. కాంగ్రెస్ పవనాలు వీచినా 1989లో మాత్రమే కాంగ్రెస్ గెలుపొందింది. మరోసారి కాంగ్రెస్ పవనాలు వీచినా 2004 ఎన్నికల్లో కూడా టీడీపీకే అక్కడి ప్రజలు పట్టంగట్టారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మార్టూరు నియోజకవర్గం రద్దు కాగా, అందులోని కీలకమైన సంతమాగులూరు, బల్లికురవ మండలాలు కలిపి సరికొత్త అద్దంకి నియోజకవర్గం ఏర్పడింది. అప్పటికే మార్టూరులో 2004లో గెలుపొంది, వ్యక్తిగత ప్రజాభిమానం చూరగొన్న గొట్టిపాటి రవికుమార్‌ను 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అద్దంకి నుంచి బరిలో దింపింది. ఆ ఎన్నికల్లో ఆ తర్వాత 2014 ఆ రెండు ఎన్నికల్లోను గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించారు. ఆ రెండు ఎన్నికల్లో రవికుమార్‌కు ప్రజాభిమానం తోడై టీడీపీ ఓటమి చవిచూసింది. అనూహ్యంగా 2015లో రవికుమార్ వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో పూర్తి స్థాయిలో జగన్ పవనాలు వీచినా టీడీపీ అభ్యర్థిగా రవికుమార్ 12 వేలకు పైగా ఆధిక్యతతో గెలుపొందారు. 2015-16లో వైసీపీ నుంచి టీడీపీలో మారిన రాష్ట్రంలోని 23మంది ఎమ్మెల్యేలలో గత ఎన్నికల్లో 22మంది ఓడిపోగా ఒక్క రవికుమార్ మాత్రమే టీడీపీ తరుపున విజయం సాధించారు. దీంతో నియోజకవర్గంలో రవికుమార్‌కు వ్యక్తిగత ప్రజాభిమానం ఉన్న విషయం నిరూపితమైంది. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరక్కముందు నుంచే జగన్ అద్దంకిపై దృష్టి సారించారు. తొలుత ఆయన మంత్రివర్గంలోని కొందరు జోక్యం చేసుకొని రవికుమార్‌ను తిరిగి వైసీపీలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పదేపదే పార్టీలు మారడం కుదరదని రవికుమార్ టీడీపీ వైపు నిలబడ్డారు. వెంటనే వ్యూహం మార్చిన వైసీపీ రవికుమార్ ఆర్థిక లావాదేవీలు దెబ్బతీసేందుకు సిద్ధమైంది. రాజకీయాల్లోకి రాకముందు నుంచే గ్రానైట్ వ్యాపార రంగంలో ఉన్న గొట్టిపాటి వ్యాపార సంస్థలపై దాడికి గురిపెట్టారు. బల్లికురవ ప్రాంతంలో ఆయన గ్రానైట్ క్వారీల్లో అక్రమాలు జరిగాయంటూ రూ.288 కోట్ల జరిమాన విధించారు. అప్పటికీ రవికుమార్ పార్టీ మారేందుకు సిద్ధం కాకపోగా న్యాయపోరాటానికి దిగడంతో కక్ష కట్టారు. రవికుమార్‌కు, ఆయన కుటుంబసభ్యుల ద్వారా ఆయన భాగస్వామ్యం సభ్యుల ద్వారా నడుస్తున్న 11 గ్రానైట్ క్వారీలను మూయించారు. కొద్ది నెలలకే చిలకలూరిపేటకు సమీపంలో ఉన్న ఆయన గ్రానైట్ ఫ్యాక్టరీలపై మైనింగ్‌తో పాటు వివిధ శాఖల అధికారుల దాడులు చేశారు. వారం పది రోజుల వ్యవధిలోనే ఫ్యాక్టరీలు కూడా మూతబడ్డాయి. తర్వాత రవికుమార్ కింది కోర్టులో గెలిస్తే హైకోర్టుకు వెళ్లగా అక్కడా గెలిచి వ్యాపార సంస్థలను ప్రారంభించే ప్రయత్నం చేశారు. అప్పుడు మరో కారణం చూపి నోటీసులు ఇవ్వడం లాంటి చర్యలకు వైసీపీ పాల్పడింది. ఇలా మొత్తంగా నాలుగేళ్లుగా గొట్టిపాటి గ్రానైట్ సంస్థలు మూతపడి ఉన్నాయి. దీంతో ఆయన ఆదాయం భారీగా పడిపోయింది. అయినా రాజకీయంగా వెనక్కి తగ్గకుండా టీడీపీలో ముందుకు సాగుతూ రవికుమార్ అద్దంకి నియోజకవర్గ ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నారు.

వ్యూహం మార్చిన వైసీపీ

ఇక ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో రవికుమార్‌ను దెబ్బతీసి అద్దంకిలో పాగా వేయాలని అధికార వైసీపీ కొత్త వ్యూహాన్ని ఎంచుకుంది. నియోజకవర్గంలో మొదట కుల సామాజిక పరమైన ఎత్తుగడకు దిగింది.. నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉండడం రవికుమార్ అదే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో ఆ ఓటర్లలో టీడీపీకి ఆధిక్యత ఉందని భావించి అదే సామాజికవర్గానికి చెందిన వైసీపీ ఇన్‌చార్జిగా ఉన్న కృష్ణచైతన్యను తప్పించింది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన హనిమిరెడ్డిని రంగంలోకి తెచ్చింది. అగ్రవర్ణాలకు చెందిన రెడ్డి సామాజిక ఓటర్లతో పాటు వైసీపీకి పూర్తిగా అండగా ఉంటాయని భావిస్తున్న దళిత, ముస్లిం మైనార్టీ తదితర ఓటర్లను కూడ గట్టి గెలుపొందాలని భావించింది. అందు కోసమే కృష్ణచైతన్యను తప్పిస్తున్నట్లు జగన్ నేరుగా వారికే చెప్పారు.

అయితే ఈ సామాజిక వర్గాల చిచ్చు రాజకీయం ఆ పార్టీకి కలిసి రాలేదు. స్థానికేతరుడైన హనిమిరెడ్డిని రంగంలోకి దింపడమే ఆ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. పైగా రెడ్డి సామాజికవర్గానికి చెంది కింది స్థాయిలో బలమైన నాయకులుగా ఉన్న పలువురు రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిపోయారు. అటు సంతమాగులూరు ఇటు పంగులూరు మండలాల్లో మండల, కొన్ని గ్రామాల స్థాయిలో కీలకంగా వ్యవహరించే రెడ్డి సామాజికం వారు టీడీపీలో చేరారు. ఇక వైసీపీ కులరాజకీయాలను గుర్తించిన ఆ పార్టీలోని కమ్మ సామాజికవర్గానికి చెందిన వారితో పాటు ముస్లిం మైనార్టీ, బలహీన వర్గాలకు చెందిన వారు పోలోమంటూ టీడీపీలో చేరారు. అనాదిగా మాజీ ఎమ్మెల్యే గరటయ్యకు ఉన్న అనుచరగణం ఆయనతో పాటు టీడీపీలో చేరి రవికుమార్‌కు మద్దతుగా పనిచేయడం ప్రారంభించారు. జనసేన టీడీపీతో కలవడం కూడా కలిసి వచ్చింది. ఏల్చూరు లాంటి కీలక గ్రామంలో కాపు సామాజికవర్గానికి చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో టీడీపీకి జై కొట్టారు. 2009 తర్వాత నుంచి రవికుమార్‌తో కలిసి ఉన్న ఆయా గ్రామాల దళిత సామాజికవర్గం వారు చెక్కుచెదరలేదు. పూర్తిగా గ్రామ సీమలకు నిలయమైన నియోజకవర్గం కావడంతో ఆయా గ్రామాల రైతులు, రైతు కూలీల మధ్య ఉన్న ఐక్యత, కొన్ని సామాజిక వర్గాల ప్రజలు రవితో నడుస్తున్నారు. దీంతో వైసీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం తెచ్చేందుకు సిద్ధం సభ పేరుతో జగన్ అక్కడ కార్యక్రమాన్ని నిర్వహించి కేడర్‌ను ఉత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయినా సమీకరణలో ఆశించిన ఫలితం కనపడలేదు. ఇటు వైపు రవికుమార్ పార్టీలో పాత, కొత్త వారిని సమన్వయం చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు. దొంగ ఓట్లు బయట జిల్లా వ్యక్తులు కూడా నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్పించే ప్రయత్నం జరిగింది. దాన్ని ఎన్నికల కమిషన్ ద్వారా అడ్డుకోగలిగారు. ఇక పోలీసులు ద్వారా వేధింపులు పర్వాన్ని నడిపారు. టికెట్ ఇవ్వకపోవడంతో వైసీపీని వీడి టీడీపీలో చేరిన కృష్ణచైతన్య గ్రానైట్ క్వారీలపై దాడులు చేయించి మూయించారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత ప్రచారం ప్రారంభమయ్యాక సామదామ దండోపాయాలతో టీడీపీ నాయకులను బెదిరించే ప్రయత్నాలు చేశారు. టీడీపీ నేతల ఇళ్లల్లో డబ్బులు ఉన్నాయంటూ పోలీసుల దాడులు చేయించి వారిని భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేశారు ఇన్ని చేసినా టీడీపీ కూటమి ప్రచారం ఏ మాత్రం తగ్గలేదు. చాపకింద నీరులా ప్రచారాన్ని సాగించారు. అగ్ర నేతలను రప్పించి ఆర్భాటంగా ప్రచారాలు చేయకుండా ఊరూవాడా తిరుగుతూ ప్రతి ఓటర్‌నూ కలిసే ప్రయత్నం చేశారు.

ఓటు రేటు పెంచిన వైనం

క్లైమాక్స్‌లో భారీ ప్రలోభాలకు వైసీపీ తెరతీసింది. ఒక వైపు ఇళ్ల స్థలాలకు పొలాలు కొనిస్తామంటూ, గుడులు, బడులకు దానాలు చేస్తామంటూ మూకుమ్మడి ఓట్లకు ప్రయత్నాలు చేశారు. బల్లికురవ మండలంలో టీడీపీకి చెందిన 150 దళిత ఓటర్లకు విలువైన భూమి కొనిస్తామంటూ లొంగ దీసుకునే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఓట్ల కొనుగోలుకు రేటు పెంచారు. ఉద్యోగుల ఓటుకు రూ.5వేల ప్రకారం పంపిణీ చేశారు. టీడీపీ పక్షాన అడిగిన వారికి రూ.2వేలు ప్రకారం ఇచ్చి చేతులు దులుపుకుపోగా అడిగినా అడక్కపోయినా రూ.5వేల ప్రకారం పంచారు. తాజాగా ఓటుకు రూ.3వేలు ప్రకారం డబ్బు పంపిణీకి శ్రీకారం పలికారు. గ్రామాల్లో టీడీపీ మద్దతుదారులు ఆ స్థాయిలో పోటీకి ముందుకు రాకపోయినా తాము ఇంతేనంటూ ముందుకు సాగుతున్నారు. అయితే ఉద్యోగులకు రూ.5 వేలు ఇచ్చి మాకు రూ.3వేలు ఇవ్వడమేమిటని వైసీపీ శ్రేణుల్లోనే వ్యతిరేకత ప్రారంభమైంది. గ్రామాల్లో వైసీపీ నాయకులు ఓటుకు రూ.5వేలు ఇస్తేనే పంచుతామంటూ పట్టుబడుతుండడంతో వైసీపీ అభ్యర్థి అయోమయంలో పడ్డారు. ఇటు చూస్తే టీడీపీ కూటమి అభ్యర్థి రవికుమార్ గ్రామాల వారీ చాపకింద నీరులా ఈ విషయంలో తాను ఎవరికీ పోటీకాదంటూ టీడీపీ కూటమికి ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తూ చేయూత ఇస్తే ముందుకు సాగుతానన్నారు.

టీడీపీకి పూర్తి
అనుకూల వాతావరణం

రవికుమార్ ఆర్థిక లావాదేవీలు దెబ్బ కొట్టినప్పటి నుంచి చివరకు వైసీపీ అనేక కుతంత్రాలకు పాల్పడినా నియోజకవర్గంలో టీడీపీకి అనుకూలవాతావరణం కనిపిస్తుంది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోను టీడీపీ ఆధిక్యత వచ్చేలా స్పష్టంగా ఉంది. వైసీపీ నాయకులు సంతమాగులూరు, అద్దంకి మండలాల ఆధిక్యతపై నమ్మకంగా ఉన్నారు. నియోజకవర్గంలో కమ్మ సామాజిక ఓట్లు 48 వేలమంది ఉండగా, టీడీపీకి పూర్తిగా అనుకూల వాతావరణం నెలకొంది. రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు 14వేల మంది ఉండగా వైసీపీ ఆధిక్యతలో 35శాతం టీడీపీకి లభించే అవకాశం ఉంది. కాపు సామాజిక వర్గం ఓటర్లు 14వేలు ఉండగా పూర్తి ఆధిక్యత టీడీపీ వైపు ఉంది. దళితుల్లో మాదిగ సామాజిక వర్గం 35 వేల మంది ఉండగా, మాల సామాజిక వర్గం 25వేల మంది ఉన్నారు. మాదిగ సామాజిక వర్గంలో టీడీపీ అనుకూల పవనాలు వీస్తున్నాయి. గ్రామాల్లో గ్రూపుల రాజకీయాలున్న ప్రాంతాల్లో దళిత ఓటర్లల్లో వైసీపీకి ఆధిక్యత ఉన్నా 60 శాతం ఓట్లకే పరిమితం కాబోతుంది. ఆర్యవైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల్లో టీడీపీకి ఆధిక్యత ఉంది. సుమారు 15వేల ఓట్లు ఉన్న ముస్లిం మైనార్టీల్లో కొద్దిశాతం ఆధిక్యత వైసీపీకి కనిపిస్తుంది. బలహీన వర్గాల్లో యాదవ సామాజిక వర్గంలో ఇద్దరికీ సమాన అవకాశాలు కనిపిస్తుండగా 9 వేలు ఉన్న రజకుల్లో, 10 వేల ఓట్లు ఉన్న యానాది, ఎరుకుల సామాజిక ఓట్లతో టీడీపీకి ఆధిక్యత కనిపిస్తుంది. మండలాలవారీ బలమైన నాయకత్వం ఇరు పార్టీల్లో టీడీపీకే అధికంగా ఉండడం కూడా ఆ పార్టీకి కలిసొచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

వైసీపీ పాలనలో సమస్యలు ఏకరువు

కాలనీల్లో వసతులు లేవు
సంక్షేమ పథకాల పేరుతో మమ
అన్నివర్గాలను దోచుకున్న జగన్‌రెడ్డి
టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి
ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు నెహ్రూకాలనీలో ప్రజలకు విక్టర్ గుర్తుతో అభివాదం చేస్తున్న ఏలూరి

పర్చూరు, మే 8 : వైసీపీ పాలనలో సమస్యలు ఏకరువు పెడుతున్నాయని, ప్రజలకు కనీస వసలుతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం పర్చూరు మండలంలోని ఉప్పుటూరు, పర్చూరులోని నెహ్రూకాలనీ, లక్ష్మీపురం, అద్దంకి మాన్యం నూతలపాడు, చెరుకూరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఏలూరి పాల్గొన్నారు. ఆయా గ్రామాలు కాలనీలకు చేరుకున్న ఏలూరికి ప్రజలు హారతులతో ఘనస్వాగంతం పలికారు. ఆప్యాయంగా పలుకురిస్తూ వృద్ధులు, మహిళలు, యువకులు మా మద్దతు మీకే అంటూ భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఎవరికి సమస్యలను చెప్పుకోవాలో పాలుపోని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. కాలనీలలో సమస్యలు జఠిలంగా మారాయని కనీస వసతులకు కూడా నోచుకోని స్థితిలో పరిస్థితి ఉందన్నారు. ఒక అవకాశం ఇవ్వండి అని బతిమాలి ఓట్లు దండుకున్న జగన్‌రెడ్డి ప్రజాభవనం కూల్చడం దగ్గర నుంచి మొదలుపెట్టిన విధ్వంస పాలన ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తంగా మార్చిందన్నారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి నెలకొందన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి నాసిరకం మందుతో అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నారన్నారు. కనీసం ప్రజలకు తాగునీటిని కూడా అందించలేని దుస్థితిలో జగన్‌రెడ్డి పాలన ఉందన్నారు. ఎక్కడ చూసినా కలుషిత నీరే దిక్కుగా మారిందని అయినా పట్టించుకునే వారే లేరన్నారు. గ్రామాల నుంచి మహా నగరాల వరకూ ఎక్కడ చూసినా రోడ్లు ధ్వంసమైనా కనీసం మరమ్మతు చేసిన పాపాన పోలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పర్చూరు కారంచేడు వాగు అభివృద్ధి పేరుతో మట్టిని అమ్మేసుకుని కట్టలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో గత తుఫాన్‌తో సంభవించిన వరదలకు వేల ఎకరాల్లోని పంటలు నీటపాలయ్యాయన్నారు. పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రజా కూటమిని అధికారంలోకి తీసుకు వచ్చేవిదంగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రజా కూటమి నాయకులు, కార్యకర్తలు, ఏలూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాంబన్నా.. ఎండన్నా..
గొడుగుపట్టి అభిమానం చాటిన బాలిక

పర్చూరు, మే 8 : మండటెండలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు పర్చూరు నెహ్రూ కాలనీలో ప్రచారం చేశారు. ఇది చూసిన బాలిక ఏలూరిపై అభిమానం చాటుకుంది. ప్రచార రథంపై ఉన్న ఏలూరి వద్దకు వెళ్లి సాంబన్నా..ఎండన్నా.. అంటూ.. పసుపు పచ్చని గొడుగుపట్టి, రాఖీకట్టి అభిమానం చాటుకుంది.



గొడుగు పట్టి అభిమానం చాటిన బాలిక

పెనుగాలులు.. భారీ వర్షం

మామిడి పంటకు నష్టం
ఉప్పుకు విరామం

చినగంజాం, మే 8 : ఉప్పు బాగా వస్తున్న సమయంలో పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురువడంతో ఉప్పు పంటకు తాత్కాలిక విరామం వచ్చింది. మంగళవారం రాత్రి నుంచి మండలంలో పెనుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి ఉప్పుమడులు నీటి మునిగాయి. మండలంలోని అడవీధిపాలెం, పల్లెపాలెం, చినగంజాం, రాజుబంగారుపాలెం, కొత్తపాలెం, పెదగంజాం తదితర ప్రాంతాలలో మూడువేల ఎకరాల పైగా రైతులు ఉప్పుపంటను సాగు చేస్తున్నారు. మడులలో ఉప్పు తీత తీయవలసిన 1200 ఎకరాలల్లో వర్షపు నీరు నిలిచి ఉప్పు పంటకు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం క్వింటా ఉప్పు బస్తా ధర రూ.200 ఉంది. సరాసరిన 1200 ఎకరాలలో 30 బస్తాలు చొప్పున 36,000 ఉప్పు బస్తాలు వర్షానికి కరిగిపోయాయి. దీనితో ఉప్పు రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇటీవల ఉప్పు అమ్మకాలు మందకొడిగా సాగుతున్నాయి. గత ఏడాది ఉప్పు నిల్వలు కూడా ఉండటం, ఈ ఏడాది ఉప్పు గిరాకీ లేకపోవడంతో తీసిన ఉప్పు తీసినట్లుగా రైతుల దగ్గరనే ఉంది. ఈ తరుణంలో వర్షం పడడం ఉప్పు పంటకు నష్టం అయినప్పటికీ నిల్వ ఉన్న ఉప్పుకు కొంత మేర ధర పెరిగే అవకాశాలు ఉన్నాయిని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరల ఉప్పు మడులను సాగు చేసి ఉప్పు తీయడానికి పక్షం రోజులు పడుతుందని రైతులు తెలిపారు.



చినగంజాం ప్రాంతంలో నీట మునిగిన ఉప్పు మడులు

మామిడి పంటకు తీవ్రనష్టం



గాలులకు రాలిన మామిడికాయలు ఏరుతున్నరైతు సుబ్బారావు

అంతంత మాత్రంగా ఉన్న మామిడి రైతుల పరిస్థితికి తోడు మంగళవారం రాత్రి వీచిన పెనుగాలులు రైతులకు మరింత నష్టాన్ని తెచ్చిపెట్టినాయి. ఈ ఏడాది మామిడి కాపు అంతంత మాత్రంగానే ఉంది. ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు అధిక ధరలు చెల్లించి కడవకుదురు, చినగంజాం, పెదగంజాం తదితర ప్రాంతాల్లోని మామిడి తోటలను కౌలుకు తీసుకున్నారు. ఎకరాకు రూ.50వేలకుపైగా కౌలు వెచ్చించి మామిడి తోటలను తీసుకున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వలన మామిడి కాపు రైతులు ఆశించినంతగా లేదు. దీనికి తోడు వీచిన గాలులకు మామిడికాయలు రాలిపోవడంతో రైతుల నడ్డి విరిచినట్లయింది. భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి 10గంటల నుంచి బుధవారం ఉదయం 9గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

నష్ట పోయాం


ఎకరం రూ.50 వేల రూపాయిల చొప్పున 10ఎకరాల మామిడి తోటలు కౌలుకు తీసుకున్నా. తీరా పంట చేతికి వచ్చేసరికి గాలులు, భారీ వర్షాలకు పిందె, కాయలు రాలిపోయి తీవ్రంగా నష్టపోయాం.

- కొండేపి సుబ్బారావు, మామిడి రైతు, కడవకుదురు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



శ్రీ పొట్టి శ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

గురువారం 9 మే 2024

జిల్లాకు శిక్షణ ఐపీఎస్‌లు

నెల్లూరు(క్రైం), మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాకు కేటాయించిన శిక్షణ ఐపీఎస్‌లు బుధవారం నెల్లూరుకు చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు 163 మంది శిక్షణ ఐపీఎస్‌లను కేటాయించారు. జిల్లాకు మయాంక్ మిశ్రా, పీకే సిద్ధార్థ్ రామ్‌కుమార్, ప్రతీక్ సింగ్, కుష్ మిశ్రా, సూరజ్ డీ, అభినవ్ ద్వివేది, జమా సోనార్, ఆషిమా వాశ్వాణి, అపర్ణను కేటాయించారు. వారంతా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు గురించి తెలుసుకున్నారు. ఎన్నికలు ముగిసేవరకు జిల్లాలోనే ఉంటారు.

మా ఓటు అమ్ముకోం.. ఎవరూ రావొద్దు!

- కాకివాయి గ్రామస్థుల తీర్మానం
- ప్రతి ఇంటి ముందు ఫ్లెక్సీ ఏర్పాటు
- నెల్లూరులోనూ బోర్డుల ఏర్పాటు



కాకివాయిలో ప్రతి ఇంటి ముందు 'మా ఓటు అమ్మకానికి లేదు'...అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన గ్రామస్థులు



నెల్లూరులో..

ఆ గ్రామస్థులంతా ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈసారి ఎన్నికల్లో ఓవరూ ఓటుకు నోటు తీసుకోకూడదని. ఆ తీర్మానం జిల్లా అంతటా ఆలోచించేలా చేసింది. చేజర్ల మండలం కాకివాయి గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో స్వచ్ఛందంగా ఓటు వేసేలా ప్రతి ఇంటి ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. 'మా ఓటు అమ్మకానికి లేదు.. మై ఓట్ నాట్ ఫర్ సేల్ అంటూ తమ ఇంటి ముందు స్టిక్కర్లు అతికించారు. 'రాజ్యాంగాన్ని మార్చాలని భావించేవారు, ఓట్లు కొనాలనుకునే పార్టీల నేతలు మా ఇంటికి రావనవరం లేదు.' అని వాటిపై పేర్కొన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. 'మా గ్రామంలో ఓట్లు అమ్మబడవు.. మేమే మీకు అన్ని విధాలా సహకరిస్తాం. మీరు కూడా మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రార్థిస్తున్నాం' అంటూ అందులో పేర్కొన్నారు.

● నెల్లూరు నగరంలో కూడా...

అలాగే నెల్లూరు నగరంలోని పొగతోట, గాంధీనగర్, సంతపేట, కలెక్టరేట్, వేదాయపాలెం, స్టోన్‌హౌస్‌పేటలోని పలు గృహాల గేట్లు ముందు కూడా 'ఈ ఇంటిలో ఓట్లు అమ్మకానికి లేవు. ఓట్లు కొనేవారు మా ఇంటికి రావద్దు.' అంటూ బోర్డులు పెట్టి గేట్లకు తాళాలు వేశారు.

- చేజర్ల/నెల్లూరు (సాంస్కృతికం)

ఓటర్లకు వైసీపీ నేతల ఎర!

- 112కి ఫిర్యాదుతో పోలీసుల తనిఖీ
- స్కూటర్‌లో రూ.1,01,000 పట్టివేత

కావలి, మే 8: కావలి వైకుంఠపురం సెంటర్‌లో మంగళవారం రాత్రి రెండో పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్కడున్న స్కూటర్ వద్ద బెజవాడ వేణు, వెంకయ్య ఉండగా, వారిని సోదా చేయగా రూ.1,01,000 లభించింది. దీంతో పోలీసులు ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఫోన్ చేశారు.



వారు వచ్చి ఆ నగదును స్వాధీనం చేసుకుని నెల్లూరు ఐటీ అధికారులకు అప్పగించారు. సేకరించిన సమాచారం మేరకు, ఆ ప్రాంతంలో వైసీపీ నేతలు మంగళవారం రాత్రి నగదు పంపిణీ చేస్తున్నారు. గమనించిన కొందరు స్థానికులు 112కు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చేసరికి వారు పరారయ్యారు. అయితే అక్కడ స్కూటర్ వద్ద ఉన్న వేణు, వెంకయ్యల నుంచి పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. అయితే డబ్బులు కలిగి ఉన్న వారిని తప్పించి వారు చెప్పిన పేర్లను పోలీసులకు ఇచ్చారని తెలిసింది.

● డబ్బు పంపిణీలో సచివాలయ ఉద్యోగి

బిట్రగుంట : కోవూరుపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి వైసీపీ నేతలతో కలసి మంగళవారం రాత్రి ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నాడని బుధవారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ విషయమై కావలి ఆర్డీవో శీనానాయక్‌ను, ఎంపీడీవో జమీఉల్లాను వివరణ కోరగా, వెల్ఫేర్ అసిస్టెంట్ నగదు పంపిణీ చేస్తునట్లు కొంతమంది తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయమై విచారణ జరుపుతున్నామని వారు పేర్కొన్నారు.

11న సాయంత్రం 6 గంటల వరకే

ప్రచారానికి అనుమతి : కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం), మే 8 : ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ చెప్పారు. బుధవారం కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



మాట్లాడారు. పోలింగ్‌కు 48 గంటల ముందు భారత ఎన్నికల సంఘం పేర్కొన్న అన్ని నిబంధనలను అభ్యర్థులు పాటించాలని సూచించారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత ఎటువంటి మైకులు, జనం లేకుండా కేవలం నలుగురితో మాత్రమే ఇంటింటికి వెళ్లి నిశ్శబ్దంగా వెళ్లి ప్రచారం చేసుకోవాలన్నారు. బయటి నియోజకవర్గాల నుంచి వచ్చిన వారు జిల్లాను విడిచి వెళ్లాలని, అన్నిచోట్ల తనిఖీలు చేస్తామని హెచ్చరించారు. పోలింగ్ రోజు కేవలం 3 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. పోలింగ్ రోజు 200 మీటర్ల దూరంలో ఒక బూతును రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకోవచ్చని, అందులో కేవలం ఒక టేబుల్, రెండు కుర్చీలు, ఒక బ్యానరు మాత్రమే ఉండాలన్నారు. కేవలం ఇద్దరు మాత్రమే ఆ బూత్‌లో ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో లవన్న, ఎన్నికల సూపరింటెండెంటు సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉదయగిరి తహసీల్దారు కార్యాలయం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

ఓటెత్తిన ఉద్యోగవర్గం!

- భారీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- 95 శాతానికిపైగా పోలైన ఓట్లు
- ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో పెరిగిన ఆసక్తి
- నేడు కూడా వినియోగానికి అవకాశం
- వైసీపీకి ఎదురుగాలి తప్పదా..?

నెల్లూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల తొలి అంకంలో భారీగా పోలింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గతంలో ఎప్పుడూ లేని విధంగా 96 శాతానికి పైగా నమోదైంది. నాలుగు రోజుల పాటు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఓటింగ్‌కు అవకాశం కల్పించగా, వారంతా ఓటు వేసేందుకు ఆసక్తి కనబరిచారు. సాధారణంగా ప్రతి సారి పోస్టల్ బ్యాలెట్ తీసుకునేందుకు, తీసుకున్నా ఓటు వేసేందుకు ఉద్యోగులు పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న వారిలో 70 నుంచి 80 శాతానికి ఓటింగ్ మించదని ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. అయితే ఈసారి దాదాపుగా ప్రతి ఉద్యోగి ఓటు వేయడం గమనార్హం.

● 20,533 పోస్టల్ బ్యాలెట్లు

జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 20,533 మంది పోస్టల్ బ్యాలెట్‌లను అందుకున్నారు. తొలి మూడు రోజుల్లోనే 19,245 మంది ఓటు వేశారు. అంటే 94 శాతం వరకు పోలింగ్ నమోదైంది. ఇక నాలుగో రోజు కూడా మిగిలిన ఉద్యోగులు ఓటు వేసేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చారు. దీంతో పోలింగ్ శాతం మరింత పెరిగింది. వీరే గాక ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు కూడా భారీగానే ఓటు వేశారు. ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న 2054 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ జాబితాలో కొంతమంది ఉద్యోగుల పేర్లు గల్లంతయ్యాయి. అందులో టీచర్లు ఎక్కువగా ఉన్నారు. వీరు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వెళ్లాక వారి పేరు లేకపోవడంతో వెనుదిరగలేదు. అక్కడి నుంచే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి మరీ అక్కడికక్కడే ఓటు సాధించుకున్నారు. మరికొంత మంది ఏ కేంద్రంలో ఓటు వేయాలన్న వివరాలు తెలియక పోయినా, ఓపిగ్గా వివరాలు కనుక్కొని ఎండని కూడా అనుకోకుండా అక్కడికి వెళ్లి ఓటు వేశారు. ఇలా గతానికి భిన్నంగా ఓటు వేసేందుకు ఉద్యోగులు ఆసక్తి ప్రదర్శించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

● వైసీపీకి ఎదురుగాలి తప్పదా ?

సాధారణంగా పోలింగ్ శాతం పెరిగిందంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుంది. ఎక్కువ పోలింగ్ నమోదయ్యే కొద్దీ పాలకపక్షానికి ఇబ్బందిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.చరిత్రను ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు. ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్‌లో భారీగా పోలింగ్ నమోదవడంతో ఆ ప్రభావం వైసీపీకి ఎదురుగా లిగా మారుతుందా.. ? అన్న చర్చను లేవనెత్తారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం, వారి బెనిఫిట్స్‌ను, హక్కులను ఇవ్వకపోవడంతో ఉద్యోగులు రోడ్ల మీదకు రావడం వంటి విషయాలను విశ్లేషకులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. సాధారణంగా ఉద్యోగ వర్గాల్లో ఏ ఆలోచన అయితే ఉంటుందో... అదే ఆలోచన ప్రజల్లోనూ కనిపి స్తుందని అంటున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎవరికి ఎక్కువగా వస్తే ఆ పార్టీకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గడిచిన ఎన్నికలను ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. దీంతో ఇప్పుడు ఉద్యోగులు ఎవరి వైపు నిలబడ్డారన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద గందరగోళం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను మొదట మూడు రోజులు మాత్రమే వేసేందుకు గడువు ఇచ్చినా, దాన్ని బుధవారం వరకు పొడిగించారు. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులకు నెల్లూరులోని జడ్పీ బాలుర హైస్కూల్‌లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే బుధవారం కొందరు ఉద్యోగులు అక్కడ ఓటు వేసేందుకు వెళ్లగా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఎత్తేశారు. డీకేడబ్ల్యూ కాలేజీకు వెళ్లాల్సిందిగా అక్కడున్న సిబ్బంది సూచించారు. దీంతో వారంతా డీకేడబ్ల్యూ కాలేజీకు వెళ్లగా, అక్కడా ఫెసిలిటేషన్ కేంద్రం లేదని, కలెక్టరేట్‌కు వెళ్లాలని చెప్పారు. దీంతో ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులు కలెక్టరేట్ వద్దకు భారీగా చేరుకు న్నారు. దీంతో గందరగోళం నెలకొంది. అప్పటికప్పుడు కలెక్టర్ ఎం హరినారాయణన్, నోడల్ అధికారి వెంకట్రావ్ కలెక్టరేట్‌లో ఇతర జిల్లాల అధికారులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో వారంతా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

● నేడూ కూడా అవకాశం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు మరో రోజు గడువు పొడిగించినట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. ఈసీ ఉత్తర్వుల మేరకు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో గురువారం ఫెసిలిటేషన్ కేంద్రాలు పనిచేస్తాయని వెల్లడించారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హమ్మయ్య..!

- వర్షం రాకతో చల్లబడ్డ వాతావరణం

నెల్లూరు (హరనాథపురం), మే 8 : జిల్లావ్యాప్తంగా మంగళవారం కురిసిన అకాల వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ప్రతిరోజు 42 డిగ్రీల ఉష్ణోగ్రతకు పైబడి కాచే ఎండ తీవ్రత బుధవారం 34.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. నిత్యం ఎండ వేడిమితో అల్లాడిన జనానికి ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించింది. ఉరుములు, మెరుపులతోపాటు పలుచోట్ల పిడుగులు పడ్డాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. మెట్టప్రాంతాలలో ఈసారి వర్షం అత్యధిక శాతం పడటం విశేషం.

● అత్యధికంగా వరికుంటపాడులో..

జిల్లాలో సగటు వర్షపాతం 25.9 మి.మీగా నమోదైంది. అత్యధికంగా వరికుంటపాడులో 90.2 మి.మీ, అత్యల్పంగా ఉలవపాడులో 1.2 మి.మీ వర్షం కురిసింది. వలేటివారి పాళెం 7.6, కందుకూరు 4.4, లింగసముద్రం 9.8, గుడ్లూరు 3.2, సీతారామపురం 74.6, ఉదయగిరి 79.6, కొండాపురం 18.4, జలదంకి 14.6, జలదంకి 14.6, కావలి 2.8, బోగోలు 16.2, కలిగిరి 26.5, వింజమూరు 12.4, దుత్తలూరు 4.8, మర్రిపాడు 35.6, ఆత్మకూరు 30.2, అనుమసముద్రంపేట 31.6, దగదర్తి 21.4, అల్లూరు 47.4, విడవలూరు 17.4, బుచ్చి 40.2, సంగం 46.2, చేజర్ల 34.2, అనంతసాగరం 35.2, రాపూరు 3.2, పొదలకూరు 50.2, నెల్లూరురూరల్ 40.4, కోవూరు 19.2, ఇందుకూరుపేట 28.4, టీపీ గూడూరు 12.2, ముత్తుకూరు 1.8, వెంకటాచలం 8.2, మనుబోలు 3.4, సైదాపురం 22.4, నెల్లూరు అర్బన్‌లో 38 మి.మీగా నమోదైంది



సీతారామపురం : పడమటి రొంపిదొడ్ల గ్రామంలో మృతి చెందిన గొర్రెలు

● పిడుగుపడి 40 గొర్రెల మృతి

సీతారామపురం : మండలంలోని పడమటి రొంపిదొడ్ల గ్రామంలో పిడుగుపడి 40 గొర్రెలు మృతి చెందాయి. దుగ్గినబోయిన నాగేశ్వరరావు, కోడే శివ, గెట్టిబోయిన తిరుపతయ్యలకు చెందిన గొర్రెలు మృతి చెందడంతో భారీగా నష్టపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

● 'గండిపాళెం'కు వరద

ఉదయగిరి రూరల్ : అకాల వర్షంతో గండిపాళెం జలాశయానికి వరద నీరు చేరిందని జల వనరుల శాఖ డీఈ చంద్రమౌళి తెలిపారు. జలాశయం పైతట్టు ప్రాంతాల్లో వర్షం కురవడంతో దున్నపోతుల, పిల్లాపేరు వాగులు ప్రవహించాయి. గతంలో జలాశయంలో 3 అడుగుల మేర నీటిమట్టం ఉండ గా ప్రస్తుతం 5 అడుగులకు చేరినట్లు తెలిపారు.



నెల్లూరు : కేవీఆర్ పెట్రోలు బంకు వద్ద వర్షపునీరు

కప్పం కడితే కబ్జా చేసేయొచ్చా!?

- కావలిలో అధికార పార్టీ నేతల తీరిది
- వెంచర్ వేయాలంటే ఎమ్మెల్యేను కలవాల్సిందే!
- హుకూం జారీ చేస్తున్న అధికార యంత్రాంగం
- లేదంటే నిబంధనల పేరుతో కొర్రీ
- ఇప్పటికే రూ.400 కోట్ల ప్రభుత్వ ఆస్తుల కబ్జా
- బెదిరించి పొలాల కొనుగోళ్లు



తుమ్మలపెంట రోడ్డులో వేసిన అక్రమ లేఅవుట్

మీరు కావలిలో వెంచర్ వేయాలని అనుకుంటున్నారా!? ఇందుకు అన్ని రకాల అనుమతులు పొందినా కుదరదు. ఇవేం లేకపోయినా ఫర్వాలేదు. మొదట ఎమ్మెల్యేను కలవాలంటున్నారు అధికారులు. అక్కడ మాట్లాడుకుని గ్రీన్‌సిగ్నల్ ఇస్తేనే వెంచర్ వేసుకుని, ప్లాట్లు విక్రయించుకోవచ్చు. కాదు కూడ దంటే.. నిబంధనల పేరుతో అధికా రులు.. బెదిరింపులు, దౌర్జన్యాలతో అధికార పార్టీ నేతలు రంగం లోకి దిగుతారు. గడిచిన ఐదేళ్లలో కావలి నియోజకవర్గంలో ఇదే జరిగింది. ప్రభుత్వ స్థలాల కబ్జా, రియల్టర్ల నుంచి వసూలు ఇలా రూ.400 కోట్ల వరకు అధికార పార్టీ నేతలు వేనకేసుకున్నట్టు అంచనా.

కావలి, మే 8 : కావలి నియో జకవర్గంలో ప్రభుత్వ ఆస్తులైన నీటిగుంటలు, పంట కాలువలు, పోరంబోకు స్థలాలు, స్మశాన భూము లు ఇలా సుమారు 40వేల అంకణాలకు పైగా ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా ఆక్రమణకు గుర య్యాయి. తుమ్మలపెంట రోడ్డు పక్కనే 2.5 ఎకరాల నీటి గుంటను రెండు భాగాలుగా చేసి గ్రావెల్‌తోలి పూడ్చేశారు. ఈ వ్యవహారంపై పత్రికలలో కథనాలు రావడంతో అధికా రులు స్పందించి అక్కడ బోర్డు పెట్టారు. ఆ గుంట రెండు భాగాలు పక్కనే ఉన్న లేఅవుట్ లో కలిసి పోయింది. దాని విలువ రూ.10 కోట్ల వరకు ఉంటుంది. ఇలా కావలి పట్టణపరిధిలో సుమారు ఆరేడు గుంటలు లేఅవుట్లలో కలిసి పోయాయి. పంట కాలువలు, వరవ కాలువలు, రోడ్డు పోరం బోకులు, స్మశాన స్థలాలు అన్నిటినీ కలుపు కుని లేఅవుట్లు వేసి అమ్మే శారు. ఒక్కో అంకణం సరాసరి అంకణం లక్ష రూపాయలు వేసుకున్నా రూ.400 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలలు కబ్జాకు గురయ్యాయి.



నీటిగుంటను రెండు భాగాల వరకు పూడ్చిన దృశ్యం

● ఎమ్మెల్యేకూ వాటాలు

ఈ అక్రమ లేఅవుట్లలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కూడా వాటా ఇస్తు న్నట్లు కొందరు లేఅవుట్‌దారులు చెబుతు న్నారు. లేఅవుట్ వేసే ముందు ల్యాండ్ కన్వర్షన్ కోసం రెవెన్యూ అధికారుల వద్దకు వెళితే వారు ఎమ్మెల్యేను కలిసి రమ్మని చెపుతుంటారనే ప్రచారం నడుస్తోంది. ఎమ్మెల్యే ఇంటికి వెళితే 'మీరు చేసేది వ్యాపారం కాబట్టి ఎకరాకు కొంత ట్యాక్స్ చెల్లించాలని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సూచిస్తున్నారు. ఎవరైనా చెల్లించకుండా లేఅవుట్ వేస్తే ఇక అంతే. రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు సదరు స్థలాల వద్ద వాలిపోయి నిబంధనల పేరుతో కొర్రీ పెడుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో టాక్స్ చెల్లిస్తే ఆ తర్వాత ఆ బోర్డులను అధికారులు తొలగిస్తారనే ప్రచారం ఉంది. అయితే తన మన అనే తేడా లేకుండా ఎవరైనా పద్ధతి ప్రకారం ట్యాక్స్‌లు చెల్లించాల్సిందే.

● అంతా బెదిరింపులే

అధికారాన్ని అడ్డం పెట్టుకుని అంతా బెదిరింపులతోనే లేఅవుట్లు వేస్తారు. లేఅవుట్లు వేసే ప్రాంతంలో ప్రభుత్వస్థలం ఉంటే దానిని ఆక్రమించి లేఅవుట్లలో కలిపేస్తారు. అదే ప్రైవేట్ స్థలం ఉండి భూ హక్కుదారు అమ్ముకునే ఆలోచన లేకపోయినా బెదిరించి సదరు స్థలాన్ని లాక్కొంటున్నారు. అంతేగాక కొందరు రైతులను నమ్మించి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని వారికి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారనే ఆరోపణలు కూడా రియల్టర్లపై ఉన్నాయి. పొలాల కొనుగోలులోనే కాదు.. లేఅవుట్ వేసిన తర్వాత ప్లాట్లు కూడా వ్యాపారుల చేత బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నారని పలువురు వాపోతున్నారు.

● అంతా అధికారుల సహకారంతోనే..

ప్రభుత్వ ఆస్తుల కబ్జా, చెరువుల్లోని మట్టిని అక్రమంగా లేఅవుట్ల తరలింపు అంతా అధికారుల సహకారంతోనే జరుగుతుందనే ప్రచారం ఉంది. అధికార పార్టీ నాయకులను అడ్డుకుంటే బదిలీలు వస్తాయనే భయంతో కొందరు, మామూళ్ల మత్తులో కొందరు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు మరికొందరు. ఒకవేళ ఎవరైనా అధికారులు అక్రమాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే వారికి ఉన్నతాధికారుల నుంచి ఫోన్లు చేయిస్తుండటంతో అందరూ తెలిసి కూడా వదిలేస్తున్నారని తెలుస్తోంది.

పింఛన్‌కు వెళ్లి తిరిగిరాని లోకాలకు!

- వడదెబ్బకు గురై మృతి చెందిన వృద్ధుడు



మృతుడు వెంకయ్య (ఫైల్)

నెల్లూరు (వైద్యం), మే 8 : వృద్ధాప్య పింఛను కోసమని వెళ్లిన కుటుంబ పెద్ద ఎంతకూ ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు నెల్లూరులో ముమ్మరంగా గాలించారు. తీరా మూడు రోజుల తర్వాత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మార్చురీ వార్డులో ఆయన మృతదేహం ఉందని గుర్తించి బోరున విలపించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం నెల్లూరులోని ఏసీ నగర్‌కు చెందిన ఎల్లోజి వెంకయ్య (75) ఈ నెల నాల్గవ తేదీన పింఛను డబ్బులు బ్యాంకులో పడ్డాయని సచివాలయం సిబ్బంది చెప్పడంతో ఆంధ్రప్రగతి బ్యాంకుకు వెళ్లారు. ఇక్కడ కాదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో నవాబుపేటకు వెళ్లారు. అక్కడ ఎండవేడిమి తట్టుకోలేక రోడ్డుపైనే స్పృహ కోల్పోయారు. ఇది గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు వడదెబ్బకు గురయ్యారని భావించి చికిత్స అందించినా ప్రయోజనం లేకపోయింది. ఆదివారం వెంకయ్య మృతిచెందాడు. అయితే, ఇదేమి తెలియని కుటుంబ సభ్యులు వెంకయ్య కోసం నగరమంతా గాలించారు. చివరకు మంగళవారం జీజీహెచ్‌లో మృతదేహం గుర్తించిన కుటుంబ సభ్యులు అక్కడకు వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు.

పాలిసెట్‌లో భళా

- 90 శాతం ఉత్తీర్ణత



మునిసాయి ప్రీతమ్, సాయిసాత్విక్

నెల్లూరు (విద్య) : పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్- 2024 ఫలితాలు బుధవారం విడుద లయ్యాయి. జిల్లావ్యాప్తంగా పాలిసెట్ పరీక్షను ఏప్రిల్ 27న నిర్వహించారు. జిల్లా నుంచి 3,916 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 3325 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 1858, బాలికలు 1137 మంది కలిపి 2,995 మంది ఉత్తీర్ణత సాధించారు. 90.08శాతం ఉత్తీర్ణత నమోదైందని పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్, మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వీ విజయ్‌కుమార్ తెలిపారు. జిల్లాకు చెందిన ఏ మునిసాయి ప్రీతమ్ రాష్ట్ర స్థాయిలో 160వ ర్యాంకు, ఎస్‌కే సాయికిరణ్ 177వ ర్యాంకు, వై సాయిసాత్విక్ 183వ ర్యాంకు సాధించారు.

ఎన్నికల వేళ ఇదేమి చోద్యం!

● పైపులైన్ల పేరుతో సీసీ రోడ్లు ధ్వంసం

కావలి రూరల్, మే 8: నవ్విపోదురు గాని నాకేంటి సిగ్గు.. అన్నట్టుగా రెండేళ్ల క్రితం రోడ్డు అంచులు పగలగొట్టి వేసిన పైపులైన్లకు నేడు జాయింట్లంటూ గత ప్రభుత్వ హయాంలో వేసిన సిమెంట్ రోడ్డును ఇప్పుడు ధ్వంసం చేస్తున్నారు. దీనిని చూసిన ప్రజలు ఆదేమి చోద్యం అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. కావలి పట్టణ పరిధిలోని ముసునూరులో ఇంటింటికి కుళాయి కనెక్షన్ పేరుతో గతంలో పైప్ లైన్ వేశారు. దాని ద్వారా నేటికి నీటి సరఫరా జరగలేదు. ఎన్నికలు దగ్గర పడడంతో అధికారపార్టీ నేతలు పైపులైన్లకు జాయింట్ల పేరుతో బుధవారం సిమెంట్ రోడ్డు అంచులను ఎక్స్‌కవేటర్‌తో తవ్వకాలు చేపట్టారు. ముసునూరు కమ్మపాలెం రోడ్డు, వడ్డిపాలెం రోడ్డు తదితర రోడ్ల అంచులు ఎక్స్‌కవేటర్‌తో తవ్వి ధ్వంసం చేశారు.


ఎక్స్‌కవేటర్‌తో తవ్వుతున్న ముసునూరు, కమ్మపాలెం రోడ్డు మార్జిన్

2017-18 సంవత్సరంలో నాటి టీడీపీ ప్రభుత్వంలో వేసిన సీసీ రోడ్లను నేటి వైసీపీ ప్రభుత్వంలో ధ్వంసం చెయ్యడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం

కావలి, మే 8: ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకుడు సర్ హెన్రీ డూనాంట్ చిత్రపటానికి రెడ్‌క్రాస్ బాధ్యులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ రక్తనిధి కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న సాటి మనిషిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అదే మానవత్వాన్ని సజీవంగా ఉంచడమన్నారు. విద్యార్థి దశలోనే ఆరోగ్యం, సేవా, అంతర్జాతీయ స్నేహం వంటి మానవతా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడానికి జూనియర్ రెడ్‌క్రాస్, యూత్‌రెడ్‌క్రాస్ విభాగాలను విద్యార్థులతో ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ కర్యాక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డీ.రవిప్రకాష్, సభ్యులు ఓరగంటి వెంకటేశ్వర్లు, కే. హరినారపరెడ్డి, బీఎస్ ప్రసాద్, డీ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



సర్ హెన్నీ డూనాంట్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ బాధ్యులు

నా ఎస్సీ, నా బీసీల గతి.. ఇంతేనా జగనన్నా..?

● ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో సమస్యల తిష్ఠ
● విద్యార్థులకు తప్పని తిప్పలు



కొండాపురంలో చుట్టూ ప్రహరీ లేని ఎస్సీ సంక్షేమ వసతి గృహం

కొండాపురం, మే 8: నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలు అని రాగాలు తీసే జగనన్న సరైన వసతులులేక అధ్వాన స్థితిలో ఉన్న ఎస్సీ బీసీ వసతి గృహాల్లో మగ్గుతున్న ఆయా సామాజిక వర్గాల విద్యార్థులు దుస్థితి మాత్రం పట్టడం లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి బహిరంగ సభలోనూ నా ఎస్సీ, నా బీసీలంటూ వారి అభివృద్ధికి పలురకాలుగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పుకోవడం కేవలం వాగ్దానాలకే పరిమితమైంది. క్షేత్రస్థాయిలో ఎక్కడా నిధులు విడుదల కాక వసతి గృహాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వీటి గతి ఇంతేనా జగనన్నా.. అని వారి తల్లిదండ్రులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

● **వసతి గృహాల్లో 100కు పైగా విద్యార్థులు**

కొండాపురంలో ఒక ఎస్సీ, ఒక బీసీ సామాజిక వసతి గృహాలు ఉన్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పేద విద్యార్థులు వసతి గృహాలలో ఉంటూ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఎస్సీ సామాజిక వసతి గృహంలో విద్యార్థులకు సరైన వసతులులేక అల్లాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నానని చెప్పుకోవడం కేవలం మాటలకు పరిమితమైంది. మండలంలోని రెండు సామాజిక వర్గాల వసతి గృహాల అభివృద్ధికి రెండు విడతలలో నాడు-నేడు ద్వారా జరిగిన పనులకు ఎంపిక చేయకపోవడం గమనార్హం. ముఖ్యంగా ఎస్సీ వసతి గృహం నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు అది శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ చుట్టూ ప్రహరీ నిర్మించలేదు. అలాగే మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. వసతి గృహంలో కిటికీలకు చెక్కలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో దోమలు దండయాత్ర చేస్తున్నాయి. అలాగే బీసీ సామాజిక వసతి గృహం నూతన భవన నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వంలో స్థానిక ఎస్సీ వసతి గృహం పక్కనే స్థలం కేటాయించారు. ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన మరుగున పడింది. కేటాయించిన స్థలం స్థానికంగా ఉండేవారు ఆక్రమించుకోవడం జరిగింది. ఆక్రమణకు గురైన స్థలాన్ని విడిపించడంలో వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.

● **నిర్లక్ష్యానికి గురైన వసతిగృహాలు**

ముఖ్యమంత్రి జగన్ మీటింగులలో నా ఎస్సీ, నా బీసీ అని చెప్పుకొని వారికి ఎటువంటి న్యాయం చేయడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాగ్దానాలు కేవలం నీటి మూటలుగా మిగిలిపోయాయని మండలవాసులు అంటున్నారు. వసతి గృహాలు ఏర్పాటు చేసి దాదాపు 20 ఏళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం విడ్డూరంగా ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల పట్ల ఇంత నిర్లక్ష్యం చూపడం దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. నాడు- నేడు రెండు విడతలుగా ఎంపికలు జరిగి పనులు చేస్తున్నప్పటికీ ఈ రెండు వసతి గృహాలు ఎంపికచేయలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వసతి గృహాలలో సరైన వసతులు కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.


బీసీ సంక్షేమ వసతి గృహం

వర్షంతో చల్లబడ్డ వాతావరణం


లింగసముద్రంలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

లింగసముద్రం, మే 8 : సుమారు 20 రోజుల నుంచి భానుడి భగ భగలు, వేడి గాలులకు ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడడంతో సేదతీరారు. రాత్రి 9 గంటల నుంచి బుధవారం తెల్లవారుజాము 5 గంటల వరకు లింగసముద్రంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ప్రజలు మండే వేడి గాలుల నుంచి ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ వర్షానికి లింగసముద్రంలోని ప్రధాన రహదారిపై నీరు నిలిచి ద్విచక్ర వాహనచోదకులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం


కాకుటూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న సౌజన్య

వలేటివారిపాలెం, మే 8 : మండలంలోని కాకుటూరు, వలేటవారిపాలెం, అమ్మపాలెం గ్రామాలలో నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సతీమణి సౌజన్య బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య తమ కార్యకర్తలలో కలిసి ఇంటింటికి వెళ్లి తమ పార్టీ మేనిపెస్టోను చూపించి ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావును, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొడపాటి వెంకటేశ్వర్లు, సంగా పాండురంగారావు, సుబ్బారావు, కంచర్ల శాంతారావు, పొడపాటి సుదాకర్, పొడపాటి రామారావు, మధవరావు, మాల్యాద్రి, మదన్, పున్నయ్య, పసుపులేటి సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వేమిరెడ్డిపై విమర్శలు

● కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు
● టీడీపీలోకి భారీగా వలసలు

కందుకూరు, మే 8: తెలుగుదేశం కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి విజయసాయిరెడ్డికి లేదని, ఓటమి భయం ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వేమిరెడ్డి డబ్బులు ఇచ్చి వైసీపీ నేతలను కొంటున్నాడని ఉలవపాడులో విజయసాయిరెడ్డి ఆరోపించటం దుర్మార్గమన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓటమిని ముందేగ్రహించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. సూట్ కేసు కంపెనీలతో చీకటి సామ్రాజ్యాన్ని సృష్టించినందుకే విజయసాయిరెడ్డి 16 నెలలు జైలులో ఉండివచ్చిన విషయం ప్రపంచానికి తెలుసని, అలాంటి వ్యక్తి అవినీతి మచ్చలేని వేమిరెడ్డిపై విమర్శలు చేయటం విడూర్ధరంగా ఉందన్నారు. వాస్తవానికి దొంగల పార్టీ, గజదొంగల పార్టీ వైసీపీ అని ప్రజలంతా గ్రహించి తగినబుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి, కొండలు ఇలా సర్వం స్వాహా చేశారని విమర్శించారు. వైజాగ్‌లో దోచుకున్న భూములు, కొండలకు కొట్టిన గుండ్లే విజచసాయిరెడ్డి దోపిడీకి సజీవ సాక్ష్యాలన్నారు. రామాయపట్నం పోర్టు విషయంలో చెప్పేవన్నీ అబద్ధాలేనని, వెనుకబడిన కందుకూరు ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని అక్కడ మేజరు పోర్టు కట్టడానికి చంద్రబాబు ఆలోచన చేస్తే జగన్ దానిని మైనర్ పోర్టుగా మార్చేశారని, దాదాపు 7వేల ఎకరాలను మీ అల్లుడికి ధారాదత్తం చేసేందుకు పెద్ద స్కెచ్ వేశారని, నీ బురిడీ వేషాలు ఎవరికి తెలియవని విమర్శించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు వెనక్కు తీసుకుంటారని, చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని, టీడీపీ, బీజేపీ కలయికతో ముస్లిం సమాజానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని చంద్రబాబే స్వయంగా వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాదు, ముచ్చు శ్రీను, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కంద్రా మాల్యాద్రి పాల్గొన్నారు.

ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరిక

మండలంలోని పాలూరు దొండపాడు పంచాయతీలోని దాసరిపాలెంలో పలువురు వైసీపీ కార్యకర్తలు బుధవారం ఆపార్టీని వీడి టీడీపీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరె వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మల సురేష్, తుమ్మల శ్యాంప్రసాద్, తుమ్మల నరేష్, తుమ్మల నరసింగరావు, దార్ల రమణయ్య తదితర కుటుంబాల వారు టీడీపీలో చేరగా వారికి నాగేశ్వరరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నార్నె రోశయ్య, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆళ్ల హరికృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, వల్లంరెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు : మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

● పట్టణంలోని 25వ వార్డుకి చెందిన మాదాల మాల్యాద్రి, పత్తిపాటి మాల్యాద్రి కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో కొమ్మి కోటయ్య, గొంది మాధవరావు, మాదాల మల్లికార్జున, మాదాల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. గుడ్లూరు మండలం చినలాటిరిపి పంచాయతీలోని ఆర్‌సీ అగ్రహారంలో గుండ్లపల్లి ప్రసాద్, కొమరగిరి పెదఅంకయ్య, నాగార్జున, నరసింహం, చినఅంకయ్య, సిసింద్రి, కొండయ్య, ఇండ్ల మాల్యాద్రి, పోట్లూరి శ్రీను తదితరులు టీడీపీలో చేరారు.

● అధికార వైసీపీకి కంచుకోటగా ఉన్న మండలంలోని మాచవరంలో పెద్దసంఖ్యలో ఆపార్టీ కార్యకర్తలు ఎన్డీఏ కూటమికి మద్దతుగా టీడీపీ, జనసేన కూటమిలో చేరారు. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పులి మల్లికార్జున ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో జనసేనలో చేరిన వారంతా కూటమికి మద్దతు ప్రకటించారు. చదలవాడ నరేష్, శీలం విశ్వేశ్వరరావు, వెంకటరావు, దండే కోటేశ్వరరావు, కూనపురెడ్డి హనుమంతరావు, శివయ్య, అనంతనాగయ్య తదితర కుటుంబాలు జనసేనలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాదినేని మాల్యాద్రి, రావూరి మహేంద్ర, యడ్ల బ్రహ్మారెడ్డి, సూరం చిరంజీవిరెడ్డి, కాకుటూరి శ్రీను, గంధం రాము, బొబ్బవరపు రామారావు జయచంద్రారెడ్డి, సూరం శివకోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు : దొండపాడులో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు


లింగసముద్రం : టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి మహిళకు లబ్ధి

లింగసముద్రం : చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి మహిళకు లబ్ధి చేకూరుతుందని కందుకూరు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో మండలంలోని పెదపవని, ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకాలు అమలైతే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. రాష్ట్రమంతా చంద్రబాబునాయుడు పాలన మళ్లీ కావాలని కోరుకుంటుందని, ఈ నెల 13న జరిగే ఎన్నికల తర్వాత ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు.

● ముత్యాలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు కొండూరు ప్రసాద్, కొండూరి అశోక్, గంగవరపు పిచ్చినాయుడు, కొండపునాయుడు, వెంకటేశ్వర్లు, బొబ్బ శ్రీనివాసులు, కన్నె మాధవ, చిన్న రాములు, చిన్న అంకయ్య, గుండాబత్తిన బాబూరావు, మాలకొండయ్య, సురేష్, కుదారి రామయ్య తదితరులు టీడీపీలో చేరారు. వారికి నాగేశ్వరరావు పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి కల్పన, నాయకులు యల్లావుల మాధవ, ఒట్టిగుంట వెంకట్రావు, జీ.సాంబయ్య, షేక్ నాయబ్‌రసూల్, పి మాల్యాద్రి, కె సుబ్బులునాయుడు, జనసేన నాయకలుడు నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలి

● అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం ● సహజ వనరుల దోపిడీలో దిట్ట కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ● సినీ నటుడు నారా రోహిత్


ప్రచారంలో పాల్గొన్న నారా రోహిత్, క్రిష్ణారెడ్డి తదితరులు

కావలి రూరల్, మే 8: రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలంటే టీడీపీని గెలిపించు కోవాలని సినీ నటుడు నారా రోహిత్ పేర్కొన్నారు. కావలి మండలంలోని ఆనెమడుగు, సర్వాయపాలెం, పెదపట్టపుపాలెం పంచాయ తీల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచార యాత్ర నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి మద్దతుగా కమెడియన్ రఘు, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డిలతో కలసి ప్రచారం నిర్వహించేందుకు గ్రామానికి చేరుకోగా స్థానికులు అడుగడుగున ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయ డు ఉండాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కిన సైకో ముఖ్యమంత్రి పోయి సైకిల్ రావాలన్నారు. ప్రజల ఆస్తులను దోచుకోవటానికే ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకువచ్చిందన్నారు. అలాగే నాశిరకం మద్యం తయారు చే యించి ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటమాడుతున్నారన్నారు. 10 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మట్టి, గ్రావెల్ దందాలతో దోచుకోవడం దాచుకోవడంలో దిట్ట అని, ఆయన చేసిన అభివృద్ధి శూన్యమన్నా రు. మే 13న జరగనున్న ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

● **ప్రజా సమస్యలు పట్టని దోపిడీదారుడు : కావ్య**

ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏ గ్రామాల్లో గ్రావెల్, మట్టి దొరుకుతుందో చెప్పగలడన్నారు. గ్రావెల్, మట్టి, ఇసుక తరలింపుతో కోట్లు గడించిన దోపిడీదారుడని ఆరోపించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

● **కావలి కాలకేయుడు ఎమ్మెల్యే : వంటేరు**

కావలి కాలకేయుడిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నిలిచారని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. స్వాతి ముత్యంలో కమలహాసన్‌గా రాజకీయా ల్లోకి వచ్చిన ఆయన రక్తం రుచి మరిగిన మృగంలా మారారన్నారు. అభివృద్ధి పనులు మంజూరు చేయించుకోవడం చేతగాని ఎమ్మెల్యే తాము చేపట్టిన అభివృద్ధి పనులను ధ్వంసం చేసి రాక్షసానందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామక్రిష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు కండ్లగుంట మధుబాబునాయుడు, నాయుడు రాంప్రసాద్, కందుకూరి వెంకట సత్యన్నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, ఉప్పాల యల్లారావు, నారయ్య, వెంకట్రావ్, ఉప్పాల వెంకటయ్య, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


రోహిత్, క్రిష్ణారెడ్డిలకు క్రేన్‌తో గజమాల వేస్తున్న అభిమానులు


మాట్లాడుతున్న సినీ నటుడు నారా రోహిత్

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

కలిగిరి, మే 8: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నందిపోగు వెంగళరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెలగపాడు, పాతనాపురం, రావులకొల్లు, ఏపినాపి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌లను సైకిల్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నేతలు బొర్రా వెంగళరావు, గోచిపాతల ఆనందరావు, బక్కా కృష్ణమూర్తి, గంగపట్ల నాగరాజు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

ఇంటూరి కోసం తనయుడి ప్రచారం

కందుకూరు, మే 8: కందుకూరు నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయం కోసం ఆయన తనయుడు సందీప్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కోటేశ్వర థియేటర్, మార్కెట్ సెంటర్లలో చిరువ్యాపారులు, రోజువారీ కూలీలు, కొనుగోలుదారులను పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా టీడీపీ కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కందుకూరు అసెంబ్లీకి పోటీ చేస్తున్న తన తండ్రి ఇంటూరి నాగేశ్వరరావుకు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయన వెంట ముచ్చు శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టరు కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్

● పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగానికి నేడు అవకాశం

కందుకూరు, మే 8: పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగించుకోకుండా మిగిలిపోయి ఉన్న ఉద్యోగుల కోసం గురువారం కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేస్తున్నట్లు సబ్ కలెక్టరు జి. విద్యాధరి బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు ఈ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోకుండా మిగిలిపోయిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కాకర్ల, వేమిరెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం


కొండాపురం, మే 8: ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల గెలుపు కోసం మండలంలోని రేణమాల ఎస్సీ కాలనీలో బుధవారం టీడీపీ, జనసేన నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. కూటమి మ్యానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ కరపత్రాలను ప్రజలకు అందచేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండారెడ్డి, తోకల మాల్యాద్రి, జనసేన నాయకులు కే.రాఘవేంద్ర, టీ.రమేష్, రహమంతు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.


మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

2018 జనవరి 30న వెంకటగిరి నియోజకవర్గం సైదాపురంలో జిల్లాలోకి ప్రవేశించిన జగన్.. సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల మీదుగా ప్రకాశం జిల్లాలోకి నడక సాగించారు. ఎందరితోనో మాట్లాడారు. అధికారంలోకి రాగానే అన్నీ మార్చేస్తానంటూ హామీలెన్నో ఇచ్చారు. తలలు నిమిరి, నుదుట ముద్దులు పెట్టి, బుగ్గలు గిల్లి ఆయన చెప్పిన మాటలు నమ్మిన ప్రజలు ఒక్క ఛాన్స్ ఇచ్చారు. అంతే ఆ తర్వాత నడిచి వచ్చిన దారులనే జగన్ మరచిపోయారు. గాల్లో తప్ప నేలమీదకు దిగడం మానేశారు. మళ్లీ ఎన్నికలొచ్చాకే బస్సెక్కారు. మాట తప్పనూ, మడమ తిప్పనూ, చేసేదే చెబుతానూ.. అని వేదికలమీద దబాయించి అబద్ధాలు చెప్పే ఈ నాయకుడి పాలనలో అభివృద్ధి ఎలా ఉందో ఆయన నడిచిన దారులే సాక్ష్యం. పాదయాత్ర సమయంలో సవ్యంగా ఉన్న ఈ రోడ్లు ఇప్పుడు ఇలా ఉన్నాయి...

- ఆంధ్రజ్యోతి బృందం

పాదయాత్రే తనను నాయకుడిగా మలచిందని ఆయన చెబుతాడు. రాష్ట్రం దుస్థితి, ప్రజల కష్టాలు కళ్ల చూసిన తర్వాతనే వైసీపీ మేనిఫెస్టో రూపొందించానని అంటారు. నిజమేనా? నమ్మచ్చా? జగన్ మాటలకూ చేతలకూ నడుమ అగాధాలు ఉన్నాయనేందుకు సాక్ష్యమే ఈ కథనం..





సైదాపురం-పొదలకూరు రోడ్డు దుస్థితి

జగన్ నడిచిన దారులు
ఇప్పుడిలా ఉన్నాయ్!
వైసీపీ పాలనకు అద్దం పడుతూ దుస్థితిలో రోడ్లు

నియోజకవర్గం పేరు : నెల్లూరురూరల్

పాదయాత్ర తేదీలు : 2018, ఫిబ్రవరి 2,3,4
నడిచిన గ్రామాలు : సౌత్‌మోపూరు, ములుముడి, కొమ్మరపూడి, దేవరపాళెం
నడిచిన దూరం : 15 కి.మీ
జగన్ నడిచిన రోడ్ల దుస్థితి : నెల్లూరు - తాటిపర్తి రహదారిపై అప్పట్లో గుంతలు ఉండగా ఇప్పుడు గోతులుగా మారాయి.



జొన్నవాడ మలుపు రోడ్డు దుస్థితి

నియోజకవర్గం పేరు : ఆత్మకూరు

పాదయాత్ర తేదీలు : 2018, ఫిబ్రవరి 6, 7
నడిచిన గ్రామాలు : దువ్వూరు, సిద్దీపురం, వెంగారెడ్డిపాళెం, గాంధీ జనసంఘం, పల్లిపాళెం, సంగం
నడిచిన దూరం : 18 కిలోమీటర్లు
జగన్ నడిచిన రోడ్ల స్థితి : పల్లిపాళెం రహదారి ప్రస్తుతం 5 కిలోమీటర్ల దూరం గుంతలమయంగా మారి అధ్వానంగా ఉంది. రహదారిపై పంట కాలువల కల్వర్టులు కుంగిపోయాయి. రూ.20లక్షలతో అధికారులు ప్రతిపాదనలు పంపినా పైసా మంజూరు కాలేదు. అలాగే కలిగిరి రహదారి (సంగం నుంచి కొరిమెర్ల వరకు) అధ్వానంగా ఉంది.



సంగం : సీఎం జగన్ నడిచిన పల్లిపాళెం రహదారి

నియోజకవర్గం పేరు : వెంకటగిరి

పాదయాత్ర తేదీలు: 2018, జనవరి 30
నడిచిన గ్రామాలు: సైదాపురం, షామైన్ రోడ్డు, జోగిపల్లి రోడ్డు, పొక్కందల రోడ్డు, ఊటుకూరు, గ్రిద్దలూరు రోడ్డు, తురిమెర్ల, కలిచేడు, తుమ్మలతలుపూరు రోడ్డు, మలిచేడు రోడ్డు
నడిచిన దూరం: 18 కి.మీ
జగన్ నడిచిన రోడ్ల దుస్థితి : సైదాపురం-పొదలకూరు ఆర్అండ్‌బీ రోడ్డు అధ్వానంగా ఉంది. తరచూ వాహనాలు మరమ్మతులకు గురవుతుండటంతో యజమానులు గగ్గోలు పెడుతున్నారు.



పొదలకూరు రోడ్డు దుస్థితి

నియోజకవర్గం : ఉదయగిరి

పాదయాత్ర తేదీలు : 2018, ఫిబ్రవరి 11, 12, 13, 14, 15
నడచిన గ్రామాలు: తూర్పు గుడ్లదొన, పడమరగుడ్లదొన, అనంతపురం, సిద్దనకొండూరు, పరికోట, కుమ్మరకొండూరు, పెద్దపాడు, వీరారెడ్డిపాలెం, పోలంపాడు, కలిగిరి, క్రిష్టారెడ్డి పాలెం, కుడుములదిన్నెపాడు, మార్నేనివారిపాలెం, శెట్టిపాలెం, జంగాలపల్లి, ఆదిమూర్తిపురం, కొండాపురం, రేణమాల, నేకునాంపేట.
నడిచినదూరం: 60 కి.మీ
రోడ్ల దుస్థితి : ఈ ఐదేళ్లలో రోడ్ల నిర్మాణమే చేపట్టలేదు. అక్కడక్కడా ప్యాచ్ వర్క్‌లు చేశారు. తూర్పుగుడ్లదొన నుంచి పడమర గుడ్లదొన వరకు రోడ్డు మార్జిన్ దెబ్బతిని ఉంది. పడమరగుడ్ల దొన నుంచి ఉదయగిరి రోడ్డు హైవే వరకు రోడ్లన్నీ గతుకుల మయంగా ఉంది.. కలిగిరి నుంచి నేకునాంపేటవరకు చప్టాలు దెబ్బతిని ఉన్నా మరమ్మతులకు నోచుకోలేదు. అలాగే రోడ్డు మార్జిన్‌లు దెబ్బతిని ఉన్నాయి. శెట్టిపాలెం, ఆదిమూర్తిపురం, కొండాపురం ప్రాంతాలలో అక్కడక్కడ రోడ్లు కూడా దెబ్బతిని ఉన్నాయి.



కొండాపురం : ఆదిమూర్తిపురం వద్ద దెబ్బతిన్న ఆర్అండ్‌బీ రోడ్డు



కందుకూరు-వెంకటాద్రిపాలెం మధ్య అధ్వానంగా రహదారి

నియోజకవర్గం : కందుకూరు

పాయాత్ర తేదీలు : 2018, ఫిబ్రవరి 16, 17, 18
నడిచిన గ్రామాలు : కొత్తపేట, పెంట్రాల, జంపాలవారిపాలెం, కిలారివారిపలాలెం, లింగసముద్రం, బలిజపాలెం, వెంగళాపురం, గాంధీనగర్, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, కూనెపాలెం, పోకూరు, అత్తంటివారిపాలెం, బడేవారిపాలెం, బొంతవారిపాలెం, కాకుటూరు, చెర్లోపాలెం, కందుకూరు, వెంకటాద్రిపాలెం, అనంతసాగరం.
నడిచిన దూరం : 41 కిలోమీటర్లు
జగన్ నడిచిన రోడ్ల స్థితి : కొత్తపేట నుంచి వలేటివారిపాలెం వరకు రహదారి పరిస్థిత మరీ అధ్వానంగా మారింది. వలేటివారిపాలెం నుంచి కందుకూరు వరకు ప్రజలు కూడా అధ్వానంగా ఉన్న రోడ్డుపై గత ఐదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే కందుకూరు నుంచి అనంతసాగరం నుంచి కూడా పంచాయతీ రాజ్ రోడ్డు అడుగుకు ఒక గుంతతో అధ్వానంగా మారింది.

పరపతి పాయె...
ఓట్లెలా అడగాలి ?



వైసీపీ ప్రభుత్వ పాలనలో వందలాది మంది సర్పంచులు అప్పులు పాలయ్యారు. వేలాది రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసినా ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు అందలేదు. సర్పంచ్‌గా గెలిచి ఊరికి అభివృద్ధి పనులు చేస్తామని చెప్పి, చివరకు సొంత ఆస్తులు అమ్ముకుని చేతిలో పైసా లేకుండా పోయిందని వారు ప్రస్తుతం ఆందోళన చెందు తున్నారు. తాజాగా సార్వత్రిక ఎన్నికలు రావడంతో ప్రజల్లోకి వెళ్లి ఎలా ఓట్లు అడగాలని వారు మదనపడు తున్నారు. అయితే పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థులు మాత్రం తమను ఎలాగైనా ఈసారి గెలిపించాలని కాళ్ల పట్టుకుంటున్నారు. 'సర్పంచిగా పోటీ చేయ్.. నీకు అండగా ఉంటాం' అని మూడేళ్ల కిందట చెప్పిన ఆ నాయకులు తీరా లక్షలు ఖర్చయ్యాక కనిపించకుండా పోయారు. వారు కదా చేసిన పనులకు బిల్లులు వస్తాయని డాంబికాలు పలికారు. కానీ పత్తా లేకుండా పోయారు. ఈ విషయాన్ని గమనించిన కొందరు సర్పంచులు అధికార పార్టీని కాదని చాపకింద నీరులా కూటమి అభ్యర్థులను బలపరుస్తున్నారు.

- ఉదయగిరి

ఓటర్ స్లిప్పుల పంపిణీలో వలంటీర్లు

లింగసముద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లో బుధవారం ఓటరు స్లిప్పుల పంపిణీలో సచివాలయ సిబ్బంది వెంట వలంటీర్లు కూడా ఉండడం పట్ల ఆ గ్రామ టీడీపీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఎన్నికల విధులతో వలంటీర్లకు ఎలాంటి సంబంధం లేదని ఈసీ ఉత్తర్వులు ఇచ్చినా కొందరిలో మార్పులేదన్నారు. వలంటీర్లు ఎందుకు వచ్చారంటూ, టీడీపీ కార్యకర్తలు వారి ఫొటోలు తీయబోగా వారు పారిపోయారని చెప్పారు. సంబంధిత అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

- లింగసముద్రం

ఓట్ల కోసం పడరాని పాట్లు



అధికార యావ

కూటి కోసం కోటి విద్యలు అన్నట్లుగా.. నాయ కులు కూడా ఓట్ల కోసం పడరాని పాట్లు, ఎప్పుడూ వేయని వేషాలు వేస్తున్నారు. ఎన్నడూలేని అనుబంధాలు, ఆప్యాయతలను కనబరుస్తున్నారు. నానా రకాల ఫీట్లు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే యత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో అన్ని పార్టీల నేతలు ఓటర్ల ఇళ్లకు క్యూ కడుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ పలకరింపుల జోరు పెంచారు. అక్కా, బావా... అంటూ ఆప్యాయంగా పిలుస్తూ బంధుత్వాలు కలుపుతున్నారు. గ్రామాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ఓటర్లను ఆత్మీయంగా పలకరిస్తూ ఈ ఎన్నికల్లో తమ నాయకుడికి ఓట్లు వేయాలని కోరు తున్నారు. అయితే ఎన్డీఏ కూటమి నాయకులు మాత్రం ఐదేళ్ల పాలనలో సర్వే పల్లి నియోజకవర్గంలో జరిగిన ప్రభుత్వ వైఫల్యాలు, దాడులు, అరాచకాలు, దౌర్జన్యాలు, మైనింగ్ దోపిడీ, భూకుంభ కోణాలు, అవినీతి, అక్రమాలను ఎత్తిచూపుతూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది. దీనికి తోడు అభ్యర్థుల వారసులు సోమిరెడ్డి తరుపున ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కోడలు సోమిరెడ్డి శృతిరెడ్డి, కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధురెడ్డి, అక్కా, బావ సంయుక్తమ్మ, రాధాకృష్ణా రెడ్డి, సోదరి కుమార్తె బిందురెడ్డి, సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు వైసీపీ నాయకుల ఆగడాల ను అడ్డుకుంటూ ఓటర్లకు అండగా తాము ఉన్నామంటూ భరోసా ఇస్తున్నారు.

- వెంకటాచలం

నాడు నిఖార్సుగా ఉండేవారు... !

మా రోజుల్లో...



మా రోజుల్లో నాయకులు నిఖార్సుగా ఉండేవారు. ఉన్న పార్టీనే నమ్ముకుని కష్టసుఖాలైనా అందులోనే ఉండేవారు. నేటి కాలంలో రాజకీయ నాయకులు ఏ పార్టీ నుంచి ఏ పార్టీకి ఎప్పుడు ఎలా మారుతారో తెలియని పరిస్థితి. ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ నేతలు పార్టీలు మారుతుంటే వారిని నమ్ముకున్నవారు అయోమయంలో ఉంటున్నారు. నాయకుడు అనేవాడు నీతి, నిజాయితీకి నిలబడాలి. సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలి.

- గోలి సాంబయ్య, సంగం



పైసలిస్తేనే..
ప్రచారానికంట !

వెంకయ్య : ఒరేయ్ సుబ్బయ్యా... ఈ సారి మనూరి నాయకుడు పెచారానికి రాలేదేంట్రా..
సుబ్బయ్య : ఈ ఎన్నికల్లో పైసలివ్వందే నాయకులు పెచారానికి రావట్లేదంటరా...
వెంకయ్య : అదేందీ.. నాయకులు ఓటర్లకు డబ్బులిస్తారని విన్నాం... కానీ నాయకులే పెచారానికి డబ్బులు అడగడం ఏందీ ? ఎప్పుడూ చూడలేదే..
సుబ్బయ్య : కాలం మారిందిరా.. గతంలో నాయకులు ఎన్నికలలో పోటీ చేస్తే ఉన్న ఆస్తులు కరిగి పోయేవి. ఇప్పుడు అధికారం అడ్డపెట్టుకుని కోట్లు సంపాదిస్తున్నారు.
వెంకయ్య: దీనికి పెచారానికి సంబంధం ఏమిటిరా అంతుపటట్టంలేదు
సుబ్బయ్య : అదేరా నీకు తెలిసింది. మన ఎమ్మెల్యే దొరికన కాడికి దోచుకుని కోట్లకోట్లు సంపాదించాడంట.. తెలుసా నీకు ?
వెంకయ్య : అది అందరికీ తెలిసిందే కదా.. ఇప్పుడు కొత్తగా చెప్పేదేంది.
సుబ్బయ్య : వాళ్ల దోపిడీలో ఎంతోకంత మనకిస్తే కదా ..? పెచారానికి వెళ్లేది..! అని నాయకులు బెట్టు చేస్తున్నారట.
వెంకయ్య: ఎగస్‌పార్టీ వాళ్ల పెచారానికి వెళ్లే వారి సంగతేమిట్రా ?
సుబ్బయ్య ? వాళ్లుకూడా డబ్బున్నోళ్లే పోటీకి వస్తున్నారు. అక్కడ కూడా పెచారానికి వెళ్లాలంటే పైసలడుగుతున్నారు.
సుబ్బయ్య ఆ పార్టీ వారు ఈ పార్టీలోకి ఈ పార్టీవారు ఆపార్టీలోకి వెళ్ల కండువాలు మార్చుకుంటున్నారు ఎందుకు ?
వెంకయ్య: పెచారానికి డబ్బులివ్వనపుడు ఇలా ఎవరు డబ్బులిస్తే వాళ్ల పార్టీలోకి మారుతున్నారు.
సుబ్బయ : భలే ఉందే... ఓటర్ల కన్నా నాయకులకే ఎక్కువగా ఎన్నికల పండుగ కనిపిస్తోంది.
వెంకయ్య : పెచారానికి వెళ్లే నాయకులకు ఎంతెంత ఇస్తున్నారు
సుబ్బయ్య : వారి వారి స్థోమతను బట్టి అంతా లచ్చల్లోనే...!

- కావలి



నోటి మండు

మైనార్టీలనూ
కార్పొరేషన్‌కు పైసా ఇవ్వని జగన్ ప్రభుత్వం
మభ్యపెట్టావు కదన్నా..!?

- క్రైస్తవులకు స్వయం ఉపాధి కల్పన శూన్యం
- నావాళ్లు అన్నావ్.. నువ్వు చేసిన న్యాయమిదేనా ?



అద్దె భవనంలో నడుస్తున్న జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్



మోసం గురూ!

నెల్లూరు (వీఆర్పీ) మే 8 : రాష్ట్రంలో కుల కార్పొరేషన్‌లన్నీ కునారిల్లిపోయాయి. 2019 నుంచి వీటికి ఎలాంటి నిధులు మంజూరుకాక నీరసించి పోయాయి. స్వయంఉపాధి లేక ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీ యువత అల్లాడిపోతున్నారు. డిగ్రీలు చేతబట్టి ఉద్యోగాలు లేక తల్లిదండ్రులకు భారంగా యువతీయువకులు ఉంటున్నారు. ఇకపోతే స్వయం ఉపాధి పొందుదామంటే ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేయలేదు. పైగా నవరత్నాలు పేరుతో అన్ని రంగాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసింది. అటు ఉద్యోగాలు లేక, ఇటు స్వయం ఉపాధి కరువై మైనార్టీ యువత దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. క్రిస్టియన్‌గా చెప్పుకునే జగన్‌మోహన్‌రెడ్డి ఆ వర్గాలకు ఏమైనా చేశారా ? అంటే అదీ శూన్యమే. అంతేకాక నెల్లూరులోని మైనార్టీ కార్పొరేషన్ కార్యాలయం నేటికీ అద్దె భవనంలోనే నడుస్తోంది.

● గత టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019వరకు పలు సంక్షేమ పథకాలను కుల కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగులకు అందజేసింది. తద్వారా ఎంతోమంది యువత ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, టెంట్ హౌస్, కిరాణా, రెడీమేడ్ వస్త్ర దుకాణం.. తదితర యూనిట్లకు సబ్సిడీ రుణాలు తీసుకుని వాటి ద్వారా ఉపాధి పొందుతున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలతో పాటు మైనార్టీ నిరుద్యోగులు కూడా కోటి ఆశలు పెట్టుకున్నారు. ఈ ఐదేళ్లలో వారి ఆశలు ఆవిరయ్యాయి. ఒక్కరంటే ఒక్కరికి కూడా ఎలాంటి లబ్ధిచేకూరలేదు.

● టీడీపీ హయాంలో 4,374 మందికి ముస్లింలకు, 355 మంది క్రిస్టియన్ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల సబ్సిడీగా కూడా అందచేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు మాత్రమే అందించింది. వీటి ద్వారా నిరుద్యోగులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు.

గతంలో ఇచ్చిన ముస్లి మైనార్టీలకు ఇచ్చిన రుణాల వివరాలు

సంవత్సరం	ముస్లింలు	రుణాలు (రూ.లక్షల్లో)	క్రిష్టియన్లు	రుణాలు(రూ.లక్షల్లో)
2014- 15	398	196.45	67	43.00
2015- 16	1420	422.02	146	102.25
2016-17	938	387.05	44	38.50
2017-18	1642	939.13	39	37.00
2018-19	914	549.65	59	57.00
మొత్తం	4,374	2,494	355	277.75